అనుదినం... జనస్వరం

# నవతెలంగాణ

బుధవారం 17-5-2023 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 136 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు | వెల : 6.50

## భారత్‌లో మత హింస పెరుగుతోంది

- దోషులకు కొమ్ము కాస్తున్నారు
- మానవ హక్కులకు భంగం కలుగుతోంది
- రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు
- నివేదికలో అమెరికా విదేశాంగ శాఖ ఆందోళన




**న్యూఢిల్లీ :** భారత్‌లో క్రైస్తవులు, ముస్లింలు, సిక్కులు, హిందూ దళితులు సహా మైనారిటీలను లక్ష్యంగా చేసుకొని నిరంతరం దాడులు జరుగుతూనే ఉన్నాయని అమెరికా విదేశాంగ శాఖ తెలిపింది. ఈ మేరకు 'అంతర్జాతీయ మత స్వేచ్ఛ'పై సోమవారం ...5లో

# ఎన్నికల దారిలో..

## రాష్ట్రంలో హడావుడి షురూ...

ఇప్పటికే రాష్ట్రంలో పర్యటించిన కేంద్ర ఎన్నికల సంఘం

సీఎం కప్, ఆత్మీయ సమ్మేళనాలతో జనంలోకి గులాబీ పార్టీ

కర్నాటక జోష్‌తో 'హస్తం'-చేరికలపై ఫోకస్

మతపరమైన వేడుకలు, యాత్రల్లో కమలం నేతలు బిజీ

ప్రజా సమస్యలే అజెండాగా వామపక్షాలు



రాష్ట్ర శాసనసభ ఎన్నికల వేడి క్రమక్రమంగా రాజుకుంటున్నది. అన్ని పార్టీలు ఆ ఎలక్షన్లపై దృష్టి సారించాయి. క్షేత్రస్థాయిలో అందుకనుగుణంగా సన్నాహాలు మొదలుపెట్టాయి. జనంతో మమేకమయ్యేందుకు, తద్వారా ఓటరన్నకు చేరువయ్యేందుకు రకరకాల రూపాల్లో ఇప్పటికే తమ ప్రయత్నాలను ప్రారంభించాయి. వాస్తవానికి అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా ఆరేడు నెలల సమయముంది. కానీ తీరా ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చిన తర్వాత పని మొదలుపెడితే ఫలితం ఉండబోదని భావించిన పార్టీలు, నేతలు గత రెండు మూడు నెలల నుంచే 'గ్రౌండ్ ప్రిపరేషన్'లో తల మునకలయ్యారు. మరోవైపు ప్రజల్లో సైతం ఎలక్షన్ల గురించి చర్చోపచర్చలు కొనసాగుతున్నాయి.

### దృష్టి సారించిన అన్నిపార్టీలు

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

ఎన్నికల సన్నద్ధతలో మిగతా పార్టీలతో పోలిస్తే అధికార 'గులాబీ దళమే' ముందంజలో ఉంది. పార్టీ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ పిలుపు మేరకు ఫిబ్రవరి నుంచే 'ఆత్మీయ సమ్మేళనాల' పేరిట ఆ పార్టీ పని ప్రారంభించింది. గ్రామాలు, మండల కేంద్రాల్లో పార్టీ కార్యకర్తలు, నేతలు, సానుభూతిపరులతో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వన భోజనాలు, విందులు, వినోద కార్యక్రమలు నిర్వహించారు. కొత్త కలెక్టరేట్లు, జిల్లాల్లో బీఆర్ఎస్ కార్యాలయాల ప్రారంభోత్సవాల పేరిట ఫిబ్రవరి, మార్చి నెలల్లో సుడిగాలి పర్యటనలు చేసిన కేసీఆర్... ఆయా వేదికల ద్వారా కేంద్రంలోని బీజేపీపై విమర్శ నాస్త్రాలు సంధించారు. ఆ తర్వాత 125 అడుగుల బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ, నూతన సచివాలయం ప్రారంభోత్సవాల పేరిట ఆయన దేశ రాజకీయాల్లో నానేందుకు ప్రయత్నిం చారు. ఆయా సందర్భాల్లో నిర్వహించిన సభలన్నీ ఎన్నికల సన్నద్ధతల్లో భాగంగానే కొనసాగాయి. మరోవైపు ఆంధ్రా, మహారాష్ట్ర నుంచి చేరికలంటూ ...5లో

### పని ప్రారంభించిన ఈసీ...

పార్టీలు, ప్రజల పరిస్థితి ఎలా ఉన్నా... ఎన్నికల ప్రక్రియకు ఎన్నికల సంఘం సమాయతమవుతున్నది. ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) అధికా రులు... హైదరాబాద్‌కు వచ్చి ఇక్కడి అధి కారులతో భేటీ అయ్యారు. ఈవీఎమ్‌లు, స్ట్రాంగ్ రూములు, ఎలక్షన్ బూత్‌లు, ఓటర్ల నమోదు, ఓట్ల తొలగిం పులు, కొత్త ఓటర్ల నమోదు తదితరాంశాలపై వారు ప్రాథమి కంగా చర్చించారు. ఈ రకంగా రాష్ట్రంలో ఇప్పుడు ప్రారంభ మైన ఎన్నికల జాతర... డిసెంబరు వరకూ కొనసాగనుంది.



### పోరాటాలతో వామపక్షాలు...

ఇక రాష్ట్రంలో వామపక్ష పార్టీలైన సీపీఐ (ఎం), సీపీఐ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలతో ముందుకెళుతున్నాయి. పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పోడు భూముల సమస్యలపై సీపీఐ (ఎం) ఇటీవల అనేక పోరాటాలు నిర్వహించింది. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు విడమరిచి చెప్పేందుకు వీలుగా ఆ పార్టీ మార్చిలో 'జన చైతన్య యాత్ర'ను నిర్వహించింది. ఇదే తరహాలో 'బీజేపీ హఠావో- దేశ్ కీ బచావో' నినాదంతో సీపీఐ ఇంటింటికీ ప్రచారాన్ని ప్రారంభించింది.

# వీడని సస్పెన్స్...?

## కర్నాటక సీఎంపై తేల్చుకోలేకపోతున్న కాంగ్రెస్ అధిష్టానం

- తుది ప్రకటన బెంగళూరులోనే...!



ఖర్గేతో భేటీ అయిన సిద్ధరామయ్య

**న్యూఢిల్లీ:** కర్నాటక తదుపరి సీఎం ఎవరనే దానిపై మంగళవారం రాత్రి వరకూ కాంగ్రెస్ ఎలాంటి నిర్ణయం ప్రకటించలేదు. హస్తినలో ఎడతెరిపి లేకుండా సాగిన చర్చలు ఇంకా కొలిక్కి రాకపోవడంతో బుధవారం వరకూ ఎంపికలో జాప్యం జరగవచ్చని తెలుస్తోంది. సీఎం రేసులో ఉన్న సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లు ఎవరికి వారే సీఎం పదవిపై పట్టుదలగా ఉండటంతో మధ్యేమార్గం సహా అన్ని రకాల మార్గాల్లోనూ వారితో అధిష్ఠానం మంతనాలు సాగిస్తోంది. తుది నిర్ణయం ఖర్గేకు అప్పగిస్తూ కర్నాటక సీఎల్పీ ఏకవాక్య తీర్మానం చేసినప్పటికీ ఖర్గే ఇంకా ఎలాంటి నిర్ణయం ప్రకటించలేదు. దీంతో ప్రకటనలో జాప్యం జరగవచ్చని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తుది నిర్ణయానికి వచ్చేముందు సోనియాగాంధీ, రాహుల్‌ను మరోసారి ఖర్గే కలుసుకుంటారని, అనంతరం బెంగళూరులోనే సీఎం పేరు ప్రకటిస్తారని అంటున్నారు.

రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌లు మంగళవారం ఉదయం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను కలుసుకోవడంతో చర్చలు ఊపందుకున్నాయి. రెండురోజులుగా సిద్ధరామయ్య ఢిల్లీలోనే మకాం చేయగా, డీకే శివకుమార్ ఈరోజు ఉదయం ఢిల్లీకి చేరుకున్నారు. తొలుత కాంగ్రెస్ సీనియర్ నేతలు, కేసీ వేణుగోపాల్, సూర్జేవాలాను కలుసుకున్నారు. అనంతరం ఖర్గేతో భేటీ అయ్యారు. ఆ వెనువెంటనే సిద్ధరామయ్య సైతం ఖర్గేను కలిశారు. సంప్రదింపులు దాదాపు ముగిసినట్టేనని, రాహుల్, సోనియాగాంధీలను ఖర్గే మరోసారి కలుసుకుని తుది నిర్ణయానికి వస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బుధవారంనాటికి ఒక నిర్ణయానికి రావడం, వెంటనే ఆ నిర్ణయాన్ని బెంగళూరులోనే ప్రకటించడం జరుగుతుందని తెలుస్తున్నది.

**ఆ వార్తలు అవాస్తవం..**
**కాంగ్రెస్ నాకు అమ్మలాంటిది: డీకేఎస్**

కాంగ్రెస్ పార్టీ తనకు తల్లిలాంటిదని డీకే శివకుమార్ అన్నారు. ఆ పార్టీని తాము పునర్నిర్మించామని తెలిపారు. సీఎం ఎవరు కావాలనే అంశంపై నిర్ణయాన్ని పార్టీ ...6లో



## 28న కొత్త పార్లమెంట్ ప్రారంభం...!


- తుది దశకు నిర్మాణ పనులు

**న్యూఢిల్లీ :** కొత్త పార్లమెంటు భవనాన్ని ఈ నెల 28న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించే అవకాశం ఉంది. తన ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేండ్లు పూర్తయిన సందర్భంగా చివరి దశలో ఉన్న పార్లమెంటు కొత్త భవనాన్ని మే చివరి వారంలో ప్రధాని ప్రారంభిస్తారని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. నిర్మాణ పనులు కూడా తుది దశకు చేరుకున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ తొమ్మిదేండ్ల క్రితం 2014 మే 26న ప్రమాణ స్వీకారం చేశారు.

రూ.970 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన నాలుగు అంతస్తుల భవనంలో 1,224 మంది ఎంపీలు ఉండవచ్చని అధికారులు తెలిపారు. ఇది దేశ ప్రజాస్వామ్య వారసత్వం ప్రదర్శిస్తూ గొప్ప రాజ్యాంగ మందిరాన్ని కూడా కలిగి ఉంది. ఉభయ సభల్లోని సిబ్బంది కొత్త యూనిఫామ్‌ను ధరిస్తారు. దీనిని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (ఎన్ఐఎఫ్టీ) రూపొం దించింది.కొత్త నిర్మాణంలో మూడు ...5లో

## మోడీ మళ్లీ గెలిస్తే వినాశనమే

### ఆర్థిక వ్యవస్థకే కాదు... యావత్తు దేశానికీ విపత్తు : పరకాల ప్రభాకర్




**బెంగళూరు :** 2024 ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ మళ్లీ గెలిస్తే వినాశనమే అని ప్రముఖ ఆర్థికవేత్త, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భర్త పరకాల ప్రభాకర్ వ్యాఖ్యానించారు. మోడీ పాలన యావత్తు ప్రజల్లో విభజన భావాలను వ్యాప్తి చేయడానికే నిమగ్నమయిందని, ఆర్థిక వ్యవస్థ-ఇతర విషయాల్లో పూర్తి అసమర్థతతో ఉందని ఆయన విమర్శించారు. డాక్టర్ ప్రభాకర్ రచించిన నూతన పుస్తకం 'ది క్రూకెడ్ టింబర్ ఆఫ్ న్యూ ఇండియా: ఎస్సెస్ ఆన్ ఎ రిపబ్లిక్ ఇన్ క్రైసిస్'ను ఈ నెల 14న ఆదివారం బెంగళూరు ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని స్పీకింగ్ టైగర్ ప్రచురించినది. ఈ పుస్తకంలో దేశ ఆర్థిక వ్యవస్థ, రాజకీయాలు, ఇతర సమస్యలపై మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై వరస వ్యాసాలు ఉన్నాయి. ఈ పుస్తకం విడుదల సందర్భంగా పరకాల ప్రభాకర్ ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. 2014 ఎన్నికల్లో అభివృద్ధిపై విజయం సాధించినా, తరువాత నుంచి బీజేపీ హిందుత్వవాదాన్ని అనుసరిస్తుందని, లౌకికవాదాన్ని పూర్తిగా విస్మరించిందని ...5లో

## ధాన్యం కొనండి...

### అవకతవకలు సరిచేయండి :సీఎం కేసీఆర్‌కు తమ్మినేని లేఖ

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**



ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలను సరిచేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు మంగళవారం ఆయన లేఖ రాశారు. రాష్ట్రంలో ఏడు వేల కేంద్రాలు తెరిచి కోటి టన్నుల యాసంగి ధాన్యం కొనుగోలు చేస్తామంటూ ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. వరికోతలు ప్రారంభించి 20 రోజులు గడుస్తున్నా ఇంతవరకూ లక్ష్యంలో 10 శాతం కూడా సేకరించలేదని వివరించారు. మార్కెట్‌కు వచ్చిన ధాన్యం అకాల వర్షాలకు తడవటమే కాక నీటిలో కొట్టుకుపోయి రైతులకు భారీ నష్టం వాటిల్లిందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికితోడు కొనుగోళ్లలో ఐకేపీ, సొసైటీ, మార్కెట్ కమిటీ, మిల్లర్లు మిలాఖతై తేమ, తాలు, తరుగు పేరుతో రైతులను మోసగిస్తున్నారని విమర్శించారు. మార్కెట్లలో ధాన్యం నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. అయినప్పటికీ మార్కెట్ నుంచి మిల్లుకు వెళ్లిన తర్వాత మిల్లర్లు ఐకేపీ ఏజెంట్లను పిలిచి, ధాన్యంలో తేమ శాతం ఎక్కువగా ఉన్నదని క్వింటాలుకు నాలుగు కిలోల వరకు తగ్గించి ఇస్తున్నారని పేర్కొన్నారు. రైతుకు చెల్లించాల్సిన డబ్బులో 10 శాతం కోత పెడుతున్నారని వివరించారు. అంతేకాకుండా తాలు, మట్టి ఉన్నాయనే పేరుతో కూడా మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. రెండేండ్లుగా ఇలాంటి పద్ధతినే అనుసరించి ఏటా రూ.500 కోట్లు రైతులకు నష్టం కలిగించారని తెలిపారు. తిరిగి ఈ యాసంగిలో కూడా ఇదే తరహాలో మోసానికి పాల్పడుతున్నారని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని 'ఉప్పుడు బియ్యం'గా మార్చాలని సూచించారు. అందువల్ల తేమ ఒక యూనిట్ ఎక్కువ, తక్కువ ఉన్నా ప్రమాదం లేదని తెలిపారు. పైగా వాతావరణంలో 46 డిగ్రీల వేడి కొనసాగుతున్నదని వివరించారు. ఈ ఎండలో ధాన్యం ఒక గంట ఉన్నట్టయితే నిర్ణీత తేమ శాతం కన్నా తక్కువకు ...5లో

## ఫీజుల మోత.. తల్లిదండ్రులకు వాత

### కార్పొరేట్ కాలేజీల కాసుల కక్కుర్తి...

- నారాయణ విద్యాసంస్థల ఇష్టారాజ్యం
- ఏటా 20 శాతం నుంచి 40 శాతం వరకు పెంపు
- రూ.వేల కోట్ల విద్యావ్యాపారం
- కనీస వసతులు మృగ్యం
- ఆత్మహత్యలకు పాల్పడుతున్న విద్యార్థులు
- చోద్యం చూస్తున్న ప్రభుత్వం



**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలో కార్పొరేట్ జూనియర్ కాలేజీలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ప్రభుత్వం, ఇంటర్ బోర్డు, అధికారులు, నిపుణుల కమిటీ ఆ ఫీజులను ఖరారు చేయదు. కార్పొరేట్ కాలేజీ యాజమాన్యాలే ఫీజులను నిర్ణయించి ...6లో

## ప్రపంచానికి తెలంగాణ నీటి పాఠాలు



- ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్ రిసోర్సెస్ సదస్సులో ప్రసంగించనున్న కేటీఆర్
- అమెరికాకు పయనం

**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

ప్రపంచ వేదికపైన తెలంగాణ సాధించిన జలవిజయాన్ని చాటేందుకు మంత్రి కేటీఆర్ అమెరికా పర్యటనకు బయలుదేరి వెళ్లారు. సీఎం కేసీఆర్ మార్గదర్శనంలో నిర్మాణమైన ప్రపంచం లోనే అతిపెద్ద ఎత్తిపోతల ప్రాజెక్టు కాళేశ్వరం నిర్మాణం, ఇంటింటికి ...5లో



## రుతుపవనాలు లేట్

- జూన్ 4న కేరళలో ప్రవేశించే అవకాశం

**న్యూఢిల్లీ :** కేరళలో రుతుపవనాల ప్రవేశం నాలుగు రోజులు ఆలస్యమయ్యే అవకాశం ఉంది. జూన్ 4న అవి కేరళలో ప్రవేశించే అవకాశం ఉందని వాతావరణ విభాగం మంగళవారం తెలిపింది. సాధారణంగా రుతుపవనాలు జూన్ 1న కేరళ కోస్తా తీరాన్ని తాకుతాయి. అప్పటి నుండి నాలుగు నెలల పాటు కొనసాగుతాయి. దేశంలో 75% వర్షాలు ఈ కాలంలోనే కురుస్తాయి. గడచిన ఐదు సంవత్సరాలలో కేవలం ఒక సందర్భంలో మాత్రమే (2020లో) రుతుపవనాలు జూన్ 1న కేరళలో ప్రవేశించాయి. 2018, 2022 సంవత్సరాలలో రెండు రోజులు ముందుగా మే 29నే వచ్చాయి. 2019, 2021లో మాత్రం కొద్ది రోజులు ఆలస్యమైంది.

**రాష్ట్ర వ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు**

కాగా, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాధారణం కన్నా 2 నుంచి 3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఉత్తర, ఈశాన్య, తూర్పు తెలంగాణ జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతుంటే మిగతా జిల్లాల్లో సాధారణం కన్నా ఒకటి నుంచి రెండు డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నట్టు హైదారాబాద్ వాతావరణ శాఖ సంచాలకులు డాక్టర్ నాగరత్న తెలిపారు.

# ప్రతిపక్షాల్లో నయా జోష్



### కూటమి ఏర్పాటుకు ముమ్మర యత్నాలు

- సమాలోచనలు జరుపుతున్న నితీష్
- వచ్చే నెలలో బీహార్‌లో భేటీ

**న్యూఢిల్లీ :** కర్నాటక ఎన్నికలలో కాంగ్రెస్ ఘన విజయం సాధించిన నేపథ్యంలో ప్రతిపక్షాల ఐక్యత దిశగా బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. వచ్చే నెలలో పాట్నాలో ప్రతిపక్ష నాయకులందరితో సమావేశం నిర్వహించాలని ఆయన యోచిస్తున్నారు. అయితే ఆయా నేతలను సంప్రదించిన తర్వాత సమావేశ తేదీని ఖరారు చేస్తారు. ఈ లోగా నితీష్ ప్రతిపక్ష నాయకులతో విడివిడిగా సమావేశమవుతారు. సాధ్యమైనంత ఎక్కువ సంఖ్యలో బీజేపీ యేతర పార్టీలను కూడగట్టి కూటమిని ఏర్పాటు చేయాలని ఆయన భావిస్తున్నారు.

నితీష్ ప్రయత్నాలను బీహార్ మాజీ ముఖ్యమంత్రి, హిందూస్థానీ ఆవామ్ మోర్చా (లౌకిక) వ్యవస్థాపకుడు జితన్ రామ్ మంజీ కొనియాడారు. గతంలో జయప్రకాష్ నారాయణ్ జరిపిన ప్రయత్నాలతో పోల్చారు. '1977లో పలు ప్రతిపక్ష పార్టీలను జనతా పార్టీ గొడుగు కిందికి జేపీ ఎలా తీసుకొచ్చారో ఇప్పుడు నితీష్ కూడా అలాంటి ప్రయత్నాలే చేస్తున్నారు' అని అన్నారు. కాగా తన ప్రయత్నాలలో భాగంగా నితీష్ కుమార్ ఇప్పటికే ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ నేత అరవింద్ కేజ్రీవాల్, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు అఖిలేష్ యాదవ్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ, ఎన్సీపీ అధినేత శరద్ పవార్, శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే) నేత, మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్‌లతో సమావేశమయ్యారు. గత శుక్రవారం ఆయన ఆల్ ఇండియా యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ అధిపతి బద్రుద్దీన్ అజ్మల్‌తో చర్చలు జరిపారు. అయితే నితీష్ ఇంకా తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహనరెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావుతో సమావేశం కాలేదు.

ప్రతిపక్షాల ఐక్యతకు బీహార్ మార్గదర్శిగా నిలుస్తుందని జేడీ (యు) ఎమ్మెల్సీ, మాజీ మంత్రి నీరజ్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలో ఆర్జేడీ, కాంగ్రెస్ సహా ఆరు పార్టీలతో కలిసి ప్రభుత్వాన్ని నడుపుతున్నామని గుర్తు చేశారు. కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గేతో సమాలోచనల తర్వాతే నితీష్ ప్రతిపక్ష నేతలను కలుస్తున్నారని చెప్పారు. కర్నాటకలో కాంగ్రెస్ సాధించిన విజయం ప్రతిపక్షాలకు ఊతమిచ్చిందని, బీజేపీ యేతర పార్టీలన్నింటిలో ఉత్సాహాన్ని నింపిందని అన్నారు. బీజేపీ ఇప్పుడు తనను తాను జాతీయ పార్టీగా ఎలా చెప్పుకుంటుంది ? దక్షిణాదిలో ...5లో

## బిజినెస్

### అజాద్ ఇంజనీరింగ్‌లో సచిన్ పెట్టుబడులు

**హైదరాబాద్ :** అజాద్ ఇంజనీరింగ్ సంస్థలో ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండుల్కర్ పెట్టుబడులు పెట్టారు. హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తోన్న ఈ సంస్థ ఎరోస్పేస్, డిఫెన్స్, క్లీన్ ఎనర్జీ, ఇంధనాలు, సహజవాయువు తదితర రంగాల సంస్థలకు పలు రకాల ఇంజినీరింగ్ ఉత్పత్తులు, విడిభాగాలు తయారీ చేసి అందిస్తోంది. సచిన్ తమ వాటాదారుడు కావటం ఎంతో సంతోషమని ఆజాద్ ఇంజనీరింగ్ మేనేజింగ్ డైరెక్టర్ రాకేష్ ఛోప్దార్ పేర్కొన్నారు. ఈ సంస్థలో సచిన్ ఎంత పెట్టుబడి పెట్టారు. ఎంత వాటాను ఆయనకు ఇచ్చారనే వివరాలను ఆ కంపెనీ వెల్లడించలేదు.

### సూర్యోదయ్ ఎస్ఎఫ్‌బీకి రూ.39 కోట్ల లాభాలు

**హైదరాబాద్ :** గడిచిన ఆర్థిక సంవత్సరం 2022-23 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (ఎస్ఎస్ఎఫ్‌బీ) రూ.39 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో రూ.48 కోట్ల నష్టాలు చవి చూసింది. గడిచిన క్యూ4లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 43 శాతం పెరిగి రూ.210 కోట్లుగా నమోదయ్యింది. ఇతర ఆదాయం 70 శాతం వృద్ధితో రూ.34 కోట్లుగా చోటు చేసుకుంది. స్థూల నిరర్థక ఆస్తులు 4.23 శాతం నుంచి 3.13 శాతానికి తగ్గాయి.

### లావా నుంచి అగ్ని2 స్మార్ట్‌ఫోన్

**న్యూఢిల్లీ:** దేశీయ మొబైల్ బ్రాండ్ కంపెనీ లావా మార్కెట్లోకి కొత్తగా 'అగ్ని 2' 5జి స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసినట్టు ప్రకటించింది. కర్వ్ డిస్‌ప్లే కలిగిన ఈ ఫోన్ ధరను రూ.19,999గా నిర్ణయించింది. ఇది మధ్య శ్రేణీ స్మార్ట్ ఫోన్ కొనుగోలుదారులకు ప్రత్యామ్నాయాన్ని అందిస్తుందని ఆ కంపెనీ తెలిపింది. మీడియాటెక్స్ నూతన డైమెన్సిటీ 7050 ప్రాసెసర్,50 ఎంపి క్వాడ్ కెమెరా, 8జిబి ర్యామ్, 256 స్టోరేజీతో అందిస్తోన్నట్లు పేర్కొంది. 4700 ఎంఎహెచ్ బ్యాటరీ కలిగిన ఈ ఫోన్ కేవలం 16నిమిషాల్లో50శాతం చార్జింగ్‌ను చేరుకుంటుందని తెలిపింది.

### పండ్ల విభాగంలోకి అక్షయకల్ప ఆర్గానిక్ ప్రవేశం

**హైదరాబాద్ :** దేశంలోనే తొలిసారి గుర్తింపు పొందిన ఆర్గానిక్ పాల ఉత్పత్తుల కంపెనీ అయిన అక్షయకల్ప ఆర్గానిక్ కొత్తగా 'గ్రీన్స్' పేరుతో సేంద్రియా కూరగాయలు, పళ్ల కేటగిరీలోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ సంస్థ సీఈఓ, వ్యవస్థాపకులు శశి కుమార్ మాట్లాడుతూ.. మొదటి దశలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రలోని 50 పైగా పట్టణాలు, నగరాల్లో తమ సేవలను విస్తరించనున్నట్లు తెలిపారు. దశలవారీగా పండ్లు, కూరగాయల డెలివరీని ప్రారంభించనున్నామన్నారు.

### కేంద్రానికి డివిడెండ్‌పై రేపు ఆర్‌బీఐ నిర్ణయం..!

**ముంబయి :** మే 16న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బోర్డ్ భేటీ కానుంది. ఈ సమావేశంలో కేంద్రానికి ఎంత మొత్తం డివిడెండ్‌ను చెల్లించాలనే దానిపై నిర్ణయం తీసుకోనుందని సమాచారం. ముంబయిలో భేటీ జరగనుందని ఈ వ్యవహారంతో సంబంధం కలిగిన వారు పేర్కొన్నట్లు బ్లూమ్‌బర్గ్ రిపోర్ట్ చేసింది. 2023 మార్చి 31తో ముగిసిన ఏడాదికి గాను కేంద్రానికి రూ.1 లక్ష కోట్ల నుంచి రూ.2 లక్షల కోట్ల మేర డివిడెండ్‌ను ప్రకటించే అవకాశం ఉందని స్టాండర్డ్ చార్టర్డ్ అంచనా వేసింది. ఇంతక్రితం ఏడాది రూ.30,310 కోట్ల డివిడెండ్‌ను అందించింది.

### సీసీఐ ఛైర్‌పర్సన్‌గా రవ్నీత్ కౌర్

**న్యూఢిల్లీ :** కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) నూతన ఛైర్‌పర్సన్‌గా రవ్నీత్ కౌర్ నియమితులయ్యారు. ఆమె నియామకానికి అపాయింట్‌మెంట్ కమిటీ ఆఫ్ కేబినెట్ (ఏసిసి) ఆమోదం తెలిపింది. రవ్నీత్ ఈ హెూదాలో ఐదేళ్ల పాటు కొనసాగనున్నారు. ఇప్పటి వరకు అశోక్ కుమార్ గుప్తా సిసిఐ ఛైర్మన్‌గా ఉన్నారు.

## విత్తనాల తయారీలో ప్రయివేటు కంపెనీలదే పై చేయి

- నియంత్రణ బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే...
- సమీక్షా సమావేశంలో మంత్రి నిరంజన్‌రెడ్డి

**నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్**

ప్రపంచంలో విత్తనాల తయారీలో ప్రయివేటు కంపెనీలదే పైచేయిగా ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి చెప్పారు. వాటిని నియంత్రించే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. నకిలీ విత్తనాల బెడద సంపూర్ణంగా నివారించాల్సిన అవసరం ఉందని చెప్పారు. నకిలీ విత్తనాలు సరఫరా చేసే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయంలో టాస్క్‌ఫోర్స్, వ్యవసాయ శాఖ సమన్వయంతో పని చేయాలని కోరారు. నకిలీ విత్తనాలను అరికట్టే ప్రయత్నంలో అమాయకులను బలిచేయవద్దనీ, ఈ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడారు. కర్నాటక, కర్నూలు, గద్వాల, గుంటూరు, ప్రకాశం, ఆసిఫాబాద్, బెల్లంపల్లి, గుజరాత్, జహీరాబాద్ మీదుగా వచ్చే దారులపై నిఘా ఉంచాలని ఆదేశించారు. గుజరాత్, ఆంధ్రప్రదేశ్ నుంచి నకిలీ విత్తనాల బెడద ఎక్కువగా ఉందన్నారు. హెచ్‌టీ పత్తి విత్తనాల విషయంలో రైతులను చైతన్యం చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో కనిపించే చిన్న, చిన్న లోపాలు, తప్పిదాలపై కఠినంగా వ్యవహరించకుండా వ్యాపారులు, విత్తన వ్యాపారులకు సమయం ఇచ్చి సరి చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. దేశంలో అవసరమైన 60 శాతం విత్తనాలను తెలంగాణ అందిస్తున్నదనీ, ఈ రంగానికి ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని వ్యవహరించాలని కోరారు. వ్యవసాయం బాగుండాలంటే రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కేంద్రంతో సమన్వయం చేసుకుని ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వానాకాలానికి పత్తి, మిరప, కందులు, వరితోపాటు మిగిలిన అన్ని రకాలు కలిపి 18 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం అవుతాయని అంచనా ఉందన్నారు. ఈ సమావేశంలో డీజీపీ అంజనీ కుమార్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, హైదరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సీవీ ఆనంద్, సీఐడీ చీఫ్ మహేష్ భగవత్, సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, డీఐజీ షానవాజ్ ఖాసీం, డీఐజీ ఇంటలిజెన్స్ కార్తికేయ, వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ హన్మంత్ కొడిబ, ఉద్యాన శాఖ డైరెక్టర్ హన్మంతరావు, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయి, సీడ్స్ ఎండీ కేశవులు, అడిషనల్ డీఏ విజయ్‌కుమార్, రిజిస్ట్రార్లు సుధీర్ కుమార్, భగవాన్, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, డీఏఓలు, అన్ని స్థాయిల వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

### సామర్థ్యాన్ని పెంచేందుకు శిక్షణ

- ఆస్కీ, టీ హబ్ ఒప్పందం

**నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్**

వివిధ రంగాల్లో పని చేస్తున్న వారి సామర్థ్యాన్ని పెంచేందుకు అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కీ), టీ-హబ్ ఒప్పందంపై సంకతం చేశాయి. మంగళవారం హైదరాబాద్‌లోని ఆస్కీలో నిర్వహించిన కార్యక్రమంలో ఇరు సంస్థలకు చెందిన అధికారులు ఉన్నారు. ఏకో సిస్టమ్‌లో సహకారాన్ని ప్రోత్సహించేందుకు, సాంకేతిక టెక్నాలజీ ఆధారిత స్టార్టప్ కంపెనీలకు మద్దతు తెలిపేందుకు, సమగ్ర పర్యావరణ వ్యవస్థను రూపొందించడం తదితర అంశాలు ఈ ఒప్పందంలో ఉన్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్కీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ నిర్మల్య బాగ్చి, టీహబ్ సీఈవో ఎం శ్రీనివాస్‌రావు అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. కార్యక్రమంలో ఇరు సంస్థల అధికారులు పాల్గొన్నారు.

## దోస్త్ రిజిస్ట్రేషన్లు షురూ

- మొదటి రోజు 4,722 దరఖాస్తులు

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం ఆనర్స్, బీబీఏ, బీసీఏ, బీబీఎం, బీఎస్‌డబ్ల్యూ, బీసీఏ కోర్సుల్లో 2023-24 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) రిజిస్ట్రేషన్ల ప్రక్రియ మంగళవారం నుంచి ప్రారంభమైంది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మెన్, దోస్త్ కన్వీనర్ ఆర్ లింబాద్రి ఒక ప్రకటన విడుదల చేశారు. మొదటి రోజు దోస్త్‌కు 4,722 దరఖాస్తులొచ్చాయని వివరించారు. ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు వచ్చేనెల 10వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు గడువున్నదని తెలిపారు. ఈనెల 20 నుంచి వచ్చేనెల 11వ తేదీ వరకు వెబ్‌ఆప్షన్లను నమోదు చేసేందుకు అవకాశమున్నదని పేర్కొన్నారు. వచ్చేనెల 16వ తేదీన తొలివిడత సీట్ల కేటాయింపు ఉంటుంది. విద్యార్థులు పూర్తి వివరాలకు https://dost.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ ఏడాది విద్యార్థుల కోసం ప్రత్యేకంగా దోస్త్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చామని, రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని కోరారు.

## ఏ ప్రశ్నకూ ప్రధాని మోడీ వద్ద సమాధానం లేదు

- కర్నాటక ఫలితాలు చారిత్రాత్మకమైనవి
- ఏఐసీసీ మీడియా, పబ్లిసిటీ కమిటీ చైర్మెన్ పవన్ ఖేరా

**నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్**

కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అడిగిన ఏ ప్రశ్నకు ప్రధాని మోడీ వద్ద సమాధానం లేదని ఏఐసీసీ మీడియా, పబ్లిసిటీ కమిటీ చైర్మెన్ పవన్ ఖేరా విమర్శించారు. కర్ణాటక ఫలితాలు చారిత్రాత్మకమైనవి అన్నారు. కర్నాటక ఎన్నికల్లో మీడియా, విపక్షాలను ఉక్కిరిబిక్కిరి చేసేందుకే మోడీ 48 సభల్లో ప్రసంగించారని ఎద్దేవా చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో ఓ ప్రముఖ హోటల్‌లో పార్టీ నేతలు మల్లురవి, జి నిరంజన్, అద్దంకి దయాకర్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, మానవతారాయ్, రవళిరెడ్డి, రామ్మోహన్‌రెడ్డితో కలిసి ఆయన ఇష్టాగోష్టిలో మాట్లాడారు. దేశ ప్రధానిగా ప్రజలను విభజించే కుట్ర చేయడం బాధాకరమని చెప్పారు. దేశ భవిష్యత్తు ఏమై పోయిన పర్వాలేదన్నట్టు ప్రధాని మోడీ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు ప్రధానికి పట్టవని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మతసామరస్యాన్ని దెబ్బ తీసేలా బీజేపీ ప్రయత్నాలు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొన్న అస్సాం సీఎం అదే పని చేశారనీ, నేడు మణిపూర్‌లో ఇదే చేస్తున్నారని తెలిపారు. ఆ ఘర్షణల్లో ప్రజలు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల్లో భావోద్వేగాలు సర్వసాధారణమన్నారు. వాటిని రాజకీయాలకు ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. ప్రజలకు నమ్మకాన్ని కలిగించడమే కాంగ్రెస్ సిద్ధాంతమనీ, దేశ ప్రజల స్వప్నాలను నెరవేర్చడమే లక్ష్యమని చెప్పారు. రాజస్థాన్, ఛత్తీస్‌గడ్, హిమాచల్‌లో ఇచ్చిన హామీలను మొదటి క్యాబినెట్ సమావేశంలోనే ఆమోదం తెలిపామని గుర్తు చేశారు. కర్ణాటకలో ప్రజలకు ఇచ్చిన హామీలను మొదటి కేబినెట్‌లో నేరవేర్చుతామని ఆయన వివరించారు.

**తెలంగాణలోనూ కమీషన్ల సర్కారును గద్దె దించుతాం**
**మాజీ ఎమ్మెల్యే సంపత్**

కర్నాటక రాష్ట్రంలో 40శాతం కమీషన్లు తీసుకున్న బీజేపీని ఓడించామనీ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ చెప్పారు. తెలంగాణలో 30 శాతం కమీషన్ల సర్కారును ఓడిస్తామని ధీమా వ్యక్తం చేశారు. స్వయంగా సీఎం కేసీఆర్ కమీషన్ల గురించి మాట్లాడారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కర్నాటక ఎన్నికల ఫలితాల స్ఫూర్తితో తెలంగాణ ఎన్నికల్లోనూ వ్యూహాత్మకంగా ముందుకు పోతామన్నారు. కమీషన్ల బీఆర్ఎస్ సర్కారు ఓడిస్తామని చెప్పారు.

---

తెలంగాణ ప్రభుత్వం
**శంషాబాద్ మున్సిపాలిటీ వారి కార్యాలయం, రంగారెడ్డి జిల్లా**

నెం.ఇ1/ఎస్‌హెచ్‌బిఎం/81/2023 — **కొటేషన్ల పిలుపు** — తేది: 15.05.2023

శంషాబాద్ మున్సిపాలిటీలో దిగువ పనుల కొరకు కమీషనర్, శంషాబాద్ మున్సిపాలిటీ వారు కోటేషన్లను ఆహ్వానిస్తున్నారు. 1) బోర్‌వెల్ మోటార్ రిపేర్ మరియు సర్వీసింగ్, 2) స్ట్రైనర్ వాల్వ్‌మెన్ టైప్ మెకానికల్ మీటర్ 80ఎంఎం, 100ఎంఎం & 125ఎంఎం సైజుతో వాటర్ మీటర్, 3) పారిశుధ్య వాహనాల నిర్వహణ మరియు 4) ఇతర చిన్నతరహా పనులు. ఆసక్తిగల సంస్థలు/ కన్సల్టెన్సీ/ ఏజెన్సీలు ఈ కార్యాలయంలో 20.05.2023 మ.3.00గం.లోపు సీల్డు కవర్‌లో కోటేషన్లు పంపించాలి. తదుపరి వివరాలకు మున్సిపల్ కమీషనర్ (7337336191) మరియు అసిస్టెంట్ ఇంజనీరు (7337325367?) వారిని కార్యాలయపు పనివేళల్లో సంప్రదించండి.

DIPR. R.O.No. 1760-PP/CL/ADVT/1/2023-24

సం/- కమీషనర్, శంషాబాద్ మున్సిపాలిటీ

---

SHRIRAM Finance

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గ్యూండీ, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, అరుం క్యూ పార్క్, జెన్ 4/1, టీటీసి, థానే బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవి ముంబయి-400710.

### లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారు మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"గా పేరుగలది) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్‌తో విలీనమై మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్పుచెందిన దాని యొక్క అధీకృత అధికారిగా క్రింది సంతకందారు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా (ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ తేది 13.11.2022) పేరు పొందినది, కంపెనీల చట్టం, 2013 క్రింద కంపెనీగా రిజిస్టరై మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌గా చేయుటకు ఆర్‌బిఐతో కూడా రిజిస్టరైనది దీని రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం చిరునామా: 6వ అంతస్తు, (లెవెల్2), భవనం నెం.క్యూ2, అరుం క్యూ పార్క్, జనరల్4/1, టీటీసి, థానె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి-400710, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరాలు ఏదైతే దిగువ పట్టికలో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేసి, సదరు డిమాండ్ నోటీసుల్లో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని 11 మే, 2023 తేదీన స్వాధీనం చేసుకున్నారు.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| 1) ధన్‌సింగ్ హరి సింగ్, తండ్రి సింగ్ ధన్, వయస్సు: 63 సం॥లు, వృత్తి: స్వయం ఉద్యోగి, చిరునామా :1: నివాసం: ఇ.నెం.2-2-1164/1/3, తిలక్‌నగర్, నల్లకుంట, హైదరాబాద్-500035, చిరునామా-2: ఇ.నెం.3-141, సరూర్ నగర్, గాంధీ విగ్రహం దగ్గర, రంగారెడ్డి-500035, బి/ఓ.: "హరి సింగ్ పాన్ బ్రోకర్" యజమాని, నెం. 3-141 (లేదా) 3-142, సరూర్‌నగర్, హైదరాబాద్-500035. 2) లక్ష్మీ కన్వర్ @అలియాస్ లక్ష్మీబాయి డి, భర్త హరి సింగ్, వయస్సు 41 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: ఇ.నెం.2-2-1164/1/3, (లేదా) 2-2-1164/1/2ఏ, తిలక్‌నగర్, ఫీవర్ హాస్పిటల్ దగ్గర, నల్లకుంట, హైదరాబాద్-500044, సెల్: 9394827306. 3) దేవేందర్ సింగ్, తండ్రి హిమ్మత్ సింగ్, వయస్సు: 45 సం॥లు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఫ్లాట్ నెం.102, వెంచర్-2, ఎస్‌బిహెచ్ కాలనీ, ఎల్బీ నగర్, హైదరాబాద్-500070, బి/ఓ.: "పాన్ బ్రోకర్", సెల్:9346665150. ......రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/చట్టబద్ద వారసులు | రూ.42,18,257/- (రూపాయలు నలభైరెండు లక్షల పద్దెనిమిది వేల రెండు వందల యాభైఏడు మాత్రమే) |

స్థిరాస్తి యొక్క వివరణ: VANASTF1804300029-స్థిరాస్తి వివరణ (చిక్కడపల్లి వద్ద సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో ఫైల్‌లో పత్రం నెం.2038/2018గా రిజిస్టర్డులయిన ఆస్తి యజమాని పేరు: హరిసింగ్ ధన్‌సింగ్, మోర్టగేజ్ డీడ్ తేది.02.05.2018): ఐటం నెం.1: నల్లకుంట, తిలక్‌నగర్, అంబర్‌పేట్, హైదరాబాద్ వద్దగల "లలితా బిల్డింగ్" లోని పార్కింగ్ ఏరియా, మెట్లు, బోర్‌వెల్‌తోకలిపి 2175చ.అ.ల సూపర్ బిల్టప్ ఏరియాతో 235చ.గ.లకుగాను 60చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతో ఫ్లాట్ నెం.2బి పైగల ఇంటి నెం.2-2-1164/1/3లోని రెండవ అంతస్తులోని నివాసిత ఫ్లాట్ మొత్తం మరియు పూర్తి స్థలానికి & ఇంటికి సరిహద్దులు: ఉత్తరం: ఇ.నెం.2-2-1164/1/2ఏ, దక్షిణం: రోడ్డు, తూర్పు: 20' వెడల్పు రోడ్డు, పడమర: ఇ.నెం.2-2-1164/1/బి. రెండవ అంతస్తుపోర్షన్ సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై & మెట్లు, పడమర: పొరుగువారి ఇల్లు.

ఇందుమూలంగా ప్రకటన ద్వారా సర్వజనులను హెచ్చరించడమేమనగా, ఎస్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి, ఇందు పై పేర్కొన్న స్థిరాస్తిని చట్టబద్ద చట్టబద్ధంగా స్వాధీనం చేసుకున్నారు మరియు రుణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి ఈ నోటీసు స్వీకరించిన తరువాత ఎస్ఎఫ్ఎల్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా, ఈ ప్రకటనలో పేర్కొన్న పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా లావాదేవీలు జరుపుటకు బదలాయింపు చేయలేరని గమనించగలరు.

ప్రదేశం: అంబర్‌పేట్, తేది: 11.05.2023 — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

---

GRANULES

## Granules India Limited

**Regd. Off:** 2nd Floor, 3rd Block, My Home Hub, Madhapur, Hyderabad - 500081 (TS)
**Phone:** +91-40-69043500 **Fax:** +91-40-23115145 **CIN:** L24110TG1991PLC012471
**E-mail:** investorrelations@granulesindia.com **URL:** www.granulesindia.com

### 31 మార్చ్, 2023తో ముగిసిన త్రైమాసికం & సంవత్సరానికి కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.మిలియన్లలో)

| వివరాలు | ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేసినవి | ముగిసిన త్రైమాసికం 31.03.2022 ఆడిట్‌చేసినవి | ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి | ముగిసిన సంవత్సరం 31.03.2022 ఆడిట్‌చేసినవి |
|---|---|---|---|---|
| ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం | 11,955.00 | 10,299.73 | 45,119.17 | 37,649.21 |
| పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల ఐటంలు మరియు/ లేదా అసాధారణ ఐటెంలకు ముందు) | 1,639.88 | 1,501.17 | 6,871.73 | 5,580.01 |
| పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల ఐటెంలు మరియు/ లేదా అసాధారణ ఐటెంల తరువాత) | 1,639.88 | 1,501.17 | 6,871.73 | 5,580.01 |
| పన్ను తరువాత నికర లాభం (మినహాయింపుగల ఐటంలు మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత) | 1,196.05 | 1,109.97 | 5,165.97 | 4,127.61 |
| పూర్తి సమగ్ర ఆదాయం | 1,211.30 | 1,293.74 | 5,735.01 | 4,528.37 |
| ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.1/-ల చొప్పున) | 242.04 | 248.01 | 242.04 | 248.01 |
| నాన్-కంట్రోలింగ్ ఇంట్రెస్ట్‌తో మినహాయించి ఇతర ఈక్విటీ | | | 28,107.05 | 25,617.36 |
| వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు మరియు తరువాత) (ముఖ విలువ రూ. 1/-ల చొప్పున ) (వార్షికం కానిది) (రూ.లలో) | | | | |
| - బేసిక్ | 4.94 | 4.48 | 21.05 | 16.66 |
| - డైల్యూటెడ్ | 4.93 | 4.46 | 21.00 | 16.60 |
| | (వార్షికం కానిది) | (వార్షికం కానిది) | (వార్షికం) | (వార్షికం) |

**గమనిక:**

1. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలు చేయబడిన 31.03.2023తో ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సరానికి ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనాకు పై పేర్కొన్నవి సారంశం. సదరు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.granulesindia.com మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లు అనగా NSE: www.nseindia.com & BSE: www.bseindia.com పై కూడా అందుబాటులో ఉన్నాయి.
2. పై పేర్కొన్న కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు 15 మే, 2023న ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 16 మే, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.
3. ఇండియాలో సాధారణంగా ఆమోదించిన ఇతర అకౌంటింగ్ ప్రిన్సిపుల్స్ మరియు అందులో జారీచేయబడిన సంబంధిత రూల్స్‌తో చదవబడు కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 133 క్రింద నిర్ధేశించినట్లుగా కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2015ను అనుసరించి పై పేర్కొన్న ఫలితాలు ఉన్నాయి.
4. స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క కీ నంబర్లు :-

(రూ.మిలియన్లలో)

| వివరాలు | ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేసినవి | ముగిసిన త్రైమాసికం 31.03.2022 ఆడిట్‌చేసినవి | ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి | ముగిసిన సంవత్సరం 31.03.2022 ఆడిట్‌చేసినవి |
|---|---|---|---|---|
| ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం | 10,138.75 | 9,128.48 | 39,312.00 | 32,384.37 |
| పన్నుకు ముందు నికర లాభం | 1,679.69 | 1,745.64 | 6,639.40 | 5,196.47 |
| పన్ను తరువాత నికర లాభం | 1,252.89 | 1,292.44 | 4,987.85 | 3,865.16 |

బోర్డు కొరకు మరియు తరపున
సం/-
డా.కృష్ణ ప్రసాద్ చిగురుపాటి
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00020180

ప్రదేశం: హైదరాబాద్
తేది: 16 మే, 2023

---

## VIRINCHI LIMITED

CIN: L72200TG1990PLC011104
Registered Office: 8-2-672/5&6, 4th Floor, Ilyas Mohammed Khan Estate
Road#1, Banjara Hills, Hyderabad - 34, Telangana, 040-48199999. Email: investors@virinchi.com, www.virinchi.com

**31 మార్చ్, 2023తో ముగిసిన 4వ త్రైమాసికం & సంవత్సరానికి ఆడిట్‌చేసిన కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం**

(రూ.లక్షల్లో ఈక్విటీ షేర్‌డాటాకు మినహా)

| క్ర.సం. | వివరాలు | ముగిసిన త్రైమాసికం 31.03.2023 రిఫర్ నోట్ 2 | ముగిసిన త్రైమాసికం 31.03.2022 రిఫర్ నోట్ 2 | ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి | ముగిసిన సంవత్సరం 31.03.2022 ఆడిట్‌చేసినవి |
|---|---|---|---|---|---|
| 1 | ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం | 7,793.86 | 8385.27 | 31,193.51 | 36,400.56 |
| 2 | కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు) | 1,465.37 | -182.42 | 2,069.19 | 2,811.30 |
| 3 | పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత) | 1,465.37 | -182.42 | 2,069.19 | 2,811.30 |
| 4 | పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత) | 1,214.35 | 244.62 | 1,271.58 | 1,411.87 |
| 5 | కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమీకృత ఆదాయం (పన్ను తరువాత) | 1,214.10 | 264.51 | 1,284.90 | 1,430.53 |
| 6 | ఈక్విటీ వాటా మూలధనం | 8,363.90 | 7932.04 | 8,363.90 | 7,932.04 |
| 7 | ఇతర ఈక్విటీ | - | - | 32462.93 | 29,198.00 |
| 8 | వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) | | | | |
| | 1. బేసిక్ | 1.47 | 0.34 | 1.56 | 1.84 |
| | 2. డైల్యూటెడ్ | 1.47 | 0.34 | 1.56 | 1.84 |

**గమనికలు :**

1. 31 మార్చ్, 2023తో ముగిసిన 4వ త్రైమాసికం& సంవత్సరానికి పై పేర్కొన్న ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 15 మే, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2. 31 మార్చ్, 2023 మరియు 31 మార్చ్, 2022తో ముగిసిన త్రైమాసికం కొరకు అనవని పూర్తి ఆర్థిక సంవత్సరం ఆడిట్‌చేసిన అంకెలు మరియు సంబంధిత ఆర్థిక సంవత్సరాల ప్రచురించిన సంవత్సరం నుండి తేది అంకెల మధ్య బ్యాలెన్సింగ్ అంకెలు అవి కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లచే పరిమిత సమీక్షకు లోబడి ఉన్నాయి.
3. ప్రధాన కంట్రిబ్యూషన్ సబ్సిడరీ కంపెనీ అనగా విరించి హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్, కెసాఫ్ట్ సిస్టమ్స్ ఐఎన్‌సితోకలిపి అన్ని సబ్సిడరీల ఫలితాలలోకలిపి కన్సాలిడేటెడ్ ఫలితాలు కలవు.
4. కంపెనీ మరియు దీని సబ్సిడరీల ఆపరేట్స్ అనగా 4 మేజర్ సెగ్మెంట్స్ అనగా సాస్ బిజినెస్ ఇన్ ఫిన్‌టెక్ డొమైన్, ఐటిసి & ఐటి సర్వీసెస్, హెల్త్ కేర్ సర్వీసెస్ & పేమెంట్ & క్రెడిట్ సర్వీసెస్‌ను నిర్వహిస్తున్నది.
5. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీతో దాఖలుచేసిన వార్షిక ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక సారాంశం పై విధంగా ఉన్నవి. 31.03.2023తో ముగిసిన 4వ త్రైమాసికపు & సంవత్సరానికి ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్: www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.virinchi.com పై అందుబాటులో ఉంటాయి.
6. కంపెనీ యొక్క స్టాండ్‌అలోన్ ఆర్థిక సమాచారం దిగువ విధంగా ఉన్నది.

(రూ.లక్షల్లో)

| వివరాలు | ముగిసిన త్రైమాసికం 31.03.2023 రిఫర్ నోట్ 2 | ముగిసిన త్రైమాసికం 31.03.2022 రిఫర్ నోట్ 2 | ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి | ముగిసిన సంవత్సరం 31.03.2022 ఆడిట్‌చేసినవి |
|---|---|---|---|---|
| పూర్తి ఆదాయం | 3262.85 | 3397.43 | 12696.65 | 12616.48 |
| పన్నుకు ముందు లాభం | 307.89 | 65.91 | 1390.82 | 1303.64 |
| కాలవ్యవధి కొరకు లాభం | 296.22 | 325.32 | 1242.97 | 1236.71 |

తేది: 16-05-2023
ప్రదేశం: హైదరాబాద్

For Virinchi Limited
సం/- ఎం.వి. శ్రీనివాస రావు
పూర్తికాలపు డైరెక్టర్ & సిఎఫ్ఓ
DIN: 00816334

---

హైదరాబాద్ మహానగర నీటి సరఫరా & మురుగునీటి బోర్డు

చీఫ్ జనరల్ మేనేజర్ (ఇ) వారి కార్యాలయం, ఆపరేషన్ & మెయింటెనెన్స్ సర్కిల్ నెం. 1, గోషామహల్, హైదరాబాద్-500012.

ETN. 68 to 70/CGM(E)/O&MC-I/DB/2023-24/ — తేది : 15.05.2023

| ePT No. / Tender ID | మొత్తం |
|---|---|
| **ePT No. 68 — Tender ID : 417061** — పని పేరు : కంచన్‌బాగ్ సెక్షన్, సబ్ డివిజన్-1 ఆపరేషన్స్ మరియు మెయింటెనెన్స్ డివిజన్-2(బి) క్రింద డైమాండ్ ఫంక్షనల్ హాల్ నుండి గెలాక్సీ స్కూల్, వయా రెజిఎన్ కిరణా స్టోర్ ఆఫ్ హాఫీజ్ బాబానగర్ వరకు డిఐ వాటర్ సప్లయ్ పైప్ లైన్ వేయుట. (ఎస్సీ కాంట్రాక్టర్లకు మాత్రమే రిజర్వు చేయబడినది) | రూ. 17,38,881/- |
| **ePT No. 69 — Tender ID : 417072** — పని పేరు : మొఘల్‌పుర సెక్షన్, సబ్ డివిజన్-3 ఆపరేషన్స్ మరియు మెయింటెనెన్స్ డివిజన్-1 క్రింద ఇ.నెం.23-2-231, టెంపుల్ ఎదురుగా, 23-2-371/2, 23-2-372/377, 23-2-279 మరియు 23-2-398, వొల్గా పాన్‌షాప్ దగ్గర, స్కూ కాలనీ, మొఘల్‌పురం వాటర్ ట్యాంక్ వద్దగల దెబ్బతిన్న 200ఎంఎం దయా సీవర్ లైన్ దయా నుండి 300 ఎంఎం దయా ఎస్‌డబ్ల్యుఐ సీవర్ లైన్ వరకు సీవర్ లైన్ యొక్క రీమోడలింగ్. | రూ. 12,66,605/- |
| **ePT No. 70 — Tender ID : 417081** — పని పేరు : కంచన్‌బాగ్ సెక్షన్, సబ్ డివిజన్-1 ఆపరేషన్స్ మరియు మెయింటెనెన్స్ డివిజన్-2(బి) క్రింద 18-12-416/డి-బ్లాక్ నుండి బహార్ హోటల్ కబ్రిరోడ్ వరకు డిఐ వాటర్ సప్లయ్ పైప్ లైన్ వేయుట. | రూ. 18,67,699/- |

రిమార్క్సులు: తదుపరి వివరాలను సిజిఎం(ఇ)/ఓ& ఎంసి-1, గోషామహల్, హైదరాబాద్ వారి కార్యాలయం నుండి పొందవచ్చు (సింగిల్ కవర్ సిస్టమ్)

1) బిడ్ వివరాలు & పత్రాలు **తేది.15.05.2023న** సా.**5.00**గం.ల నుండి ఆన్‌లైన్ ద్వారా అందుబాటులో ఉంటాయి మరియు బిడ్ సమర్పణకు ముగింపు తేది& సమయం: **22.05.2023న** మ.**01.00**గం.ల వరకు. 2) కాంట్రాక్టర్లు/ సంస్థలు సమాచారాన్ని 'జిప్' ఫార్మాట్‌లో అప్‌లోడ్ చేయాలని అభ్యర్థిస్తున్నారు. 3) తదుపరి వివరాలను https://tender.telangana.gov.in లో చూడండి.

సం/- చీఫ్ జనరల్ మేనేజర్ (ఇ),
ఓ&ఎం సర్కిల్-1, గోషామహల్, హైదరాబాద్-012.

Customer Care Centre - Dial: 155313

---

## OFFICE OF THE RECOVERY OFFICER-I/II
## DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 1)
## 3rd Floor, Triveni Complex, Abids, Hyderabad-500001

**DEMAND NOTICE**

**NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.**

RC/156/2022 — 19-12-2022

**Union Bank of India**
Versus
**M/s. Raaghavendra Constructions**

To:
**(CD 1) Mr. Manchaala Nagadheep, (LR) S/o. Late Raaghavendra,** Aged Major, No.133/A, A1 Karim Trade Centre, Ranigunj, Secunderabad. **Also at:** Plot No.39, Chandragiri Colony, Thirumalgherry, Secunderabad-15.
**(CD 2) Mr. Manchaala Nagesh Kumar, S/o. Chandraiah,** Aged Major, 10-2-80, East Maredpally, Nehru Nagar, Secunderabad-26. **Also at:** No.133/A, A1 Karim Trade Centre, Ranigunj, Secunderabad. **Also at:** Flat No.301, 3rd Floor, Sai Subhm Apartments, 10-2-94, 1-44, Road No.3, Street No.7, West Maredpally, Secunderabad-26.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 1) in OA/224/2020 an amount of **Rs.3,15,92,916.10 (Rupees Three Crore Fifteen Lakhs Ninety Two Thousand Nine Hundred Sixteen Paise Ten Only)** along with pendentellite and future interest @ 13.35% Simple Interest Yearly w.e.f. 15.06.2020 till realization and costs of **Rs.2,99,750/- (Rupees Two Lakhs Ninety Thousand Seven Hundred Fifty Only)** has become due against you (Jointly and severally/Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **12/06/2023 at 10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.
Given under my hand and the seal of the Tribunal, on this **Date:15/05/2023**

**Sd/- Recovery Officer**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 1)**

---

## విఎస్‌టి ఇండస్ట్రీస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: అజామాబాద్, హైదరాబాద్ - 500 020.
Phone: 91-40-27688000; Fax:91-40-27615336;
CIN: L29150TG1930PLC000576,
Email:investors@vstind.com, website: www.vsthyd.com

### ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్‌కు ఈక్విటీ వాటాల బదిలీ

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ (అకౌంటింగ్, ఆడిట్, ట్రాన్స్‌ఫర్ మరియు రిఫండ్) రూల్స్, 2016 ('రూల్స్')తో చదవగల కంపెనీల చట్టం, 2013 ('చట్టం') యొక్క సెక్షన్ 124(6) యొక్క నియమాలను సవరించినట్లుగా వరుసగా ఏడు సంవత్సరాలు లేదా అంతకుమించి క్లైమ్‌చేయకుండా మిగిలియున్న డివిడెండ్‌కు సంబంధించి కంపెనీ యొక్క ఈక్విటీ వాటాలు ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ ('IEPF') కు బదిలీ చేయ వలసి ఉంటుంది.

31 మార్చి, 2015తో ముగిసిన సంవత్సరం వరకు క్లైమ్ చేయబడని లేదా చెల్లించని డివిడెండ్ చట్టబద్దమైన కాలవ్యవధిలోపు IEPF కు కంపెనీ ద్వారా బదిలీ చేయబడింది.

కంపెనీ పైన పేర్కొన్న రూల్స్ ప్రకారం IEPF కు బదిలీ చేయబడనున్న వాటాలు గల సంబంధిత వాటాదారులందరికీ వారు క్లైమ్ చేయని డివిడెండ్లను వారి సంతకంతో కూడిన లేఖలను డివిడెండ్ క్లైమ్ కొరకు KFin టెక్నాలజీస్ లిమిటెడ్ ('KFintech'), యూనిట్: విఎస్‌టి ఇండస్ట్రీస్ లిమిటెడ్, సెలెనియం టవర్ బి, ప్లాట్ నెం. 31&32, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, హైదరాబాద్-500032, ఇ-మేయిల్ : einward.ris@kfintech.com, ఫోన్ : 040-67162222 కు 30 ఆగస్టు 2023 లోపు పంపవలసినదిగా కోరడమైనది. వాటాదారుల వివరాలు ఎవరి వాటాలు IEPF కు బదిలిచేయబడతాయో వారి యొక్క వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్ : www.vsthyd.com అనగా ఇన్వెస్టర్స్ రిలేషన్స్ సెక్షన్ క్రింద లభించును.

30 ఆగస్టు 2023న లేదా ఆలోగా KFintech ద్వారా చెల్లుబాటగు క్లైమ్ స్వీకరింపబడని సందర్భంలో, సదరు రూల్స్‌ను అనుసరించి IEPFకు వాటాల బదిలీకి సంబంధించి కంపెనీ చర్య తీసుకొనును. ఒక్కసారి కంపెనీ ద్వారా IEPFకు ఈ వాటాలు బదిలీఅయితే, అటువంటి వాటాలకు కంపెనీ యొక్క నమోదిత కార్యాలయం వద్ద నోడల్ అధికారికి ఫారం IEPF-5లో వివరించినట్లుగా అవసరమైన పత్రాలతోపాటుగా కంపెనీతో రికార్డుకాబడిన స్పెసిమెన్ సంతకాల ప్రకారం సంతకంచేయబడిన వాటా భౌతిక కాపీని పంపించుట ద్వారా మరియు నిర్దేశిత ఫారం IEPF-5లో దరఖాస్తు చేయుట ద్వారా IEPF అథారిటీ నుండి మాత్రమే సంబంధిత సభ్యులు క్లైమ్ చేసుకోవచ్చును. దయచేసి సదరు రూల్స్‌ను అనుసరించి IEPFకి బదిలీచేయబడిన వాటాలు/క్లైమ్‌చేయని డివిడెండ్‌పై కంపెనీకి ఎటువంటి సంబంధము ఉండదు అని గమనించగలరు.

విఎస్‌టి ఇండస్ట్రీస్ లిమిటెడ్ కొరకు
సం/-
ఫణి కె. మంగిపూడి
కంపెనీ సెక్రటరీ

స్థలం : హైదరాబాద్
తేది: 16-05-2023

---

## BAMBINO AGRO INDUSTRIES LIMITED

CIN No: L15440TG1983PLC004363
No.4E, Surya Towers, S.P. Road, Secunderabad-500 003, Telephone No.040-44363322, Email id cs@bambinoagro.com; Website: www.bambinoagro.com

### NOTICE

**For attention of the Equity shareholders of the Company**
***[For transfer of equity shares of the Company to Demat Account of the Investor Education and Protection Fund (IEPF)]***

Notice is hereby given to the members of Bambino Agro Industries Limited whose shares are being transferred to the IEPF Account in terms of the provisions under section 124 of the Companies Act, 2013 read with relevant rules thereunder. It may be noted that all the shares in respect of which dividends have not been paid or claimed for seven consecutive years or more shall be transferred to the IEPF Account. Accordingly, the Company has sent a communication to the members concerned whose share are liable to be transferred to IEPF Authority under the said rules to submit their claims for unpaid dividend. Communication has been sent to their registered e-mail addresses where e-mail addresses are available and at the registered address where e-mail addresses are not available.

The Unpaid or unclaimed dividends for the FY 2014-15 have already been transferred to IEPF as required under the Act and Rules thereof. Next due date for such transfer would be August 22, 2023 with regards to the dividend for the FY 2015-16.

The Company has also uploaded the details of members whose dividend are lying unclaimed for seven consecutive years and accordingly shares would become due for transfer to IEPF account on its website and said details may be accessed at www.bambinoagro.com

Members who have not claimed their dividends for a period of seven consecutive years, can write to the Registrars latest by 31.07.2023 by providing the following documents:

- ID Proof (a self-attested copy of your PAN card)
- Address Proof (self-attested copy of Aadhar card/passport/Utility bill (not more than 3 months old)
- Unsigned and cancelled cheque leaf of the bank where you are maintaining your active core banking account so that we can transfer all subsequent dividend directly to your bank account

Shareholders may further note that in the event of transfer of shares and unclaimed dividend to IEPF, shareholder(s) are entitled to claim the same from IEPF by submitting an online application in the prescribed form IEPF-5 available on the website at www.iepf.gov.in and sending physical copy of the same, duly singed along with enumerated documents in IEPF-5.

Shareholders having any query in this regard are requested to contact the Registrar and Share Transfer Agent of the Company, KFin Technologies Private Limited (Unit: Bambino Agro Industries Limited), Ms.C Shobha Anand, Dy. Gen. Manager at Selenium Building, Tower B, Plot No.31-32, Gachibowli Financial District, Nanakramguda, Hyderabad-500032, Tel. No.: 040 67162222, Toll Free: 1800-309-4001, Fax No.: 040 23001153, email: einward.ris@kfintech.com.

**For Bambino Agro Industries Ltd**
Sd/-
Dinesh Vemula
Company Secretary

Place : Secunderabad
Date : 16-05-2023

# అంబేద్కర్.. విశ్వ మానవుడు

## ఇది విగ్రహం కాదు..విప్లవం

- తెలంగాణ కలలను సాకారం చేసే చైతన్య దీపిక : తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్‌సాగర్

నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

విశ్వమానవుని విశ్వరూపాన్ని ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల గుండెల్లో నిలిచిపోయారని తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్‌సాగర్ తెలిపారు. నూతనంగా నిర్మించిన తెలంగాణ సచివాలయానికి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరు పెట్టడంతో పాటు దేశంలోనే ఎక్కడ లేని విధంగా 125 అడుగుల కాంస్య విగ్రహం ఏర్పాటు చేసినందుకు కతజ్ఞతగా ఇందిరాపార్కు వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ధన్యవాద సభలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత పేరును సచివాలయానికి పెడితే ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు అవాక్కులు చెవాక్కులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇతర రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎందుకు సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టలేదో సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడాలేని విధంగా దళితులు ఆత్మగౌరవంతో తలెత్తుకుని జీవించేలా సంక్షేమ పథకాలను రూపొందించినట్టు వివరించారు. ఒకప్పుడు కూలీలుగా ఉన్న దళితులు నేడు దళిత బంధు పుణ్యమా అని వ్యాపారాలు ఏర్పాటు చేసుకుని యాజమానులుగా మారారని చెప్పారు. గత ప్రభుత్వాలు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దళితులపై నిర్లక్ష్య ధోరణి అవలంబించడం వల్లే నేటికీ వారి బతుకులు మారలేదన్నారు. దళితుల జీవన స్థితిగతులను మెరుగు పరిచేందుకు సీఎం కేసీఆర్ ఎంతో గానో కషి చేస్తున్నట్టు తెలిపారు.

# భద్రాచలానికి గవర్నర్

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

ప్రజా కార్యక్రమంతో పాటు జిల్లా రెడ్ క్రాస్ కాన్ఫరెన్స్ లో పాల్గొనేందుకు గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ భద్రాచలానికి వెళ్లనున్నారు. ఈ మేరకు రాజ్‌భవన్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. మంగళవారం రాత్రి 11.45 గంటలకు సికింద్రాబాద్ నుంచి ఆమె రైలులో బయల్దేరనున్నారు.

బుధవారం తెల్లవారు జామున ఆమె కొత్తగూడెం రైల్వే స్టేషన్ చేరుకుంటారు. భద్రాచలంలో కార్యక్రమాల అనంతరం ఆమె ఖమ్మం వెళ్లి అదే రోజు మధ్యాహ్నం అక్కడి శ్రీచైతన్య ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ (గతంలో కిట్స్, ఖమ్మం)లో జరిగే వై20 వర్క్ షాప్‌లో పాల్గొంటారు. గవర్నర్ వెంట రాజ్ భవన్ అధికారులు కూడా వెళ్లనున్నారు.



## పేపర్ లీకేజీ కేసులో మరో ముగ్గురు అరెస్ట్

నవతెలంగాణ–సిటీబ్యూరో

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులో మంగళవారం సిట్ అధికారులు మరో ముగ్గురిని అరెస్టు చేశారు. ఏఈఈ పేపర్‌ను మురళీధర్ నుంచి కొనుగోలు చేసిన క్రాంతి, శశిధర్‌తోపాటు డీఏఓ పేపర్‌ను సాయి లౌకిక్ దగ్గర నుంచి కొనుగోలు చేసిన రవితేజను సిట్ అధికారులు అరెస్టు చేశారు. గత వారం నలుగురు నిందితులను సిట్ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ప్రధాన నిందితుడైన ప్రవీణ్ నుంచి ఏఈ, ఏఈఈ పరీక్ష పత్రాలను ఖరీదు చేసిన ఇద్దరు దళారుల ద్వారా నలుగురు ప్రశ్నాపత్రాన్ని కొన్నారు. దళారులుగా వ్యవహరించిన వరంగల్‌కు చెందిన మనోజ్‌కుమార్‌రెడ్డి, హైదరాబాద్‌కు చెందిన మురళీధర్‌రెడ్డిని సోమవారం సిట్ అరెస్టు చేసింది. ఈ ఇద్దరు ఆ ప్రశ్నాపత్రాలను ఏడుగురికి అమ్మినట్టు వెల్లడించారు. ఒక్కొక్కరి నుంచి రూ.10 లక్షలకు ఒప్పందం చేసుకొని, అందులో అడ్వాన్స్‌గా లక్ష రూపాయల నుంచి రూ.1.5 లక్షల వరకు తీసుకున్నట్టు విచారణలో తేలింది. దాంతో దళారుల నుంచి ప్రశ్నాపత్రాలు కొనుగోలు చేసిన వారికి సంబంధించిన సమాచారాన్ని సేకరించిన సిట్ అధికారులు మరింత లోతుగా విచారించారు. తాజాగా క్రాంతి, రవితేజా, శశిధర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో మరికొంత మందిని సిట్ అధికారులు అరెస్టు చేసే అవకాశముంది.

# తరుగు తీస్తే కఠిన చర్యలు తప్పవు

- ఫిర్యాదుల కోసం ప్రతి జిల్లాలోనూ టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు
- రాష్ట్ర స్థాయిలో పౌర సరఫరాల భవన్‌లో 1967, 1800 4250 0333 ఏర్పాటు: వి.అనిల్ కుమార్

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు వచ్చిన తరువాత తాలు పేరుతో తరుగు తీయకూడదనీ, తేమ తాలు తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పౌరసరఫరాల కమీషనర్ వి.అనిల్‌కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తాలు, తరుగుపై పత్రికల్లో వస్తున్న వార్తలపై విచారణ జరిపి వాస్తవ పరిస్థితులను నివేదించాలని ఆయన జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. కొన్ని జిల్లాల్లో ధాన్యం దించుకోవడంలో మిల్లర్లు జాప్యం చేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయనీ, కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యం దిగుమతికి మిల్లర్లు ఇబ్బంది పెట్టకుండా తక్షణం దించుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. రైతులు ఒకేసారి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురాకుండా ఒక క్రమ పద్ధతిలో కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం (తేమ శాతం 17 లోపు) ఉండే విధంగా ఆరబెట్టి తాలు లేకుండా తీసుకువచ్చేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని తీసుకువచ్చిన రైతులు అమ్ముకోవడానికి వేచిచూసే పరిస్థితి లేకుండా కొనుగోలు జరపాలని ఆదేశించారు. లారీలు హమాలీల కొరత లేకుండా కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా ధాన్యం కొనుగోలుకు సంబంధం ఉన్న వ్యవసాయ, రెవెన్యూ, రవాణా, సహకార తదితర విభాగాలతో క్షేత్ర స్థాయిలో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

తాలు తరుగు పేరుతో మిల్లర్ల నుంచి ఎదురవుతున్న సమస్యలతో పాటు ధాన్యం కొనుగోలు, ధాన్యం రవాణా, కనీస మద్దతు ధర తదితర ఫిర్యాదుల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో టోల్‌ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. హైదరాబాద్‌లోని పౌరసరఫరాల భవన్‌లో 1967, 1800 4250 0333 టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.



# నాకు మిస్డ్ కాల్స్ వస్తున్నాయి

- తెలంగాణలో 43నియోజకవర్గాల్లో వైఎస్ఆర్‌టీపీ ప్రభావం : షర్మిల
- కేసీఆర్ వైఫల్యాలపై అఫిడవిట్ విడుదల
- డిక్లరేషన్‌పై సంతకం పెట్టాలని డిమాండ్



నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

'ఎన్నికలు దగ్గర పడుతుండడంతో అన్ని పార్టీల నుంచి మిస్డ్ కాల్స్ వస్తున్నాయి. ఏ కాల్ పిక్ చేసినా మీకే ముందు చెప్తా.. ప్రస్తుతం చార్జింగ్ మోడ్‌లో ఉన్నాం' అని వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్. షర్మిల అన్నారు. హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్‌లోని పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్‌లో తన పార్టీని విలీనం చేయడం లేదని స్పష్టం చేశారు. విలీనం చేయడానికి పార్టీ పెట్టాల్సిన అవసరం లేదని, తాను వస్తానంటే ఏ పార్టీ కూడా వద్దని చెప్పదని, అలాంటప్పుడు పార్టీని విలీనం చేయాల్సిన అవసరంలేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితే బాగోలేదని, 19 మంది ఎమ్మెల్యేలు గెలిస్తే ప్రస్తుతం ఐదుగురు మాత్రమే ఉన్నారని తెలిపారు. గెలిచిన ఎమ్మెల్యేలను నిలుపుకోలేని నాయకత్వం ఉన్న పార్టీలోకి ఎలా వెళ్తానని అన్నారు. పార్టీ నుంచి వెళ్లిన వాళ్లను తిరిగి తీసుకొచ్చే సత్తా ఆ పార్టీకి ఉందా? అని ప్రశ్నించారు. ఇది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయిందని ఎద్దేవా చేశారు. ఢిల్లీకి చెందిన జాతీయ సంస్థ చేసిన సర్వేలో తెలంగాణలో 43 నియోజకవర్గాల్లో వైఎస్ఆర్‌టీపీ ప్రభావం చూపిస్తుందని రిపోర్టులు వచ్చాయని తెలిపారు. 10–20 సీట్ల కోసం పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణలో ప్రజా, నిరుద్యోగుల సమస్యలపై పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్న ఏకైక పార్టీ తమదేనని, ఎవరి దగ్గర సీట్ల కోసం తగ్గాల్సిన అవసరం లేదని వివరించారు. బెంగళూరులో పీసీసీ చీఫ్ డీకే శివకుమార్‌తో భేటీపైనా స్పందించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తరహాలోనే డీకే శివకుమార్ రాజకీయం చేశారని, కష్టపడి పార్టీని గెలిపించారని తెలిపారు. వైఎస్ఆర్ ఉన్నప్పటి నుంచి ఉన్న అనుబంధంతో కలిసి శుభాకాంక్షలు చెప్పినట్టు పేర్కొన్నారు.

### బాండ్ పంపుతున్న సంతకం పెట్టు

ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి ఇవ్వడంలో, టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ విషయంలో కేసీఆర్ వైఫల్యాలను గుర్తుచేస్తూ తయారుచేసిన అఫిడవిట్(బాండ్ పేపరు)ను విడుదల చేశారు. ఆ డిక్లరేషన్‌పై సంతకం చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు అఫిడవిట్‌ను మీడియా ముందు విడుదల చేశారు. పేపర్ లీకేజీ విషయంలో టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేసి పునర్నిర్మాణం చేయలేదని చెప్పారు. పేపర్ లీకేజీకి ఐటీశాఖ మంత్రి కేటీఆర్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీకి ప్రతిపక్షాలే కారణమని కేటీఆర్ చెబుతున్నారని, ఆ ప్రతిపక్షాలెవరో బయటి పెట్టాలని సూచించారు.



## నేడు పాలిసెట్

- 1.05 లక్షల మంది దరఖాస్తు

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలో పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పాలిసెట్ రాతపరీక్ష బుధవారం జరగనుంది. ఇందుకు సంబంధించి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మేరకు రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణా మండలి (ఎస్‌బీటీఈటీ) కార్యదర్శి డాక్టర్ సి శ్రీనాథ్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బుధవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ఈ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తామని తెలిపారు. దీని ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ డిప్లొమా కోర్సులతోపాటు వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలను కల్పిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 296 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. 58,468 మంది అబ్బాయిలు, 47,188 మంది అమ్మాయిలు కలిపి మొత్తం 1,05,656 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేశారని వివరించారు. పాలిసెట్‌కు హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి గంట ముందు నుంచే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఉండబోదని స్పష్టం చేశారు. అభ్యర్థులు వారి వెంట హెచ్‌బీ బ్లాక్ పెన్సిల్, ఏరేసర్, బ్లూ లేదా బ్లాక్ పెన్ తీసుకుని రావాలనీ, హాల్‌టికెట్ మీద ఫొటో ముద్రించని వారు ఒక పాస్‌పోర్టు సైజు ఫొటో, ఆధార్ కార్డును వెంట తెచ్చుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి ఉండబోదని స్పష్టం చేశారు.

సంపాదకీయం

# 'జన్‌ధన్' కనుమరుగయ్యేన్

పేదలకు సైతం బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి తీసుకు రావడమే తన ధ్యేయమన్నాడు. అందుకే అధికారంలోకి వచ్చిన వెంటనే ఎంతో ఆర్భాటంగా 'ప్రధానమంత్రి జన్ ధన్ యోజన' (పీఎంజేడీవై) ప్రారంభించాడు. బ్యాంక్‌లో ఖాతా తెరిస్తే చాలు మీ ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుందని ప్రచారం చేశాడు. నల్ల డబ్బు మొత్తం తెచ్చి పేదల ఒక్కొక్కరి ఖాతాల్లో 15లక్షలు జమ చేస్తామని కూడా చెప్పారు. మొత్తానికి ఎంతో అద్భుతమైన పథకంగా దీన్ని ప్రచారం చేశాడు. పాపం ప్రజలు కూడా నమ్మారు. జీరో అకౌంట్ కావడంతో ఎంతో ఆశతో ఖాతాలు తెరిచారు. దీన్ని తన 'మానస పుత్రిక' అభివర్ధించుకున్నారు మన ప్రధాని. ఇప్పుడు ఆ మానస పుత్రిక ఉనికి కోల్పోతోంది. కొన్ని ఏండ్లుగా అందులో ఒక్క పైసా కూడా జమ కాలేదు. ఖాతా వద్దకు జనమూ పోలేదు. దాంతో ఈ ఖాతాలన్నీ మూసి వేసేందుకు బ్యాంకులు సిద్ధమయ్యాయి.

> ఈ ఖాతాలు తెరవడం వెనుకున్న ప్రధాని అసలు ఆంతర్యం ఏంటో ప్రజలకు ఇప్పుడిప్పుడే తెలుస్తోంది. డిజిటల్ ఇండియా అంటూ ఎప్పుడూ జపం చేసే ప్రధాని గుట్టు బయటపడింది. డెబిట్ కార్డులు మన చేతిలో పెట్టి, డిజిటల్ లావాదేవీలు పెంచి కార్పొరేట్ల వ్యాపారానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చేసేందుకే అని తెలిసిపోయింది. శ్రమ జీవులతో బ్యాంకు ఖాతాలు ఓపెన్ చేసి ఆ అకౌంట్లలో ఉన్న కొద్ది మొత్తం కూడా కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే అని అర్థమవుతోంది. పథకం చెప్పకునేందుకు గొప్పగానే ఉంది. లోపల చూస్తే కనబడుతుంది అంతా డొల్లే అని.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన మొదటి పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టారు. 2014 ఆగస్టు 15న తన ప్రసంగంలో 'ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన' ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. ఈ పథకం కింద ఖాతాదారులకు ప్రతియేటా కేంద్ర ప్రభుత్వం వోవర్ డ్రాఫ్ట్ కింద 10వేల రూపాయలు జమచేస్తుం దన్నారు. ఖాతాలో ఒక్క రూపాయి లేకపోయినా 10 వేలు విత్‌డ్రా చేసుకోవచ్చు అన్నారు. అందుకే ప్రజలు ఎంతో ఆశతో ఈ ఖాతాలను తెరిచారు. ప్రస్తుతం తెలంగాణలో 52,23,218 పీఎంజేడీవై ఖాతాలున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 1,18,55,426 ఉన్నాయి. వీటిలో సుమారు 80శాతం ఖాతాల్లో చాలా కాలం నుండి ఆర్థిక లావాదేవీలు నిలిచిపోయాయి. అందుకే ఎక్కువ శాతం ఖాతాలు ప్రస్తుతం బ్లాక్ లిస్ట్‌లోకి వెళ్లాయి. అంటే మోడీ తొలి పథకం తెల్లారినట్టేనా..?





దేశంలో 42శాతం మంది ప్రజలకు అసలు బ్యాంకుల గురించే తెలియదు. అలాంటి వారందరితో ఖాతాలు తెరిపించారు. వీరంతా పూట గడవడానికి పొట్ట చేతబట్టుకొని వలసలు వెళ్లేవారు. అలాంటి వారు బ్యాంకు ఖాతాలు ఎలా నిర్వహిస్తారు? కూలీ చేస్తే వచ్చే ఆ కొద్ది మొత్తం కడుపు నింపుకోవడానికే సరిపోదు. ఇక బ్యాంకుల్లో ఎలా దాచుకుంటారు. అకౌంట్ ఓపెన్ చేస్తే రుణాలు వస్తాయని, ప్రధాని తమకు డబ్బులు వేస్తాడని ఆశపడ్డారు. ఆ డబ్బుతో పంటలు పండించుకోవచ్చని అనుకున్నారు. వేల రూపాయలు వడ్డీలు కట్టే బాధ తీరిపోతుందనుకున్నారు. కానీ వారి ఆశలు అడియాశలే అయ్యాయి. ఇప్పుడేమో ఖాతాలు ఖాళీగా ఉన్నాయని బ్యాంకులు ఖాతాదారులకు అల్టిమేటం ఇస్తున్నారు. అక్షరం ముక్క రాని వారికి వీటి గురించి ఎలా తెలుస్తుంది? బ్యాంకులేమో ఆ అకౌంట్లను 'సేవింగ్ ఖాతాల కింద మార్చుకోమని ఉచిత సలహాలు ఇస్తున్నారు.

మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు ఉంది ఇప్పుడు ఆ ఖాతా దారుల పరిస్థితి. ఒకపక్క చేసుకోవడానికి పనిలేక, తింటానికి తిండి లేక అల్లాడిపోతున్నారు. ఇలాంటి స్థితిలో వీటిని సేవింగ్ ఖాతా కిందకు మార్చితే అందులో కచ్చితంగా మినిమమ్ బ్యాలెన్స్ పెట్టాలి. లేదంటే బ్యాంకుకు ఫైన్లు కట్టాలి. పాపం ఈ విషయాలేమీ తెలియక, బ్యాంకు వాళ్ళకు సమాధానం చెప్పలేక ఖాతాదారులు మౌనంగా ఉండిపోతున్నారు. నిత్యం అదానీ, అంబానీల జపం చేసే మన ప్రధానికి ఇవేవీ పట్టవు.

ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన కింద ఖాతాదారులకు అందే ఒకే ఒక ప్రయోజనం ఏమైనా ఉందీ అంటే అది బీమా క్లెయిమ్. పథకం కింద ఖాతాదారులకు ప్రమాద బీమా రక్షణ లభిస్తుంది. గతంలో ఈ కవరేజ్ కింద లక్ష రూపాయలు ఉండేది. ప్రస్తుతం అది రెండు లక్షలకు పెంచారు. పెంచనైతే పెంచారు కానీ దీన్ని ఉపయోగించుకునే సంగతేంటి? ఈ ఖాతాదారులకు బ్యాంక్ ఖాతాతో పాటు 'రూపే డెబిట్ కార్డు' కూడా ఇచ్చారు. ప్రమాద బీమాకు ఈ కార్డు చాలా ముఖ్యం. ప్రమాదం జరిగిన రోజుకు ముందు 90రోజులలోపు, ఆ ఖాతాదారు తన రూపే కార్డును ఉపయోగించి ఏదైనా లావాదేవీ జరపాలి. అప్పుడే అతను ప్రమాద బీమాను క్లెయిమ్ చేసుకోడానికి అర్హుడు. లేదంటే క్లెయిమ్ తిరస్కరణకు గురవుతుంది. ఖాతాలో డబ్బులే లేకపోతే ఇక లావాదేవీలు ఎలా చేస్తారు? అందుకే ఎంతో మంది ఈ బీమాకు కూడా నోచుకోలేకపోయారు. 'చూసుకొని మురవ చెప్పుకొని ఏడ్వ' అన్నట్టు తయారయింది ప్రస్తుతం జన్‌ధన్ ఖాతాలు, రూపే డెబిట్ కార్డుల పరిస్థితి.


ఈ ఖాతాలు తెరవడం వెనుకున్న ప్రధాని అసలు ఆంతర్యం ఏంటో ప్రజలకు ఇప్పుడిప్పుడే తెలుస్తోంది. డిజిటల్ ఇండియా అంటూ ఎప్పుడూ జపం చేసే ప్రధాని గుట్టు బయటపడింది. డెబిట్ కార్డులు మన చేతిలో పెట్టి, డిజిటల్ లావాదేవీలు పెంచి కార్పొరేట్ల వ్యాపారానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చేసేందుకే అని తెలిసిపోయింది. శ్రమ జీవులతో బ్యాంకు ఖాతాలు ఓపెన్ చేసి ఆ అకౌంట్లలో ఉన్న కొద్ది మొత్తం కూడా కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే అని అర్థమవుతోంది. పథకం చెప్పుకునేందుకు గొప్పగానే ఉంది. లోపల చూస్తే కనబడుతుంది అంతా డొల్లే అని.



> ఇప్పుడు కమ్యూనిస్టులు తప్ప మిగతా పార్టీలేవి భూ సమస్య గురించి మాట్లాడటం లేదు. సోషలిస్టు నినాదం జనాన్ని ఆకర్షించిన కారణంగానే ఐరోపాలోని పెట్టుబడిదారీ దేశాల్లో సంక్షేమ పథకాలు, సబ్సిడీల వంటి చర్యలతో అక్కడి పాలకవర్గాలు కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టేందుకు చూశారు. తరువాత అనేక దేశాల్లో వాటిని అమలు జరపాల్సి వచ్చింది. చివరికి నరేంద్రమోడీ ముందుకు తెచ్చిన అచ్చేదిన్ నినాదం కూడా అలాంటిదే. అసమానతలు పెరిగి జనజీవనం దిగజారుతున్న క్రమంలో మంచి రోజులు తెస్తానంటే తప్ప బీజేపీ చెప్పే మత సిద్ధాంతాలకు ఓట్లు రాలవని తెలిసే జనాన్ని వంచించేందుకు ఇలాంటి నినాదాలను ముందుకు తెస్తున్నారు.

# పాలకవర్గాలను భయపెడుతున్న కమ్యూనిజం!

కమ్యూనిస్టు విప్లవం గురించి పాలక వర్గాలను భయపడనివ్వండి. కార్మికవర్గానికి వారి సంకెళ్లు తప్ప పోయేదేమీ లేదు. వారు గెలుచుకొనేందుకు తమదైన ప్రపంచం ఉంది. అన్ని దేశాల కార్మికులూ ఐక్యం కండి అన్న పిలుపు గురించి తెలిసిందే. సరిగ్గా 175సంవత్సరాల క్రితం 1848 ఫిబ్రవరి 21న తొలిసారిగా ముద్రితమైన కమ్యూనిస్టు ప్రణాళికలో కారల్ మార్క్స్-ఫెడరిక్ ఎంగెల్స్ రాశారు. పైకి ఎవరెన్ని చెప్పినా, మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నా ఇప్పటికీ ఆ ప్రణాళిక పాలకవర్గాలను భయపెడుతూనే ఉంది. ఫిబ్రవరి 21 రెడ్ బుక్స్ డే రోజున ప్రపంచమంతటా కార్మికవర్గం దాన్ని పఠించింది. ప్రపంచ చరిత్రలో ఏ గ్రంధాన్ని ఇలా చదివి, చర్చించి ఉండరు. కమ్యూనిస్టు ప్రణాళిక ప్రచురణకు ముందు ప్రజాస్వామ్యం, విముక్తి కోసం అనేక పోరాటాలు, విప్లవాలు జరిగాయి. అప్పటివరకు జరిగింది ఒక ఎత్తుకాగా వాటికి ఒక దశ, దిశ నిర్దేశం చేస్తూ నిర్దిష్ట కార్యాచరణకు నాంది పలికింది కమ్యూనిస్టు ప్రణాళిక.అమెరికాలోని సెంటినల్ రికార్డ్ అనే వెబ్ పత్రిక మే ఎనిమిదవ తేదీన కమ్యూనిజం విజయం అనే శీర్షికతో బ్రాడ్లే గిట్జ్ అనే విశ్లేషకుడు రాసిన అంశాన్ని ప్రచురించింది. అదేమీ సానుకూల వైఖరితో చేసిన పరిశీలన కాదు. పేరులో ఏమున్నది పెన్నిధి అన్నట్లుగా పదాలను, వాటికి అర్థాలను ఎటుతిప్పి ఎటు చెప్పినా చివరికి కమూనిస్టులు చెప్పిన దాన్నే చెబుతున్నారుగా అని ఉక్రోషంతో పెట్టిన శీర్షిక అనిపించింది. భిన్నత్వం, న్యాయం లేదా ధర్మం, అంతర్గహణం (డిఇఐ) అని బైడెన్ ప్రభుత్వం, విశ్వవిద్యాలయాల్లో ఏమి బోధించినప్పటికీ వెనుక ద్వారం నుంచి కమ్యూనిస్టు భావజాలాన్ని ప్రవేశపెట్టినట్లే.సమానత్వం అన్నది న్యాయం నుంచి పుట్టిందే. గత రెండువందల సంవత్సరాలు అంతకు ముందు నుంచి అమెరికాలో చెబుతున్న హక్కుల సమానత్వానికి కారల్ మార్క్స్, లెనిన్, ఇతర కమ్యూనిస్టు సిద్ధాంతవేత్తలు చెప్పిన పర్యవసానం లేదా ఫలితాల సమానత్వానికి వైరుధ్యం ఉంది. అని ఆ విశ్లేషణలో పేర్కొన్నారు.


ఎం. కోటేశ్వరరావు

మన దేశంలో దున్నేవాడికే భూమి అన్న నినాదం ఇచ్చారు కమ్యూనిస్టులు. దున్నగలిగేవాడికే భూమి అన్నది తమ వైఖరని భూసమస్య ప్రధాన చర్చగా ఉన్నప్పుడు బీజేపీ నేతలు చేప్పేవారు. సోషలిజం, తరువాత కమ్యూనిజం తమ అంతిమ లక్ష్యమని కమ్యూస్టులు చెప్పే సంగతి తెలిసిందే. జనం ఈ నినాదాల పట్ల ఆకర్షితులవటాన్ని గమనించి తామే సోషలిజాన్ని తీసుకువస్తామని కాంగ్రెస్ పార్టీ ఆవడి ఏఐసిసి సమావేశంలో తీర్మానించింది. బీజేపీ కూడా ఆ నినాద ప్రభావాన్ని తప్పించుకోలేక తాము గాంధేయ సోషలిజం తెస్తామని చెప్పింది. అదే మాదిరి భూ పోరాటాలు అవసరం లేకుండా భూ సంస్కరణలను తామే అమలు జరుపుతామని, భూమిని పంచుతామని కాంగ్రెస్ బూటకపు సంస్కరణలకు తెరతీసింది. ఇప్పుడు కమ్యూనిస్టులు తప్ప మిగతా పార్టీలేవి భూ సమస్య గురించి మాట్లాడటం లేదు. సోషలిస్టు నినాదం జనాన్ని ఆకర్షించిన కారణంగానే ఐరోపాలోని పెట్టుబడిదారీ దేశాల్లో సంక్షేమ పథకాలు, సబ్సిడీల వంటి చర్యలతో అక్కడి పాలకవర్గాలు కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టేందుకు చూశారు. తరువాత అనేక దేశాల్లో వాటిని అమలు జరపాల్సి వచ్చింది. చివరికి నరేంద్రమోడీ ముందుకు తెచ్చిన అచ్చేదిన్ నినాదం కూడా అలాంటిదే. అసమానతలు పెరిగి జనజీవనం దిగజారుతున్న క్రమంలో మంచి రోజులు తెస్తానంటే తప్ప బీజేపీ చెప్పే మత సిద్ధాంతాలకు ఓట్లు రాలవని తెలిసే జనాన్ని వంచించేందుకు ఇలాంటి నినాదాలను ముందుకు తెస్తున్నారు. రాజకీయాలకు తోడు జనాన్ని చీల్చేందుకు, మత్తులో ముంచి వర్గ దృక్పథం వైపు చూడకుండా చూసేందుకు మతాన్ని ముందుకు తెస్తున్నారు. కమ్యూనిస్టు ప్రణాళిక, సిద్ధాంతాల మీద గందరగోళం సృష్టించే, తప్పుదారి పట్టించే ఎత్తుగడలతో నిరంతరం వక్రీకరణ దాడి జరుగుతూనే ఉంది.

అమెరికాలో న్యూయార్క్, లాస్‌ఏంజల్స్ తరువాత మూడో పెద్ద నగరమైన చికాగో మేయర్‌గా పురోగామివాది బ్రాండన్ జాన్సన్ ఏప్రిల్ నాలుగవ తేదీన ఎన్నికయ్యాడు. చికాగో టీచర్స్ యూనియన్, కార్మిక నేతగా పని చేస్తున్నారు. మే పదిహేనవ తేదీన ప్రమాణ స్వీకారం చేశాడు. యాభై మంది కౌన్సిలర్లలో నగర చరిత్రలో పురోగామి వాదులు ఎక్కువగా ఎన్నికైన సందర్భమిదే. నిబంధనల ప్రకారం నగర పోలీసు కమిషనర్ పదవికి నగరంలోని 22 పోలీసు డివిజన్ల నుంచి వివిధ సామాజిక తరగతుల సమూహాల నుంచి ఎన్నికైన 60మంది కమిటి ముగ్గురు అధికారుల పేర్లను ఎంపిక చేసి సిఫార్సు చేస్తే వారిలో ఒకరిని మేయర్ ఎంపిక చేస్తారు. పోలీసు విభాగాన్ని కూడా ప్రజాస్వామ్యపద్ధతుల్లో పనిచేసేట్లు చూస్తున్నారు. వచ్చే ఏడాది పాఠశాలల కమిటీలను కూడా ఎన్నికల ద్వారా నింపుతారు.ప్రజా ఉద్యమాల ప్రభావం, ప్రజానుకూల రాజకీయాలు, ఎన్నికల పట్ల పౌరుల ఉత్సాహంతో చికాగో నగరం మరింత ప్రజాస్వామిక వాతావరణంలో పురోగమించనుంది. ఇటీవలి కాలంలో అనేక నగరాలలో పురోగామి శక్తులు మేయర్లుగా ఎన్నిక అవుతున్నారు. వారంతా ప్రజా ఉద్యమాలలో పని చేసి ప్రజాదరణ పొందిన వారే. చికాగోలో గతంలో అధికారంలో ఉన్న వారు అనుసరించిన విధానాల ఫలితంగా ధనికులకు మెరుగైన వసతులు, కార్మికులకు దుర్భరపరిస్థితులు, అవినీతి, అక్రమాలు, నేరాలతో జనం విసిగిపోయారు. కేంద్రం, రాష్ట్రాల నుంచి నిధులను రాబట్టి నగర జీవనాన్ని మెరుగుపరచాలన్న ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబంగా ఎన్నికల్లో పురోగామి శక్తులు నెగ్గారు. నగరంలోని 50వార్డులకు గాను జాన్సన్ మద్దతుదారులు 29మంది గెలిచారు. ఆఫ్రికన్-అమెరికన్ ఓటర్లలో 80శాతం, తెల్లవారిలో 39, లాటినోలలో 49శాతం మంది వారికి ఓటు వేశారు. ఇటీవలి కాలంలో ఆసియన్-అమెరికన్ జనాభా కూడా పెరుగుతోంది. ఎన్నికైన వారిలో ఆరుగురు డెమోక్రటిక్ సోషలిస్టులు కూడా ఉన్నారు. వారి నేత బెర్నీ శాండర్స్ రెండు సార్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడు.

ఏప్రిల్ 23వ తేదీన ఐరోపా దేశమైన ఆస్ట్రియాలోని సాల్జ్‌బర్గ్ రాష్ట్ర ఎన్నికల్లో కమ్యూనిస్టులు(కెపిఓ) 11.7శాతం ఓట్లు సంపాదించారు. ఐదు సంవత్సరాల క్రితం వారికి వచ్చిన ఓట్లు కేవలం 0.4శాతమే. మితవాదానికి కేంద్రంగా ఉన్న ఇక్కడ ఇన్ని ఓట్లు రావటం పరిశీలకులను ఆశ్చర్యపరిచింది. కెపిఓ ప్లస్ పేరుతో స్వతంత్రులను కూడా కలుపుకొని ఒక మ్యూజియంలో గైడ్‌గా పని చేస్తున్న 34 సంవత్సరాల కె మైఖేల్ డంకల్ అనే కార్మికుడి నేతృత్వంలో పార్టీ పోటీ చేసింది. మొదటి స్థానంలో ఉన్న పార్టీకి 30, రెండో స్థానంలో ఉన్న పార్టీకి 25శాతం చొప్పున వచ్చాయి. డంకల్ గతంలో గ్రీన్స్ పార్టీలో పని చేశాడు. వర్గ రాజకీయాలను అనుసరించటం లేదని, పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం కూడా లేదని 2017లో రాజీనామా చేసి కమ్యూనిస్టులతో కలిశాడు. తరువాత 2019లో స్లాజ్‌బర్గ్ నగర ఎన్నికల్లో కౌన్సిలర్‌గా గెలిచాడు. కమ్యూనిస్టు పార్టీ ఓట్లు అంతకు ముందున్న 1.19 నుంచి 21.5శాతానికి పెరిగాయి. వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో ఆస్ట్రియాలో నాలుగో పెద్ద నగరమైన ఈ నగరమేయర్‌గా ఒక కమ్యూనిస్టు ఉండబోతున్నట్లు విశ్లేషణలు వెలువడ్డాయి. దేశమంతటా పార్టీ ఓటింగ్ 2019లో ఒకటి నుంచి ఏడు శాతానికి పెరగ్గా 1959 తరువాత 2024 ఎన్నికల్లో తొలిసారిగా పార్లమెంటులో కూడా ప్రాతినిధ్యం లభించే అవకాశం ఉంది. ఇళ్ల సమస్య, అద్దెలు, ఇంధన ధరల పెరుగుదల వంటి రోజువారీ కార్మికుల సమస్యల మీద కేంద్రీకరించి పార్టీ ప్రజల అభిమానం పొందింది. అధికార కూటమి జనం నుంచి దూరమైంది. 2021లో జరిగిన ఎన్నికల్లో దేశంలో రెండో పెద్ద నగరమైన గ్రాజ్ మేయర్‌గా కమ్యూనిస్టు ఎన్నికయ్యాడు. గ్రీసులో జరిగిన విశ్వవిద్యాలయాల విద్యార్థి సంఘ ఎన్నికల్లో వామపక్ష భావజాలం కలిగిన వారు 35శాతం ఓట్లు తెచ్చుకున్నారు. వరుసగా రెండవ ఏడాది ఈ ఆదరణ లభించింది. ఈ వీధులు ఎవరివి? మావే, ఈ భూములు ఎవరికి, స్థానికులం మావే, వేరే వారికి అప్పగించటాన్ని అంగీకరించం అంటూ అమెరికాలోని మినియాపోలీస్‌లో జరిపిన ప్రదర్శనల్లో స్థానికులు కమ్యూనిస్టు, సోషలిస్టు పతాకాలను చేబూని నినదించారు. పురోగామి శక్తులు ఎన్నికల పోరాటాలతో పాటు ప్రజా ఉద్యమాల్లోనూ ముందుంటున్నారు. లాటిన్ అమెరికాలో రాగల ముప్పును గురించి కూడా హెచ్చరిస్తున్నారు.

తమ దేశ ప్రజాస్వామ్య భవిష్యత్ ప్రమాదంలో పడిందని చిలీ కమ్యూనిస్టు పార్టీ హెచ్చరించింది. దేశ నూతన రాజ్యాంగ రచనకు ఏర్పాటు చేసిన 50మంది సభ్యుల సభకు మే ఏడవ తేదీన జరిగిన ఎన్నికల్లో మితవాద, తీవ్రవాదుల పార్టీలకు చెందిన వారు 33మంది ఎన్నికకావటాన్ని కమ్యూనిస్టు పార్టీ ఉటంకించింది. ఆ ఎన్నికల్లో రెండు స్థానాలను పొందిన పార్టీకి ఎనిమిదిశాతం ఓట్లు వచ్చాయి. అక్కడి నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ విధిగా ఓటు వేయాల్సి ఉంది. పోలైన ఓట్లలో 21శాతం చెల్లనివిగా ప్రకటించారు. ఇవన్నీ కూడా వామపక్ష శక్తులుగా చెప్పుకొనే వారివేనని, వారంతా వామపక్షాలకు ఓట్లు వేసి ఉంటే ఫలితాలు వేరుగా వచ్చి ఉండేవని కమ్యూనిస్టు పార్టీ చిలీ అధ్యక్షుడు గులిర్‌మో టెలియర్ అన్నారు. నూతన రాజ్యాంగ రచనకు ఎంతో గట్టిపోరాటం చేయాల్సి ఉంటుందని అన్నారు. కార్పొరేట్ శక్తులు రంగంలోకి దిగి పెద్ద ఎత్తున కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారం చేసినప్పటికీ దేశంలో ఓట్ల రీత్యా మూడవ స్థానంలో పార్టీ నిలిచిందని చెప్పారు. 2021 ఎన్నికల్లో గెలిచిన వామపక్ష గాబ్రియెల్ బోరిక్ ప్రభుత్వానికి తాజా పరిణామంతో ఎలాంటి ముప్పు లేనప్పటికీ కీలకమైన రాజ్యాంగ రచనకు ఓటర్లు మితవాద శక్తులవైపు మొగ్గు చూపటం గమనించాల్సిన అంశం. మొత్తం లాటిన్ అమెరికా, ప్రపంచంలోని కమ్యూనిస్టు, వామపక్ష శక్తులు చిలీ పరిణామాల నుంచి గుణపాఠాలను నేర్చుకోవాల్సి ఉంటుంది.

సెల్:8331013288


# విద్వేష కథాచిత్రమ్ 'ది కేరళ స్టోరీ'

'కేరళ స్టోరీ' పేరుతో అనేక భాషల్లో సినిమా విడుదలైంది. పైగా వాస్తవ ఘటనల ఆధారంగా తీసినట్టు చెప్పకుంటున్నారు. అది నిజమా? టాకీసులు నిండక పోయినా... ప్రేక్షకులు పెద్దగా లేకపోయినా, సినిమా మాత్రం ప్రదర్శిస్తూనే ఉన్నారు ఎందుకు? ఇలాంటి ప్రశ్నలు సహజంగానే వెన్నాడుతాయి. ఇది వ్యాపారం కోసం నిర్మించిన చిత్రమా? లేక కళాత్మక విలువల కోసమా? లేక రాజకీయ ప్రయోజనాల కోసం నిర్మించారా? కేరళ గురించి తెలిసిన వారికీ, సినిమా చూసినవారికీ ఎవరికైనా ఇలాంటి ప్రశ్నలు తలెత్తుతాయి. దర్శక నిర్మాతల ధోరణి కూడా అనుమానాలు రేకెత్తిస్తున్నది.


ఎస్. వీరయ్య

నిజానికి 'కేరళ స్టోరీ' సినిమాలో కేరళ గురించి ఏమీలేదు. కేరళ చరిత్రగానీ, ఆర్థిక వ్యవస్థ గురించి గానీ, కేరళ నమూనా గురించిగానీ, కేరళ సాంస్కృతిక విలువల గురించిగానీ... కనీసం కేరళ ప్రకృతి సౌందర్యం, అందచందాల గురించి కూడా అణుమాత్రం లేదు. కానీ దానికి 'కేరళ స్టోరీ' అని పేరు పెట్టి ప్రజల మీదకు వదిలారు. సాధారణ ప్రజల మత విశ్వాసాలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకునేందుకు సినీ మాధ్యమాన్ని సాధనంగా చేసుకున్నారు. ప్రజల మీద... ముఖ్యంగా యువత మీద సినిమా ప్రభావం ఎక్కువ కదా! దాన్ని సొమ్ము చేసుకుని రాజకీయ ప్రయోజనం పొందే లక్ష్యంతోనే ఈ ప్రయత్నం. కేంద్ర పాలకుల విధానాలను నిర్దేశిస్తున్న మతోన్మాదుల అబద్ధాల ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయిన సరుకే ఇది! అన్ని రంగాలలో ఉన్నట్టే సినీ రంగంలో కూడా భిన్నాభిప్రాయా లుండవచ్చు. సినిమా కథమీద ఎవరి అభిప్రాయాలు వారికి ఉండవచ్చు. అది 'కథ' అన్న వాస్తవాన్ని చెప్పితే ఎవరినీ ఆక్షేపించనవసరం లేదు. ప్రజల మీద కథ ప్రభావం గురించీ, సామాజిక బాధ్యత గురించీ, కళాత్మక విషయాలు, నటన వంటి అనేక విషయాల మీద చర్చ చేయవచ్చు. వాస్తవ ఘటనలు కూడా తెరకెక్కించవచ్చు. అలా వచ్చిన చిత్రాలు కూడా ఉన్నాయి. కానీ... అబద్ధాలు నిజాలుగా చిత్రీకరించటం, అవాస్తవాలను వాస్తవాలుగా నమ్మించ చూడటమే ఇక్కడ సమస్య. ఇది కళాహృదయ లక్షణం కాదు... వ్యాపారం మాత్రమే కూడా కాదు. ఇది రాజకీయ ప్రయోజనం కోసం ఆడుతున్న నాటకమే!

> కేరళ ప్రజలు ప్రశాంత జీవనం సాగిస్తున్న రాష్ట్రం. హిందూ, ముస్లిం, క్రైస్తవుల సంఖ్య దాదాపు సమాన నిష్పత్తిలో ఉన్నారు. అయినా మతపరమైన విద్వేషాలకు తావులేని రాష్ట్రం. ప్రకృతి అందాలకు నెలవు, మానవాభివృద్ధి సూచీలలో దేశంలోనే అగ్రస్థానం. ప్రపంచీకరణ విధానాలకు, దేశ రాజ్యాంగ పరిమితులలోనే అయినా ఒక ప్రత్యామ్నాయ నమూనా. కోవిడ్ నుంచి ప్రజలను రక్షించటంలో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నది. ఆనాటి కేరళ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శైలజా టీచర్‌ను సాక్షాత్తూ ఐక్యరాజ్యసమితి గౌరవించింది. వలస కార్మికులను అతిథులుగా పరిగణించి ఆదుకున్న ఏకైక రాష్ట్రం అది. కుల, మత, లింగ వివక్షల వంటి సామాజిక రుగ్మతల నుంచి భద్రత కల్పించటంలో ముందున్నది. వామపక్షాలు ప్రజలలో బలమైన స్థానం కలిగి ఉండటం, ప్రస్తుతం అక్కడ వామపక్ష ప్రభుత్వమే ఉండటమే కేరళ మీద మతోన్మాదులు 'కేరళ స్టోరీ' పేరుతో దుష్ప్రచారం చేయడానికి కారణం.




యాధృచ్ఛికంగానే అయినా, మరో పరిణామం కూడా జరిగింది. 'కేరళ స్టోరీ' పేరుతో దేశ ప్రజలందరికీ వీరు అబద్ధాలు చూపించాలనుకుంటే... ప్రజలు మాత్రం కర్నాటక స్టోరీ చూపించారు. 'కేరళ స్టోరీ' పేరుతో దేశ ప్రధాని స్థాయిలో చేసిన ప్రచారాలు కూడా కర్నాటక ప్రజల విజ్ఞత ముందు తేలిపోయాయి. ఆశ్చర్యకరంగా మరోవైపు కొందరు ఈ చిత్రానికీ బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లకు ఏమీ సంబంధం లేదని చెప్పేందుకు యాతన పడుతున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ వీరికి ఆయాసాన్నే మిగిల్చారు. మీడియా సమావేశంలో 'రజాకార్ ఫైల్స్' కూడా రాబోతున్నదని ప్రకటించారు. చట్టబద్ధమైన రాజకీయ అవినీతితో పొగైన వనరులు కుప్పలు తెప్పలుగా ఉన్నాయి కదా! ఎన్ని సినిమాలైనా తీయవచ్చు. ఎవరికీ అభ్యంతరం లేదు. ఏ ప్రయోజనం కోసం తీస్తున్నారన్నదే ప్రశ్న.

ఇంతకూ ఆ సినిమాలో ఏమున్నది? కేరళలో 32 వేల మంది మహిళలు తప్పిపోయారట! బలవంతంగా మతం మార్పించి దేశం వెలుపలకు వారందరినీ పంపించారట! ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థ ఒక పథకం ప్రకారం హిందూ, క్రైస్తవ మహిళలను లోబరుచుకుని దేశం దాటిస్తున్నదని చిత్రీకరించారు. దేశంలో ఉగ్రవాద సంస్థలు పనిచేస్తున్నాయనటంలో సందేహం లేదు. హిందూ, ముస్లిం... మరే మతానికి చెందిన ఉగ్రవాదులైనా కావచ్చు. దేశంలో ఎక్కడ ఉగ్రవాదులున్నా సహించకూడదు. వదలకూడదు. దానికి మించి, ఉగ్రవాదానికి అవకాశమిస్తున్న పరిస్థితులను సరిదిద్ది, మూలాలను నిర్మూలించాలి. అది కాశ్మీరైనా, మహారాష్ట్ర, తెలంగాణ, గుజరాత్, కేరళ... ఏ రాష్ట్రమైతేనేమి? భారతదేశంలో భాగమే కదా! ఈ దేశ ప్రజలంతా అప్రమత్తంగా ఉండవల్సిందే. పాలకులు బాధ్యతగా వ్యవహరించవల్సిందే. 32వేల మంది మహిళలు ఒక చిన్న కేరళ రాష్ట్రంలో అక్రమ రవాణాకు గురైతే ఎనిమిదేండ్లుగా పరిపాలిస్తున్న ప్రధాని నరేంద్రమోడీగానీ, కేంద్ర హెూంమంత్రి అయిన తర్వాతనైనా అమిత్‌షా గానీ ఎందుకు మాట్లాడలేదు? కనీసం ఎన్నికల సందర్భంలో కూడా, కేరళలో కూడా ఎందుకు ప్రచారం చేయలేదు? గత కేరళ శాసనసభలో ఒక బీజేపీ శాసనసభ్యుడు కూడా ఉన్నాడు. ఐదేండ్లు శాసనసభ్యుడుగా ఉన్న వ్యక్తి ఒక్కసారి కూడా శాసనసభలో ఎందుకు ఈ అంశాన్ని లేవనెత్తలేదు? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రికార్డులలో ఎక్కడైనా ఆధారాలున్నాయా? అంతే కాదు, కేరళలో రెవెన్యూ గ్రామాలు 1674 ఉన్నాయి. 32వేల మంది మహిళలు కనిపంచకుండా పోవటమంటే సగటున ప్రతి గ్రామంలో పంతొమ్మిది మంది పోయి ఉండాలి. ఇదే నిజమైతే కేరళ అల్లకల్లోలమై ఉండాలి. కేరళ మాత్రమేనా? దేశమంతా అట్టుడికి పోయి ఉండాలి. ఒక్క 'నిర్భయ' కేసు దేశాన్ని, కోట్లాది ప్రజలను కదిలించింది కదా! ఊరికి పందొమ్మిది మంది చొప్పున 32వేల మంది పోతే ఆ కుటుంబాలు ఎందుకు మాట్లాడలేదో, మీడియా ఎందుకు మౌనంగా ఉన్నదో సమాధానం చెప్పాలి కదా! రాళ్ళు వేయటమే తప్ప బాధ్యత వహించడానికి సిద్ధంగా లేరు. మీడియా దృష్టికి రాకుండా పోవడానికి అది ఆదివాసీ ప్రాంతం కాదు. అభివృద్ధి చెందిన రాష్ట్రం. దేశంలోనే నూటికి నూరుశాతం ప్రజలు చదువుకున్న రాష్ట్రం. రాజకీయ చైతన్యంతో ప్రజలు స్పందిస్తున్న రాష్ట్రం. పాలకులను ప్రశ్నించే దిక్కులేని గుజరాత్ లాంటి రాష్ట్రం కాదు అది. 32వేల మంది మహిళల సమస్య 'కేరళస్టోరీ' నిర్మాతకు, దర్శకునికే తప్ప వీరెవరికీ ఎందుకు దొరకలేదు? అది నిజమైతే కదా దొరకడానికి! సినిమాలో పాత్రతో 32వేలు అని చెప్పించిన వీరు, తర్వాత ఆధారాలు చూపలేక, అబద్ధాలని ఒప్పుకోలేక ముగ్గురని ప్రచారంలో పెట్టారు. ఆ ముగ్గురెవరో చెప్పలేక, వేలాది మంది అనటం మొదలు పెట్టారు. ముగ్గురి వివరాలే చెప్పలేనివారు వేలాది మంది వివరాలు ఎక్కడ తేగలరు. అందుకే, చర్చకు ముఖం చాటేసారు. ఈ చర్చ నడుస్తుండగానే, 2016 నుంచి 2020 వరకు, గుజరాత్‌లో 41,621 మంది మహిళలు అదృశ్యమయ్యారని ఈ నెల 7న నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో వివరాలు ప్రకటించింది. ఇది కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన అధికారయుత సమాచారం. గుజరాత్ బీజేపీ పాలిత రాష్ట్రం. దీనికి ఏమి సమాధానం చెబుతారు. భారత ప్రభుత్వం ఉగ్రవాదానికి వ్యతిరేకమని కూడా ఈ సినిమాలో చెప్పించే ప్రయత్నం చేశారు. కాశ్మీర్ ఉగ్రవాద దాడి విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలు నాటి జమ్మూ-కాశ్మీర్ గవర్నర్ సత్యపాల్ మాలిక్ బయటపెట్టిన విషయాలతో స్పష్టంగా అర్థమవు తున్నాయి. విధ్వంసక దాడి కేసులో ముద్దాయిగా ఉన్న ప్రజ్ఞాసింగ్‌ను బీజేపీ ఎంపీగానే గెలిపించుకున్నారు. ప్రపంచంలో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న అమెరికాతో అంటకాగుతున్నారు.


కేరళ ప్రజలు ప్రశాంత జీవనం సాగిస్తున్న రాష్ట్రం. హిందూ, ముస్లిం, క్రైస్తవుల సంఖ్య దాదాపు సమాన నిష్పత్తిలో ఉన్నారు. అయినా మతపరమైన విద్వేషాలకు తావులేని రాష్ట్రం. ప్రకృతి అందాలకు నెలవు, మానవాభివృద్ధి సూచీలలో దేశంలోనే అగ్రస్థానం. ప్రపంచీకరణ విధానాలకు, దేశ రాజ్యాంగ పరిమితులలోనే అయినా ఒక ప్రత్యామ్నాయ నమూనా. కోవిడ్ నుంచి ప్రజలను రక్షించటంలో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నది. ఆనాటి కేరళ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శైలజా టీచర్‌ను సాక్షాత్తూ ఐక్యరాజ్యసమితి గౌరవించింది. వలస కార్మికులను అతిథులుగా పరిగణించి ఆదుకున్న ఏకైక రాష్ట్రం అది. కుల, మత, లింగ వివక్షల వంటి సామాజిక రుగ్మతల నుంచి భద్రత కల్పించటంలో ముందున్నది. వామపక్షాలు ప్రజలలో బలమైన స్థానం కలిగి ఉండటం, ప్రస్తుతం అక్కడ వామపక్ష ప్రభుత్వమే ఉండటమే కేరళ మీద మతోన్మాదులు 'కేరళ స్టోరీ' పేరుతో దుష్ప్రచారం చేయడానికి కారణం.

కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల నుంచి, నియంతృత్వ పోకడల నుంచి ప్రజల దృష్టి మరలించే ప్రయత్నమిది. ప్రపంచీకరణ పేరుతో అమలు చేస్తున్న తప్పుడు విధానాలకూ, మతపరంగా ప్రజలను విభజించి పబ్బం గడుపుకునే ప్రయత్నాలకు సరైన ప్రత్యామ్నాయం చూపించగల శక్తి మార్క్సిస్టు సిద్ధాంతమే కదా! అందుకే కేరళ మీద, వామపక్ష భావజాలం మీద దాడికి ఈ కట్టుకథలను సృష్టిస్తున్నారు. కేరళ ప్రజలు సహజంగానే వీటిని నమ్మరు. కేరళ వైపు ఇతర రాష్ట్రాల ప్రజలు చూడకుండా ఉండటం కోసం ఈ బురదజల్లే కార్యక్రమం. అంతే కాదు, మత విద్వేషాలు సృష్టించి, హిందూ ఓటుబ్యాంకు సృష్టించుకునే ప్రయత్నమిది. రానున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ఒక పథకం ప్రకారం చేస్తున్న కుతంత్రం. అందుకే దేశవ్యాపితంగా అనేక భాషలలో ఈ చిత్రాన్ని విడుదల చేశారు. అబద్ధాలను ప్రచారంలో పెట్టటంతో ఆగలేదు. ఆధారాలు అడగవద్దనీ, భావోద్వేగాలే ప్రధానమనీ ప్రజలను ప్రభావితం చేసేందుకు తీవ్ర ప్రయత్నం చేశారీ చిత్రంలో. ఉగ్రవాద సంస్థపేరుతో కథను నడిపినప్పటికీ, ముస్లింలకు వ్యతిరేకంగా, హిందువులు, క్రైస్తవులలో ద్వేషం సృష్టించే విధంగా చిత్రీకరించారు. సినిమా మొదటి నుంచి చివరివరకూ క్రైస్తవులను బుజ్జగించడానికీ, హిందువులను రెచ్చగొట్టి ఓటుబ్యాంకు సృష్టించుకోవడమే లక్ష్యంగా సాగింది. వీరి లక్ష్యం నెరవేరితే ప్రజాస్వామ్యం, లౌకిక విధానం వంటి రాజ్యాంగ విలువలకే ముప్పు ఏర్పడుతుంది. కార్మికులు, ఇతర శ్రామికుల ఐక్యతకు గండికొట్టే ప్రయత్నం ఇది. ఆర్థిక, సామాజిక సమస్యల పరిష్కారం కోసం కుల, మత భేదాలకతీతంగా, ఐక్య పోరాటాలతోనే ఈ ఎత్తుగడలు చిత్తుచేయాలి. •

# ఓ హిందూ పాలకుని స్వగతం

ఆహా! ఏమిది! గాఢాంధకారం అలముకున్నది?

డబుల్ ఇంజన్ సర్కార్‌కు పతన మారంభించినా... తేజోవంతమైన మా ప్రకాశము ఇక మసకబారునా..? ఎన్నెన్ని ఎత్తులు. పై ఎత్తులు, వ్యూహాలు, ప్రతివ్యూహాలు, కడకు ఎవరు గెలిచినా అధికార పీఠం అధిష్టించేది తాముగాక మరెవ్వరూ? అని విర్రవీగుతున్న తమకే పాఠం నేర్పే ఓటరున్నాడా..? హతవిధి!


కె. శాంతారావు
9959745723

అవును ఉన్నాడు. ఉన్నాడు గనుకనే పరిపూర్ణ మెజార్టీ ప్రత్యర్థికి కట్టబెట్టాడు. ప్రతిపక్ష నేతలను అంచనా వేసితిమి గాని ఆఫ్ట్రాల్ ఓ ఓటర్ని అంచనా వేయలేక పోతిమా..?

ఆ... నా యోగము, నా ధ్యానము, నా నటనా సామర్థ్యమూ, వన్నెతెచ్చే వన్‌సైడ్ వాగ్భూషణమూ అన్నీ ఇక వ్యర్థమేనా.

అ... ఎచటివారు... ఎక్కడివారు... ఈ ముస్లిం మైనారిటీలు, మూడు దశాబ్దాల కింద నాటి జనతాదళ్ సెక్యులర్ ప్రభుత్వం వీరికి కల్పించిన నాలుగుశాతం రిజర్వేషన్లు మా ప్రభుత్వం తొలగించి, వొక్కలిక, వీరశైవులకు కేటాయించాలని చేసిన నిర్ణయం కన్నడ ఓటరుకు, అదియునూ హిందూ ఓటరుకు ప్రీతిపాత్రము కాలేదా? ఏమీ దుర్గతి? మరిక ముస్లిం ఓటర్లను బెదిరించుటెట్లు? భయపెట్టుటెట్లు? ఉక్కుపాదంతో అణచవలెనన్న యోచనను భంగపరిచితిరే...

హిందూత్వ పెట్టుబడి రాజకీయాలకు తూట్లు పడుటలేదు కదా..? ప్రతిఘాత ఆలోచనలు ప్రతిహతమౌ గాక.చీ... చీ... అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ అధికారం ఉన్నా ఫలితం లేకపోయెనే? ఇది స్వయం కృతాపరాధం కాదుకదా? మరి అంతులేని ధనం... కార్పొరేట్‌రంగం ఏమైంది? తామే మేము, మేమే తాము అన్న రీతిలో కార్పొరేట్ రంగాన్ని భుజాన వేసికొంటిమే. మరి ఈ కీలక సమయంలో వారు మా అండనుండి గట్టెక్కించవలెను కదా..? ఏమయ్యారు వారు?

లేక వారి బండారాన్నీ కనుగొంటున్నాడా ఓటరు. ఓటరుకు అంత తెలివి వచ్చినదా? కనుకనే ఎవ్వరూ ఊహించని తీర్పు నిచ్చాడా..? హంగ్ ఊహాగానాలకే తెరదించాడు. కింగ్ మేకర్‌లకు స్థానం లేకుండా చేశాడు ఈ ఓటరు. ఏమిది? నేను ఓటరును పొగడటం లేదుకదా!

ప్రచారంలో భూసురునిగా భావించి పూలు జల్లారే. కాళ్ళకు మొక్కారే. ఆ భక్తి పారవశ్యం ఇంకనూ కళ్ళలో మెదులుతున్నది. నా నటనకు ప్రతినటన కాదు కదా! కాదు.. కాదు... వారి నిజాయితీ, అమాయకత్వము లవలేశము శంకించ జాలము. కనుకనే దాదాపు గత శాతం ఓట్లు దక్కనే దక్కాయి. సీట్లు తప్ప.

ప్రత్యర్థి గెలుపునకు వారి పంచ సూత్ర ప్రణాళికా పథకమే కీలకమా? గృహజ్యోతిపథకం - ప్రతి పేద కుటుంబానికి 200యూనిట్లు ఉచిత విద్యుత్, గృహలక్ష్మి పథకం - యాజమాన్య



గృహిణులకు రెండువేల రూపాయల ఆర్థిక సహాయం, అన్న భాగ్య పథకంగా నిరుపేదలకు 10కిలోల ఉచిత బియ్యం. యువనిధి యోజన పథకం ద్వారా పట్టభద్ర నిరుద్యోగికి నెలకు మూడువేల రూపాయలు, డిప్లమో వారికి పదిహేను వందలు, ఆర్టీసీలో పేద మహిళకు ఉచిత ప్రయాణ పథకం.

ఏమిది, వారి ఎన్నికల ప్రణాళిక పథకాలను నేను ఏకరువు పెడుతుంటిని? ఆ... లోతుగా చూసినా... ఈ ప్రణాళికలో యువజన, మహిళా సాధికారితా అంశాలు గోచరిస్తున్నవి సుమా...

మరి మా ఎన్నికల ప్రణాళిక ఏమైంది? మేమూ ఉచితాలు వాగ్దానాలు చేసితిమే. అయినా మా ప్రభుత్వ చేతలే మా ప్రణాళిక. ఎవరికైనా ఆచరణే కదా గీటురాయి. భళా! మా చేతలే మా మాటలు. మా చేతలను విశ్వసించిన వారే మాకు ఓట్లు వేసితిరి.

వైదిక ధర్మ ప్రభోద కుల మత భావోద్వేగాలు కన్నా కూడు గుడ్డ నీడ వంటి తుచ్ఛమైన కనీస అవసరాలవైపే ఈ ఓటరు మొగ్గు చూపుతున్నాడంటే... మన పాలనను మెరుగు పరచకోక తప్పదు గాక తప్పదు.

జై భజరంగ భలి... హిజాబ్ వ్యవహారం హిందూ ఓటర్లను ఉద్దీపన గావించడం లేదా? 40శాతం కమిషన్‌ల వ్యవహారం హిందూ ధర్మానికి ఆటంకం అవుతున్నదా..?

రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు మా భారత్ తోడో విధానాలు సమాధానం కావా..? కిం కర్తవ్యం?

వ్యూహం మార్చాలా? ఉన్న విధానాలు మొరటుగా కొనసాగించాలా..?

అదియునూ చూసెదము.

విద్వేషదుకాణం బంధై ప్రేమ దుకాణం తెరిచింది అని అరచేవారికి పాఠం చెప్పెదను. క్రోనీ కాప్టలిజంపై పేదల విజయ బావుటా! అనే వారికి కూడా సమాధానం ఇవ్వవలసి అగత్యం ఏర్పడింది.

ముందున్నది ముసళ్ళ పండుగ. ఎప్పటికైనా ఈ దేశం మాది అంటే హిందువులది. దేశం అంటే సింహాసనం అని వేరే చెప్పాలా..?

ఓటర్లది మాత్రమే భారతదేశం. అదీ ప్రజాస్వామ్య దేశం... హా...హా...హా... •

# వేసవి టాన్‌ను తొలగించాలంటే...

**చర్మంపై టానింగ్ అనేది ప్రతి ఒక్కరూ ఎదుర్కొనే సమస్య... ప్రస్తుతం ఉన్న ఉష్ణోగ్రతల వల్ల ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. ఎక్కువగా ఎండలో తిరిగే వారు ఈ సమస్యకు ఎక్కువ గురవుతుంటారు. అందులోనూ సున్నిత చర్మం కలిగిన వారు మరీ ఎక్కువగా సమస్యను ఎదుర్కొంటుంటారు. సన్‌స్క్రీన్ చర్మాన్ని కొంతవరకు రక్షించినప్పటికీ ఎక్కువ ప్రభావవంతంగా మాత్రం పని చేయదు. ఫలితంగా చర్మం కాంతి హీనమవుతుంటుంది. అందువల్ల చర్మాన్ని జాగ్రత్తగా కాపాడుకోవడం చాలా ముఖ్యం. కొన్ని వంటింటి చిట్కాలతో చర్మాన్ని ప్రకాశవంతంగా చేసుకోవడంతో పాటు వేడి నుంచి రక్షణ పొందవచ్చు. అవేంటంటే..**

**బాదం పిండి :** బాదం పిండి బాత్ పౌడర్లలో మొదటిది. చర్మాన్ని సురక్షితంగా ఉంచుతుంది. ఈ పిండితో కలబంద రసాన్ని కలిపి స్నానం చేయడం చర్మంపై టాన్ పోతుంది. ఎక్కువ కాంతివంతంగా కూడా ఉంటుంది. సన్‌టాన్ నివారణకే కాదు, సాధారణంగా రోజువారీ ఉపయోగించినా మంచి ఫలితాలు పొందవచ్చు.



**దోసకాయ :** ఇంట్లో ఉండే కూరగాయ లలో దోసకాయ ఒకటి. శరీరానికి నీటిని అందించే కూరగాయ కూడానూ. ఇందులో విటమిన్ ఎ, బి1 ఉండటం వల్ల దోసకాయ శరీరం లోపలేకాదు, బయట కూడా మంచి ప్రభావం చూపిస్తుంది. వారానికి మూడు సార్లు దోసకాయను ముఖం, మెడ భాగాలలోనే కాదు, కాలి భాగాల్లో రుద్దినా ప్రభావం కనిపిస్తుంది.

**టమోటా :** టమోటాలలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. మీరు వేసవిలో బయట తిరిగి వచ్చినపుడు, టమోటా గుజ్జులో చక్కెర కలుపుకుని ప్యాక్‌లా వేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. జిడ్డు, పొడి చర్మం రెండింటికీ చక్కగా పనిచేస్తుంది. పొడి చర్మం ఉన్న వారు ఇందులో ఆలివ్ ఆయిల్ లేదా బాదం నూనెతో కలిపి ఉపయోగించవచ్చు. అంతేకాదు, ఇందులో గంధపు చెక్కను ఉపయోగించినా చర్మం కాంతివంతమవుతుంది.

**పెరుగు :** పెరుగు ఎల్లప్పుడూ చర్మాన్ని సున్నితంగా ఉంచుతుంది. ఎండ నుంచి వచ్చిన తర్వాత పులియబెట్టిన పెరుగును కొంచెం పసుపుతో కలిపి ముఖం, మెడ, చేతి భాగాలలో మర్దనా చేసి అరగంట తర్వాత కడిగేయవచ్చు. ఇలా చేస్తే ఆయా భాగాల్లో టాన్ తొలగిపోయి, ప్రకాశవంతంగా ఉంటాయి.

**బొప్పాయి :** బొప్పాయితో తయారు చేసిన మాస్క్ శరీరంలోని అన్ని భాగాలకూ ఉపయుక్తంగా ఉంటుంది. బొప్పాయి పండ్లను ముక్కలుగా కట్ చేసి గుజ్జుగా చేసి, తేనెతో కలిపి ముఖం, మెడ భాగాలలో ప్యాక్‌లా అప్లై చేసి ఓ 20 నిమిషాలు ఆగి కడిగేయాలి. ఇలా వారానికొకసారి చేస్తే చర్మం నిగారిస్తుంది. వేడి వల్ల ఏర్పడే మొటిమలు రాకుండా చేస్తుంది.

**నారింజ, నిమ్మ :** చర్మానికి అవసరమైన సి విటమిన్‌ను నారింజ, నిమ్మ భర్తీ చేస్తాయి. పెరుగు పులియబెట్టి నారింజ రసం కలిపి చర్మంపై అప్లై చేయాలి ఇది సన్ టాన్ తో పాటు పొడి చర్మాన్ని నివారిస్తుంది. చర్మం ప్రకాశవంతంగా ఉంటుంది. నిమ్మరసం తరచుగా చాలా మంది ఉపయోగిస్తారు. ఇది చర్మాన్ని రిఫ్రెష్ చేస్తుంది.

# శ్వాస ఉన్నంత వరకు చదువు చెప్తా...



**ప్రొ.శాంతమ్మ... ప్రపంచంలోనే పెద్ద వయసున్న ప్రొఫెసర్. దేశంలోనే 'డాక్టరేట్ ఆఫ్ సైన్స్' పట్టా అందుకున్న మొదటి మహిళామణి. భౌతిక, రసాయన శాస్త్రాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచినందుకు రాజా విక్రమ్ దేవ్ వర్మ స్మారక స్వర్ణ పతక విజేత. జీవిత సాఫల్యంతో పాటు లెక్కకు మిక్కిలిగా పురస్కారాలు అందుకున్నారు. తొంభై ఏండ్లు దాటినా అలుపెరుగక విద్యాబోధకురాలు. ఇటీవలె తెలుగు యూనివర్సిటీ హైదరాబాద్ నుండి ఆమె కోసం వారి ఇంటికే తరలి వెళ్ళింది. మాతృవందనంతో అభినందించి వచ్చింది. ఈ సందర్భంగా ఆమె గురించి మరిన్ని విశేషాలు మానవి పాఠకుల కోసం...**

కృష్ణాజిల్లాలోని మచిలీపట్నం శాంతమ్మ సొంతూరు. తండ్రి వంగల సీతారామయ్య, న్యాయవాదిగా పని చేసేవారు. అయితే ఆమె ఐదు నెలల పసికందుగా ఉన్నప్పుడే ఆయన మరణించారు. తర్వాత తల్లి పోషణలో పెరిగిన ఆమె చదువు రాజమండ్రి, మదనపల్లి, విశాఖలో సాగింది. శాంతమ్మ తమ జీవితభాగస్వామి, తెలుగు శాఖ పూర్వ ఆచార్యులు దివంగత సుబ్రహ్మణ్యశాస్త్రి ప్రస్తావన లేకుండా మాట ముందుకు సాగనివ్వలేరు. సంతానంలేని ఆ దంపతులకు విద్యార్థులే పిల్లలు.

### ఊతకర్ర సాయంతో...

వయసు శరీరానికే కానీ మనసుకు కాదంటారామె. నిత్యం రానూపోనూ సుమారు 150 కిలోమీటర్లు ప్రయాణిస్తూ పాఠాలు చెబుతున్నారు. వేకువజామున నాలుగు గంటలకు నిద్రలేచి పనులు చక్కపెట్టుకొని, విశాఖ నుంచి విజయనగరంలోని విశ్వవిద్యాలయంలో పాఠాలు చెప్పడానికి వెళతారు. 'శ్వాస ఉన్నంత వరకు చదువు చెప్పాలి. చదువు చెప్పగలిగేంత వరకూ జీవించాలి' అనే దృఢ సంకల్పంతో, ఊతకర్రల సాయంతో తిరుగుతూ పాఠాలు చెబుతూ అధ్యాపక వర్గానికే స్ఫూర్తి ప్రదాత ఆమె.

### బోధనంటే ప్రాణం

"జ్ఞానం పంచేకొద్దీ పెరుగుతుంది. ఒకరి నుంచి మరొకరికి విశ్వవ్యాప్త మవుతుంది. కొత్త ఆవిష్కరణలకు అవకాశం కలుగుతుంది. ఆఖరి శ్వాస వరకు చదువు చెప్పాలన్నదే నా సంకల్పం. ఇరవై ఏండ్ల కిందట రెండు మోకాళ్ల చిప్పలకు శస్త్రచికిత్స జరిగింది. వయసుతో వస్తున్న సమస్యలు నా మనోధైర్యాన్ని, స్థయిర్యాన్ని ఏమీ చేయలేకపోయాయి. వృత్తిని గౌరవించాలి. మన అనుభవాలు, జ్ఞానం భావితరానికి ఉపకరించగలగాలి. అందులోనే ఎనలేని సంతృప్తి దాగి ఉంటాయి. పనిలోనే విశ్రాంతి అనే భావన అలవరచుకుంటే ఆరోగ్య సమస్యలు దరిచేరవు" అంటారు ఆమె.

### స్వర్ణపతకాన్ని అందుకున్నారు

"శక్తి సామర్థ్యాలు అందరికీ ఉంటాయి. దానిని వినియోగించుకోవడంపై ఫలితాలు ఆధారపడి ఉంటాయి" అంటున్న శాంతమ్మ ఉమ్మడి మద్రాసు ప్రభుత్వ హయాంలో విశాఖ ఏవీఎన్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివారు. ఆంధ్ర విశ్వకళాపరిషత్‌లో స్నాతకోత్తర విద్య, 'మైక్రోవేవ్ స్పెక్ట్రోస్కోపి'కి సంబంధించి పీహెచ్‌డీతో సమానమైన డీఎస్సీ పరిశోధన పూర్తి చేశారు. అక్కడే 1956లో భౌతిక శాస్త్ర విభాగంలో ఉపన్యాసకురాలిగా చేరారు. భౌతిక, రసాయన శాస్త్రాలలో ప్రతిభకు రాజా విక్రమ్ దేవ్ వర్మ స్మారక స్వర్ణ పతకాన్ని అందుకున్నారు. రీడర్, ప్రొఫెసర్, ఇన్వెస్టిగేటర్ లాంటి బాధ్యతలు నిర్వహించారు. ఆమె పర్యవేక్షణలో 17 మంది



పీహెచ్‌డీ, నలుగురు ఎం.ఫిల్. పట్టాలు అందుకున్నారు. అనేక విశ్వ విద్యాలయాల డి.ఎస్సీ., పీహెచ్‌డీ సిద్ధాంత వ్యాసాలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు.

### లెక్కకు మించి పురస్కారాలు...

శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధన మండలి, యూజీసీ, శాస్త్ర సాంకేతిక విభాగం వంటి వివిధ కేంద్ర ప్రభుత్వ విభాగాలలో పరిశోధనలకు ఇన్‌చార్జిగా వ్యవహరించారు. 'అటామిక్ స్పెక్ట్రోస్కోపి మాలిక్యులర్ స్పెక్ట్రోస్కోపి'కి సంబంధించిన అంశాలపై చేసిన విశ్లేషణలకు ప్రఖ్యాత శాస్త్రవేత్తల విభాగంలో బంగారు పతకంతో పాటు అనేక పురస్కారాలు లభించాయి. వృత్తిలో భాగంగా అమెరికా, కెనడా, బ్రిటన్, స్పెయిన్, కొరియా, శ్రీలంక తదితర దేశాలలో అనేక సైన్స్ సదస్సులకు హాజరయ్యారు. బోర్డు ఆఫ్ స్టడీస్, ఏపీ తెలుగు అకాడమీ పాలకమండలి చైర్ పర్సన్‌గా కూడా వ్యవహరించారు.



### పరస్పర గౌరవంతో...

"భార్యాభర్తల మధ్య అవగాహన ఉన్నప్పుడే కుటుంబాలు, తద్వారా సమాజం చక్కగా సాగుతాయి. నాకు బోధనంటే చాలా ఇష్టం. నా భర్తకు తెలుగు సాహిత్యం అంటే అమితమైన ప్రేమ. పెద్దల అనుమతితో మేమిద్దరమే తిరుమలకు వెళ్లి పెండ్లి చేసుకున్నాం. కొండ దిగి వస్తుండగా 'బాగా చదువుకున్నావు. చాలా విషయాలు బాగా తెలిసిన దానివి. స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకో' అన్నారు. మా మధ్య అత్యాశలు, ఆత్మన్యూనత భావాలు లాంటివి లేవు. పరస్పర అభిప్రాయాలను గౌరవించుకున్నాం. ఆలుమగల బంధం పటిష్టతకు అదే మూలం అనుకుంటా. నా ఉన్నతిలో శాస్త్రి గారి పాత్రే ఎక్కువ. ఆయన ప్రోత్సాహంతోనే ప్రొఫెసర్‌గా అంతర్జాతీయ స్థాయికి ఎదగ గలిగాను. మా అమ్మ వనజాక్షమ్మ 104 ఏండ్లు జీవించి ఆరేండ్ల కిందట మరణించారు. అప్పటివరకు నన్ను కంటికి రెప్పలా చూసుకున్నారు.

### ఇల్లు విరాళంగా ఇచ్చేశారు

'ఒకసారి తీసుకున్న నిర్ణయాలను పునరాలోచించు కుంటూ బాధపడకూడదు' అన్న మాటలే ఆమెకు స్ఫూర్తి. దానినే నమ్మిన ఆమెకు ఆస్తిపాస్తులపై మమకారం లేదు. అందుకే దశాబ్దాల కిందట కష్టించి కట్టుకున్న ఇంటిని 'మానవసేవే మాధవసేవ' అన్నట్లు వివేకానంద మెడికల్ ట్రస్ట్‌కు విరాళంగా ఇచ్చిన గొప్ప వ్యక్తిత్వం ఆమెది.

### ఉద్యోగ విరమణ తర్వాత



1989లో పదవీ విరమణ తర్వాత కూడా ఆరేండ్లపాటు ఆంధ్ర విశ్వ కళా పరిషత్‌లోనే గౌరవ అధ్యాపకురాలిగా సేవలు అందించారు. ప్రస్తుతం తన దగ్గర విద్యాబుద్ధులు నేర్చిన ఆచార్య జీఎస్ఎన్ రాజు ఉపకులపతిగా వ్యవహరిస్తున్న విశ్వ విద్యాలయంలోనే విద్యాబోధన చేస్తున్నారామె. రోజుకు కనీసం ఆరు తరగతులు తీసుకుంటున్నారు. "విద్యార్థులే నా పిల్లలు, వారి భవిష్యత్ నాకు ముఖ్యం. అందుకే అవసరమైతే సెలవు రోజుల్లోనూ తరగతులు తీసుకుంటుంటాను" అంటున్నారు ఆమె.

---

## ప్రపంచానికి తెలంగాణ నీటి పాఠాలు

(మొదటిపేజి తరువాయి)

సురక్షిత తాగునీటిని అందిస్తున్న మిషన్ భగీరథ ప్రాజెక్టుల నిర్మాణం, వాటి ఫలితాలను అమెరికాలోని నెవడా రాష్ట్రంలోని హెండర్సన్ నగరంలో జరుగుతున్న అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్-వరల్డ్ ఎన్విరాన్‌మెంటల్ అండ్ వాటర్ రిసోర్సెస్ కాంగ్రెస్ సదస్సులో ప్రారంభోపన్యాసం చేసేందుకు ఆ సంస్థ ఆహ్వానం మేరకు మంత్రి కేటీఆర్ అమెరికాకు వెళ్లారు.

సాగునీటి రంగంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులు, ప్రభుత్వ ప్రణాళికల గురించి 2017లో అమెరికా శాక్రమెంటో వేదికగా జరిగిన ఏఎస్‌సీఈ సదస్సులో మంత్రి కేటీఆర్ వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భారీ సాగునీటి ప్రాజెక్టుల ప్రణాళికలు, అందరికి సురక్షిత తాగునీటినందించే మిషన్ భగీరథ లాంటి బహత్ పథకాల గురించి ఆ రోజు కేటీఆర్ వివరించినప్పుడు ఆశ్చర్యం వ్యక్తం చేసిన ఏఎస్‌సీఈ, ఆ తర్వాత 2022లో తెలంగాణలో పర్యటించింది. కాళేశ్వరం ప్రాజెక్టుని ప్రత్యేకంగా సందర్శించిన ఆ సంస్థ ప్రతినిధుల బందం, తెలంగాణ సాగునీటి రంగంలో కాళేశ్వరం ప్రాజెక్టు ఓ గేమ్ ఛేంజర్ అని ప్రశంసించిన విషయం తెలిసిందే. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును స్వల్ప కాలంలోనే పూర్తి చేయడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేసిన అమెరికన్ సివిల్ ఇంజనీర్స్ సొసైటీ ఆ విజయగాథను, తెలంగాణ ప్రభుత్వ ఘనతను అమెరికాలో వివరించేందుకు రావాలని ప్రత్యేకంగా మంత్రి కేటీఆర్‌కు ఆహ్వానం పంపించింది.

అమెరికాలోని అన్ని ప్రాంతాల నుంచి హాజరయ్యే సివిల్ ఇంజనీర్ల సమక్షంలో మంత్రి కేటీఆర్, సాగునీటి రంగంలో తెలంగాణ సాధించిన విజయాలను వివరించనున్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు, దాని ద్వారా అందుతున్న ఫలాలు, ఇతర ప్రణాళికలను ఒక ప్రజెంటేషన్ రూపంలో అందించనున్నారు. కాళేశ్వరంతోపాటు మిషన్ భగీరథ ద్వారా ప్రతీ ఇంటికి తాగునీటిని అందించిన విధానం, ఈ రెండు ప్రాజెక్టుల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో వచ్చిన సామాజిక ఆర్థిక ప్రగతిని మంత్రి కేటీఆర్ వివరించనున్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో సాగునీటి రంగంలో తెలంగాణ ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రపంచానికి వివరించే అవకాశం దక్కడం పట్ల కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఒకప్పుడు కరువు కాటకాలతో తల్లడిల్లిన తెలంగాణ, ఇవాళ పచ్చని పంటలతో కళకళలాడడానికి కేసీఆర్ ఈ నేలపై ఉన్న మమకారం, అపార జ్ఞానం, ముందుచూపే కారణమని కేటీఆర్ చెప్పారు. అమెరికా పర్యటనలో భాగంగా ఐదు రాష్ట్రాల్లోని వివిధ నగరాల్లో పలు కంపెనీలతో మంత్రి కేటీఆర్ సమావేశం కానున్నారు. ఈ నెల చివరి వారం వరకు కొనసాగే ఈ పర్యటనలో పలు అమెరికన్ కంపెనీలు తమ పెట్టుబడి ప్రకటనలను చేసే అవకాశం ఉన్నది.

## ఎన్నికల దారిలో...

(మొదటిపేజి తరువాయి)

ఆ పార్టీ ఇప్పటికే రోజుకో మీటింగ్ నిర్వహిస్తూ 'ఎలక్షన్ ఫీవర్'ను కొనసాగిస్తూ ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలోని యువతను ఆకర్షించటమే లక్ష్యంగా 'సీఎం కప్' పేరిట గ్రామ,మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఆటల పోటీలు నిర్వహణకు రంగం సిద్ధం చేశారు. పైకి చూడటానికి ఇది ప్రభుత్వ కార్యక్రమంగా ఉన్నప్పటికీ... అంతర్గతంగా రాజకీయ పరంగా 'ఎన్నికల కోణమే' కనిపిస్తోంది.

ఇక రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్... కర్నాటక అసెంబ్లీ ఫలితాలతో మాంచి జోష్‌లో ఉంది. అక్కడి ఫలితాలు ఇక్కడ కూడా ప్రభావం చూపుతాయంటూ చెబుతున్న ఆ పార్టీ నేతలు... అందుకనుగుణంగా తెలంగాణలో 'హస్తాన్ని' బలోపేతం చేస్తామంటూ చెప్పుకొస్తున్నారు. అందులో భాగంగా వివిధ జిల్లాల్లో పదవులు లేక అసంతృప్తితో ఉన్న బీఆర్ఎస్ నేతలు, అసమ్మతివాదులు, బహిష్కరణకు గురైన వారిపై ప్రధానంగా దృష్టి సారించారు. ఇటీవల వార్తల్లో ఎక్కువగా నానుతున్న ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటిని తమ వైపు లాక్కునేందుకు పీసీసీ చీఫ్ రేవంత్ చేసిన ప్రయత్నాలు ఫలించినట్టు తెలిసింది. ఆయన జూన్‌లో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్టు వినికిడి. పొంగులేటి హస్తం పార్టీలో చేరితే ఆయన వెంటే... ఉమ్మడి పాలమూరు సీనియర్ నేత జూపల్లి కృష్ణారావు కూడా కాంగ్రెస్‌లో చేరతారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు ఏప్రిల్‌లో రేవంత్ నిర్వహించిన 'హాత్ సే హాత్ జోడో...' యాత్ర, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క 'లాంగ్ మార్చ్' పేరిట కొనసాగిస్తున్న పాదయాత్ర కూడా రానున్న ఎన్నికల సన్నద్ధతలో భాగమే.

ఇక రాష్ట్రంలో అధికారంలోకి రాలేకపోయినా ఈసారి ఎక్కువ సీట్లు గెలిచేందుకు తహతహలాడుతున్న కమలం పార్టీ... అందులో భాగంగా మత సంబంధిత యాత్రలకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ నేతృత్వంలో పలు దఫాలుగా ప్రజా సంగ్రామ యాత్రలను నిర్వహించారు. మరో దఫా కూడా ఆ యాత్రను చేపట్టేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోంది. తాజాగా ఆదివారం కరీంనగర్‌లో 'హిందూ ఏక్తా యాత్ర'కు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మను ఆహ్వానించి హడావుడి చేశారు. వచ్చే ఎన్నికల దాకా ఇదే రకంగా పలు రకాల యాత్రలను నిర్వహించాలన్నది ఆ పార్టీ వ్యూహంగా కనబడుతున్నది. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలతోపాటు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షుడిగా ఉన్న బీఎస్పీ, వైఎస్ షర్మిల నేతృత్వంలోని వైఎస్సార్ టీపీ, విశారదన్ మహారాజ్ ప్రకటించిన ధర్మ సమాజ్ పార్టీ తమ తమ స్థాయిల్లో యాత్రలు, సభలు, సమావేశాలు నిర్వహించటం ద్వారా ఎన్నికలకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి.

## ధాన్యం కొనండి

(మొదటిపేజి తరువాయి)

పడిపోతుందని పేర్కొన్నారు. అందువల్ల మిల్లర్లు విధిగా తేమ కలుపుతారని తెలిపారు. తద్వారా ఉప్పుడు బియ్యం క్వింటాలుకు 68 కిలోల దిగుబడి వస్తుందని వివరించారు. ఇది మిల్లర్లకు అదనపు లాభం అయినప్పటికీ రైతుల చెల్లింపుల్లో కోత విధించడంపై మార్కెట్లలో పెద్దఎత్తున నిరసనలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. రాస్తారోకోలు, ధర్నాలు జరుగుతున్నాయని తెలిపారు. అయినా మోసాలకు పాల్పడిన వారిపై చర్యల్లేవని పేర్కొన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి విజిలెన్స్ సెల్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి మార్కెట్‌లో క్వాలిటీ ఇన్‌స్పెక్టర్‌ను నియమించి ధాన్యం నాణ్యతా ప్రమాణాలను గుర్తించాలని కోరారు. రైతులకు జరుగుతున్న నష్టాలను అరికట్టేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## అక్రమ బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు

- బెంగాల్‌లో ఐదుగురి మృతి, ఏడుగురికి తీవ్రగాయాలు

**కోల్‌కతా :** పశ్చిమ బెంగాల్‌లోని ఒక అక్రమ బాణా సంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించి ఐదుగురు మృతి చెందగా, మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. తూర్పు మిద్నపూర్ జిల్లాలోని ఎగ్రా వద్ద మంగళవారం ఈ దారుణం జరిగింది. ఈ పేలుడు చాలా తీవ్రంగా ఉందని, బాణా సంచా తయారీ కేంద్రం నిర్వహిస్తున్న నివాస భవనం పూర్తిగా కూలిపోయిందని పోలీసులు తెలిపారు. రాష్ట్ర పర్యావరణ మంత్రి మానస్ రంజన్ భునియా ఈ ప్రమాదాన్ని ధృవీకరించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. బాధితుల్ని ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అలాగే, ప్రజలు తమ ప్రాంతాల్లో ఉన్న అక్రమ బాణా సంచా తయారీ కేంద్రాలు గురించి ప్రభుత్వానికి సమాచారం ఇవ్వాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. అటువంటి కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. ప్రమాద కారణాలపై దర్యాప్తు కొనసాగుతుందని మంత్రి తెలిపారు.

## ప్రతిపక్షాల్లో నయా జోష్!

(మొదటిపేజి తరువాయి)

వారు ఎక్కడా కన్పించడం లేదు. బీహార్, పశ్చిమ బెంగాల్, ఒడిసా, జార్ఖండ్ రాష్ట్రాలలో అధికారంలో లేరు. దుష్ట పన్నాగాలు పన్ని మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో అధికారాన్ని అనుభవిస్తున్నారు' అని బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ విమర్శించారు.

ప్రతిపక్ష నేతలతో నితీష్ తొలి విడత చర్చలు జరిపిన తర్వాత మహా కూటమి ఒక రూపం తీసుకుంటుందని బీహార్‌లోని మహా ఘట్‌బంధన్ వర్గాలు తెలిపాయి. ప్రతిపక్షాలను ఏకం చేసే సామర్థ్యం బీహార్‌కు ఉన్నదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యానించిన నేపథ్యంలో ఆమె ఎప్పుడు అందుబాటులో ఉంటారో తెలుసుకుంటామని, అదే విధంగా కాంగ్రెస్, ఇతర పార్టీలకు చెందిన ముఖ్య నేతల అంగీకారం తీసుకొని ప్రతిపక్షాల సమావేశ తేదీని ఖరారు చేస్తామని నితీష్ సన్నిహిత వర్గాలు చెప్పాయి. సమావేశం వచ్చే నెలలో జరగవచ్చునని ఆ వర్గాలు తెలిపాయి.

## 28న కొత్త పార్లమెంట్ ప్రారంభం...!

(మొదటిపేజి తరువాయి)

ప్రవేశ ద్వారాలు ఉన్నాయి. జ్ఞాన్ ద్వార్, శక్తి ద్వార్, కర్మ ద్వార్, ఎంపీలు, వీఐపీలు, సందర్శకుల కోసం ప్రత్యేక ప్రవేశాలు ఉన్నాయని అధికారులు తెలిపారు.

**నూతన పార్లమెంట్ భవనం విశేషాలు**

టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ పార్లమెంటు నూతన భవనాన్ని నాలుగు అంతస్తులతో నిర్మిస్తున్నారు. దీనికి హెచ్‌సీపీ డిజైన్, ప్లానింగ్ అండ్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ రూపకల్పన చేసింది. నూతన పార్లమెంట్ భవన నిర్మాణం కోసం రూ.971 కోట్లు ఖర్చుగా అంచనా వేశారు. ఈ భవనానికి ఆరు ప్రవేశ మార్గాలు ఉంటాయి. 1. రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, 2. లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ చైర్మెన్ ఎంపీలు, 3. సాధారణ ప్రవేశ మార్గం, 4. ఎంపిల కోసం మరొక ప్రవేశ మార్గం, 5, 6 ప్రజల ప్రవేశ మార్గాలుగా నిర్ణయించారు. దీని మొత్తం వైశాల్యం 3,015 చదరపు మీటర్లు. రాజ్యసభ చాంబర్లో 384 సీట్లు ఉంటాయి. దీని వైశాల్యం 3,220 చదరపు మీటర్లు. భూకంపాలను తట్టుకునే విధంగా ఈ నూతన భవనాన్ని నిర్మిస్తున్నారు.

**9,500 కిలోల జాతీయ చిహ్నం**

9,500 కిలోల బరువు, 6.5 మీటర్ల ఎత్తు గల జాతీయ చిహ్నాన్ని కాంస్యంతో తయారు చేశారు. ఇది న్యూ పార్లమెంట్ భవనం సెంట్రల్ ఫోయర్ పైభాగంలో ఏర్పాటుచేశారు.

## మోడీ మళ్లీ గెలిస్తే వినాశనమే

(మొదటిపేజి తరువాయి)

పేర్కొన్నారు. 2024లో మోడీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే..కేవలం దేశ ఆర్థిక వ్యవస్థకే కాకుండా.. యావత్తు దేశానికే విపత్తు అని పరకాల ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల మధ్య విభజనతో లాభం పొందాలని మోడీ ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. తన పోరాటం హిందువులు-ముస్లింల మధ్య కాదని, పేదరికం, నిరుద్యోగానికి వ్యతిరేకంగా హిందువులు, ముస్లింలు కలిసి చేసే పోరాటమని ప్రభాకర్ తెలిపారు. బీజేపీ, మోడీలు హిందుత్వం కోసం పాకులాడుతుంటే వారిని ప్రతిఘటించాల్సిన అవసరం ఉందని ప్రభాకర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వాల లక్ష్యం విభజనలను తొలగించడం, సామరస్యాన్ని పెంపొందించడంగా ఉండాలని చెప్పారు. అలాగే మోడీ పాలన దేశ ఆర్థిక వ్యవస్థను తప్పుగా నిర్వహిస్తుందని విమర్శించారు. పెద్ద నోట్ల రద్దు విషయంలో మోడీ ప్రభుత్వాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. అర్థిక శాస్త్రంలో ప్రాథమిక శిక్షణ పొందిన ఏ ఆర్థిక వేత్తయినా.. ఇంత పెద్ద స్థాయిలో, ఇంత తక్కువ నోటీసు సమయ వ్యవధిలో పెద్ద నోట్ల రద్దుకు సిఫార్సు చేసి ఉండరని ప్రభాకర్ విమర్శించారు. నోట్ల రద్దు పెద్ద తప్పిదమని, తదనంతరం తీసుకున్న తప్పుడు విధానాలు ఈ తప్పిదాన్ని మరింతగా పెంచి సంక్షోభాన్ని, మరింత తీవ్రతరం చేశాయని ప్రభాకర్ విమర్శించారు. యాపిల్ షోరూమ్‌లు లేదా ఫాక్స్‌కాన్ ఉత్పత్తి చేసే ఫోన్‌లు నిజమైన ఆర్థిక పురోగతికి సూచికలు కావని తెలిపారు. ఈ ఏడాది ప్రారంభంలో విడుదల చేసిన ఆక్స్‌ఫామ్ నివేదికలో భారత్‌లో పెరుగుతున్న అసమానతలు, సంపద కేంద్రీకరణను ఎత్తి చూపిన విషయాన్ని గుర్తు చేశారు. మోడీ పాలనలో ఈ ప్రక్రియ వేగవంతమైందని, అధిక సంఖ్యలో భారతీయులు పేదలుగా మారారని ప్రభాకర్ తెలిపారు.

## భారత్‌లో మత హింస పెరుగుతోంది

(మొదటిపేజి తరువాయి)

ఒక నివేదిక విడుదల చేసింది. ప్రధాని నరేంద్ర మోడీ వచ్చే నెల 22న అమెరికాలో పర్యటిస్తున్న నేపథ్యంలో విడుదలైన ఈ నివేదిక ప్రాధాన్యతను సంతరించుకుంది. నివేదికలో ప్రస్తావించిన విషయాలు తనను నిరాశకు గురి చేశాయని అమెరికా విదేశాంగ శాఖ అధికారి ఒకరు తెలిపారు.

భారత్‌లో మానవ హక్కుల పరిస్థితిని నిరంతరం పరిశీలిస్తున్నామని, అక్కడ పెద్ద ఎత్తున మైనారిటీలను హతమారుస్తున్నారని, ఇది తీవ్ర ఆందోళన కలిగించే విషయమని ఆ అధికారి చెప్పారు. మైనారిటీలపై మూకుమ్మడి హత్యాకాండ జరుగుతున్న 162 దేశాలలో భారత్ ఎనిమిదో స్థానంలో ఉందని ఆయన వివరించారు. ముస్లింలను ఊచకోత కోయాలని, హింసించాలని బాహాటంగానే పిలుపు ఇస్తున్నారని, తద్వారా హింసను ప్రేరేపిస్తున్నారని అమెరికా విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రార్థనా స్థలాలపై దాడులు, నివాసాల కూల్చివేత వంటి ఘటనలను ప్రస్తావించింది. మైనారిటీలపై దాడులు చేసిన దుండగులను కాపాడుతున్నారని, కొన్ని



సందర్భాలలో క్షమాభిక్ష ప్రసాదిస్తున్నారని తెలిపింది.

2002లో బిల్కిస్ బానోపై జరిగిన లైంగిక దాడి కేసులో యావజ్జీవ శిక్ష పడిన 11 మంది ముద్దాయిలు పెట్టుకున్న క్షమాభిక్ష దరఖాస్తును గుజరాత్ ప్రభుత్వం గత ఆగస్టు 15న ఆమోదించింది. జైలులో వారి ప్రవర్తన బాగా ఉందన్న కుంటిసాకు చూపి వారిని విడుదల చేశారు. ఇదే విషయాన్ని గుజరాత్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. లైంగిక దాడి చేసిన వారిలో ఒకరు పెరోల్‌పై బయటికి వచ్చి ప్రతీకార దాడికి పాల్పడ్డాడంటూ అతనిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదైంది. ఈ ఘటనను అమెరికా విదేశాంగ శాఖ తన నివేదికలో ప్రస్తావించింది.

మతపరమైన వస్త్రధారణపై ఆంక్షలు విధించడాన్ని కూడా నివేదిక ఎత్తిచూపింది. కర్నాటకలోని బీజేపీ ప్రభుత్వం గత సంవత్సరం ఫిబ్రవరి ఐదున హిజాబ్ ధారణపై నిషేధం విధించడాన్ని కూడా నివేదిక ప్రస్తావించింది. హిజాబ్‌ను ధరించడం సమానత్వం, సమగ్రతలకు భంగకరమని ప్రభుత్వం వాదించింది. హిజాబ్ ధరించి విద్యా సంస్థలకు హాజరైన విద్యార్థులకు అనుమతి నిరాకరించారు. బీజేపీ మాజీ సభ్యులు నుపుర్ శర్మ, నవీన్ జిందాల్ టీవీలో మహమ్మద్ ప్రవక్తపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసిన తర్వాత భారత్‌లోని పలు ప్రాంతాలలో చోటుచేసుకున్న హింసాత్మక నిరసన ప్రదర్శనలను కూడా నివేదికలో వివరించారు. బీజేపీ సభ్యుల వ్యాఖ్యలను ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రెస్, ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోపరేషన్, ప్రభుత్వ అధికారులు ఖండించిన తర్వాత వారిని బీజేపీ బహిష్కరించింది.

చట్టాన్ని అమలు చేసే ప్రభుత్వ అధికారులే గత సంవత్సరం పలు రాష్ట్రాలలో మైనారిటీలపై హింసకు పాల్పడ్డారని నివేదిక తెలిపింది. గత అక్టోబరులో జరిగిన పండుగ సందర్భంగా హిందూ భక్తులను గాయపరిచారని ఆరోపిస్తూ సివిల్ దుస్తులు ధరించిన గుజరాత్ పోలీసులు నలుగురు ముస్లింలను కొరడాలతో కొట్టారని పేర్కొంది. భారత్‌లో నెలకొన్న పరిస్థితిపై మానవ హక్కుల సంస్థలు సహా అంతర్జాతీయ సమాజం దృష్టి సారించిందని చెప్పింది.

'భారత్‌లో పరిస్థితిపై మేము మా సహచరులతో నేరుగా మాట్లాడాము. హింసను ఖండించాలని, హింసకు బాధ్యులైన దుండగులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. క్షేత్రస్థాయిలో పని చేస్తున్న పౌర సమాజ సహచరులతో కలిసి పని చేస్తున్నాము. హింసకు సంబంధించి ఆధారాలు సేకరిస్తున్న పాత్రికేయులతో కూడా మాట్లాడుతున్నాం' అని విదేశాంగ శాఖ అధికారి చెప్పారు. 2021లో కూడా భారత్‌లో మైనారిటీలపై జరుగుతున్న హింసపై అమెరికా విదేశాంగ శాఖనివేదిక విడుదల చేయటం గమనార్హం.

# కర్నాటక జోష్ కొనసాగేనా?

## ప్రాభవం కోల్పోతున్న బీజేపీ

- కాంగ్రెస్‌ను వేధిస్తున్న అంతర్గత కుమ్ములాటలు

**న్యూఢిల్లీ :** కర్నాటక ఎన్నికల కురుక్షేత్ర సంగ్రామం ముగిసింది. కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. అయితే లోక్‌సభ ఎన్నికలకు ముందు మరో ఐదు రాష్ట్రాలలో... మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్, రాజస్థాన్, తెలంగాణ, మిజోరంలలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి. ఢిల్లీ పీఠం చేరేందుకు ఈ రాష్ట్రాలు అటు బీజేపీకి, ఇటు కాంగ్రెస్‌కు అగ్నిపరీక్షగా నిలిచాయి. త్రిపుర, మేఘాలయ, నాగాలండ్, కర్నాటక రాష్ట్రాలలో ఇప్పటికే ఎన్నికలు ముగిశాయి. మిజోరంలో డిసెంబర్ 17న, ఛత్తీస్‌ఘర్‌లో వచ్చే సంవత్సరం జనవరి 3న, మధ్యప్రదేశ్‌లో జనవరి 6న ఆయా శాసనసభల కాలపరిమితి ముగుస్తుంది. రాజస్థాన్ శాసనసభ కాలపరిమితి జనవరి 14న, తెలంగాణ శాసనసభ కాలపరిమితి జనవరి 16న ముగియనుంది. ఈ రాష్ట్రాలలో జరిగే ఎన్నికలకు ఇంకా షెడ్యూల్ విడుదల కానప్పటికీ అన్ని రాష్ట్రాలలోనూ నవంబర్-డిసెంబర్ మధ్య కాలంలోనే పోలింగ్ జరుగుతుందని అంచనా. నరేంద్ర మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వాన్ని మట్టి కరిపించి, లోక్‌సభ ఎన్నికలలో సత్తా చాటాలని తహతహలాడుతున్న కాంగ్రెస్ పార్టీకి కర్నాటక ఫలితాలు కొత్త జోష్‌నిచ్చాయి. అయితే ఆయా రాష్ట్రాల్లో నెలకొన్న కొన్ని అంతర్గత కుమ్ములాటలు ఆ పార్టీని కలవరపెడుతున్నాయి. వీటిని అధిగమించి పార్టీ విజయ తీరాలకు చేరుతుందా? బీజేపీ పతనం ప్రారంభమైందా? అనేవి ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నలు.

మధ్యప్రదేశ్‌లో అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్ మధ్య నువ్వా నేనా అనే రీతిలో పోరు జరిగే అవకాశం ఉంది. ఆ రాష్ట్ర శాసనసభలో 230 స్థానాలు ఉన్నాయి. కమల్‌నాథ్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పతనమైన నాలుగు సంవత్సరాల తర్వాత అక్కడ ఎన్నికలు జరుగుతున్నాయి. గత ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటికీ బీజేపీ ఫిరాయింపు రాజకీయాలతో ఆ పతనమైంది. శివరాజ్‌సింగ్ చౌహాన్ నాయకత్వాన బీజేపీ ప్రభుత్వం ఏర్పడింది.




రెండు వందల స్థానాలున్న రాజస్థాన్‌లో అశోక్ గెహ్లాట్ నేతృత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థిరంగానే కొనసాగుతోంది. అయితే ముఖ్యమంత్రి గెహ్లాట్, మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలెట్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. అంతర్గత కుమ్ములాటలు పార్టీ అధినాయకత్వాన్ని కలవరపెడుతున్నాయి. ఎప్పటికప్పుడు ఇద్దరు నేతల మధ్య సయోధ్య కుదురుస్తూ ప్రభుత్వాన్ని నెట్టుకొస్తున్నారు. గెహ్లాట్ ముఖ్యమంత్రి అయినప్పటి నుండి పైలెట్‌తో విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. మధ్యప్రదేశ్‌లో మాదిరిగానే రాజస్థాన్‌లో కూడా బీజేపీ, కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోరు సాగే అవకాశం ఉంది.

ఛత్తీస్‌ఘర్‌లో కూడా కాంగ్రెస్‌ను వర్గ పోరు కలవరపెడుతూనే ఉంది. 2018 ఎన్నికలలో భూపేష్ భాగల్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగా ఆయనకు, ఆరోగ్య మంత్రి టీఎస్ సింగ్ దేవ్‌కు మధ్య ఏ మాత్రం పొసగడం లేదు. 90 స్థానాలున్న శాసనసభలో కాంగ్రెస్ 68 సీట్లతో తిరుగులేని ఆధిపత్యం కనబరచినా ఈ అనైక్యత చీకాకు తెప్పిస్తున్నది. బీజేపీ విషయానికి వస్తే సుదీర్ఘ కాలం పాటు రాష్ట్రానికి నేతృత్వం వహించిన రమణ్ సింగ్ పైనే ఆ పార్టీ ఆధారపడుతోంది. ఎన్నికలకు ముందు సీనియర్ గిరిజన నేత నంద్‌కుమార్ శాయ్ పార్టీకి గుడ్‌బై చెప్పడం ఆ పార్టీకి గట్టి ఎదురు దెబ్బగా భావించవచ్చు.

ఇక తెలంగాణలో అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్‌ల మధ్యే ప్రధాన పోటీ. బీజేపీ ఆశలను కర్నాటక ఫలితాలు నీరుగార్చాయి. 2024 లోక్‌సభ ఎన్నికలలో దేశవ్యాప్తంగా విస్తరించి, జాతీయ రాజకీయాలలో కీలక పాత్ర పోషించేందుకు టీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై సమరశంఖం పూరించిన టీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికే పలువురు జాతీయ ప్రతిపక్ష నేతలతో సమాలోచనలు జరిపారు.

ఇక మిజోరంలో అధికారంలో ఉన్న మిజో నేషనల్ ఫ్రంట్ (ఎంఎన్ఎఫ్) కేంద్రంలో ఎన్డీఏలోనూ, రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్ఈడీఏలోనూ భాగస్వామిగా కొనసాగుతోంది. రాష్ట్రంలో మరోసారి అధికారాన్ని కైవసం చేసుకోవాలని ఆ పార్టీ ఉవ్విళ్లూరుతోంది. 2018 అసెంబ్లీ ఎన్నికలలో ఎంఎన్ఎఫ్ 26 స్థానాలు (మొత్తం స్థానాలు 40) గెలుచుకొని అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్‌కు కేవలం ఐదు సీట్లు మాత్రమే దక్కాయి. రాష్ట్రంలో బీజేపీ మొదటిసారిగా ఖాతా తెరిచింది. కాగా, నిన్న హిమాచల్‌ప్రదేశ్‌లో నేడు కర్నాటకలో తగిలిన ఎదురుదెబ్బలు, తీవ్రమైన ప్రజావ్యతిరేకత, పెరుగుతున్న ప్రతిపక్షాల ఐక్యత, వికటిస్తున్న హిందూత్వ బీజేపీ ప్రాభవానికి సవాలుగా మారాయి.

# ఎయిర్‌పోర్ట్ మెట్రో నిర్మాణంలో మరో కీలక అడుగు

## గ్లోబల్ టెండర్లకు ఆహ్వానం.. నేటి నుంచి బిడ్డింగ్ పత్రాల జారీ

- ప్రాజెక్టుకు రూ.5,688 కోట్లు.. బిడ్డింగ్‌కు చివరి తేదీ జులై 5
- హెచ్ఏఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

**నవతెలంగాణ- సిటీబ్యూరో**

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎయిర్‌పోర్ట్ మెట్రో ప్రాజెక్టులో మరో ముందడుగు పడింది. 31 కి.మీ మీటర్ల పొడవైన ఎయిర్‌పోర్టు మెట్రో ప్రాజెక్టుకు ఈపీసీ కాంట్రాక్టర్ ఎంపిక కోసం(ఇంజినీరింగ్, సేకరణ, నిర్మాణం) గ్లోబల్ టెండర్లను ఆహ్వానించినట్టు హెచ్ఏఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన బిడ్డింగ్ పత్రాలను నేటి నుంచి జారీ చేయనున్నామని, చివరి తేదీ జులై 5గా నిర్ణయించినట్టు తెలిపారు. ఈ కాంట్రాక్టు విలువ రూ.5,688 కోట్లుగా నిర్ధారించారు. టెండర్ విలువ ప్రాజెక్టు వ్యయం కంటే తక్కువగా ఉండటంపై ఆయన స్పష్టతనిచ్చారు. ఈ ప్రాజెక్టు విలువ మొత్తం రూ.6,250 కోట్లు కాగా.. ఇందులో రూ.5,688 కోట్లు మెట్రో ఎక్స్‌ప్రెస్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం వినియోగించగా.. మిగిలిన రూ.562 కోట్లు భూగర్భ సామర్థ్య పరీక్షలు, పెగ్ మార్కింగ్ తదితర పనుల కోసం ఖర్చు చేయనున్నట్టు ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.



ఎంపికైన కాంట్రాక్టర్ మెట్రో రైలు వ్యవస్థకు అవసరమైన ఎలివేటెడ్ వయాడక్ట్, భూగర్భ పనులు, స్టేషన్లు, ట్రాక్ పనులు, ఎలక్ట్రికల్, మెకానికల్ పనులు, సరఫరా, రోలింగ్ స్టాక్(రైలు బోగీలు), ఎలక్ట్రిక్ ట్రాక్షన్, విద్యుత్ సరఫరా, సిగ్నలింగ్, టెలీకమ్యూనికేషన్స్, రైలు నియంత్రణ వ్యవస్థలు, ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్(ఏఎఫ్‌సీ) గేట్లు మొదలైనవి పూర్తిచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

**ముమ్మరంగా కొనసాగుతున్న పనులు**

ఎయిర్‌పోర్ట్ మెట్రో ప్రాజెక్టుకు సంబంధించిన సర్వే, పెగ్ మార్కింగ్, అలైన్‌మెంట్ ఫిక్సేషన్ వంటి ప్రాథమిక పనులన్నీ పూర్తయ్యాయని, భూసామర్థ్య పరీక్షల పనులు ముమ్మరంగా కొనసాగుతున్నట్టు ఎన్వీఎస్ రెడ్డి చెప్పారు. ఎయిర్‌పోర్ట్ మెట్రో కోసం చేపట్టిన కొత్త సర్వే ప్రకారం రాయదుర్గం మెట్రో స్టేషన్-ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ స్టేషన్‌ల నడుమ మొత్తం దూరం 31 కి.మీలు కాగా.. ఇందులో ఆకాశమార్గం(పిల్లర్లపై ఎలివేటెడ్) 29.3 కి.మీ ఉండగా, అండర్ గ్రౌండ్‌లో 1.7కి.మీ పొడవున పనులు జరుగుతాయని చెప్పారు. కాగా, విమానాశ్రయ టెర్మినల్‌కు ఆనుకొని ఒక భూగర్భ మెట్రో స్టేషన్‌తో కలిపి మొత్తం 9 స్టేషన్లు ఉంటాయని, విమానాశ్రయ మెట్రో కారిడార్‌కు సమీపంలో వాణిజ్య, బహుళంతస్తుల భవనాల నిర్మాణం పెద్దఎత్తున జరుగుతుందని వివరించారు.

**మరో నాలుగు అదనపు స్టేషన్లు..**

అన్ని తరగతుల వారు ఎయిర్‌పోర్ట్ మెట్రో లైన్ ద్వారా నగరంలో వారివారి కార్యాలయాలను చేరుకొనేందుకు వీలుగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అవసరమైతే భవిష్యత్తులో మరో నాలుగు అదనపు స్టేషన్ల నిర్మాణానికీ తగిన ప్రణాళికలు సిద్ధం చేసినట్టు చెప్పారు. టెండర్ పత్రాలన్నింటినీ తెలంగాణ ప్రభుత్వ ఇ-పోర్టల్ హ్ట్‌జూం://వఱఅవతీ.వత్రీఖఅస్త్రుఅఖ.స్త్రశీఙ.ఱఅ అప్‌లోడ్ చేస్తారు. ఇక ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అవసరమైన ఈపీసీ టెండర్ డాక్యుమెంట్లను తయారు చేసేందుకు జనరల్ ఇంజినీరింగ్ కన్సల్టెంట్‌గా సిస్ట్రా, రైట్స్ డీబీ ఇంజినీరింగ్ సంస్థల కన్సార్టియంను ఎంపిక చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో నిర్మాణంలో పలు విభాగాల్లో నిష్ణాతులైన 18మంది ఇంజినీరింగ్ నిపుణులు, క్షేత్రస్థాయిలో మరో 70మంది సీనియర్ ఇంజినీర్లు తదితర సిబ్బందిని కన్సార్టియం సమకూర్చుతుందని, ఈ ఇంజినీరింగ్ కన్సల్టెన్సీ వెంటనే తన పనిని ప్రారంభిస్తుందని ఎన్వీఎస్ రెడ్డి గతంలో ప్రకటించారు.

## బీజేపీ ఎంపీ బ్రిజేష్ భూషణ్‌ను కఠినంగా శిక్షించాలి

- ప్రజా సంఘాల డిమాండ్
- ఈనె 18న దేశ వ్యాపితంగా పోరాట దినాన్ని జయప్రదం చేయాలని పిలుపు

**నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్**

మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన రెజ్లర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యుఎఫ్ఐ) అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, సహాయ కార్యదర్శి మూడ్‌శోభన్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్ రాములు, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్వీ.రమ, రాష్ట్ర కమిటీ సభ్యులు యాటల సోమన్న, ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.నాగరాజు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద రెజ్లర్లు నిరసన తెలుపుతున్నారని, కేంద్ర ప్రభుత్వం కూడా భూషణ్‌పై చర్యలు తీసుకోకపోవడంతో మూడు మాసాల తరువాత ఆందోళన చేస్తున్నారని గుర్తుచేశారు. అంతర్జాతీయంగా పతకాలు సాధించి దేశానికి గౌరవాన్ని, ప్రతిష్టను తెచ్చిపెడుతున్న ఒలింపిక్ పతక విజేతలతో సహా మన అగ్రశ్రేణి క్రీడాకారులు కూడా న్యాయం చేయాలని ఆందోళన చేపట్టారని తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇంతవరకు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లయోధుల ఆరోపణలపై విచారణ జరిపిన పర్యవేక్షక కమిటీ ఫలితాలను బహిర్గతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డబ్ల్యుఎఫ్ఐ చీఫ్‌తో పాటు డబ్ల్యుఎఫ్ఐలో పనిచేస్తున్న మరికొందరు కోచ్‌లు తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ప్రముఖ మహిళా రెజ్లర్లు చేసిన ఫిర్యాదు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నదని, కేంద్ర ప్రభుత్వం ఒకవైపు 'బేటీ బచావో బేటీ పడావో' అంటూ సంబరాలు చేసుకుంటూనే, మరోవైపు ఈ దారుణమైన నేరంలో నిందితుడైన బీజేపీ ఎంపీని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. దోషులను శిక్షించే వరకు తాము వెనక్కి తగ్గబోమని అగ్రశ్రేణి రెజ్లర్లు అంటున్నారని, నిందితులపై పోక్సో చట్టంతో పాటు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వేధింపులు ఆరోపణలపై న్యాయమైన విచారణ చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్ అథ్లెట్లు వారి కలలను సాకారం చేసుకోవడానికి ఇలాంటి ఘటనలు కారణం కాకూడదని నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో ప్రజలందరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## 20న ఎన్టీఆర్ శత జయంతి సభ

- ఏర్పాట్లను పరిశీలించిన టీటీడీపీ
- అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, టీడీ జనార్దన్

**నవతెలంగాణ - హైదరాబాద్**

ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవ సభ ఈనెల 20న హైదరాబాద్ కూకట్‌పల్లి కైతలాపూర్ గ్రౌండ్‌లో జరగనుంది. ఈసందర్భంగా సావనీర్, వెబ్‌సైట్ ఆవిష్కరణ చేపడతారు. సభాఏర్పాట్లను మంగళవారం పార్టీ నాయకులతో కలిసి తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పరిశీలించారు. సభా వేదిక నిర్మాణం,సభా నిర్వహణ కమిటీల ఏర్పాటు, జన సమీకరణ, తదితర కార్యక్రమాలపై పార్టీ నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీ చైర్మెన్ టి డి జనార్దన్‌రావు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, నందమూరి రామకష్ణ, జాతీయ అధికార ప్రతిని



ధి టి. జ్యోత్స్న, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపతి సతీష్, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పి.అశోక్, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు గోపీ, ఐటీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు హరికష్ణ, టీడీపీ మీడియా వ్యవహారాల కో ఆర్డినేటర్ బియ్యని సురేష్,మీడియా కమిటి చైర్మెన్ ప్రకాష్‌రెడ్డి,చేవెళ్ల, మల్కాజిగిరి పార్లమెంటు పరిశీలకులు సుబాష్ యాదవ్, అశోక్ కుమార్ గౌడ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సాయి తులసి మున్సిపల్ డివిజన్ల నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లిమెంటరీ ఫీజు గడువు 19 వరకు పొడిగింపు

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లింపునకు గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఫీజు చెల్లింపు గడువును ఈనెల 19వ తేదీ వరకు చెల్లించేందుకు గడువును పొడిగించామని తెలిపారు. ఫీజు చెల్లించని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. జూనియర్ కాలేజీల ప్రిన్సిపాళ్లు ఈనెల 19వ తేదీ వరకు ఫీజు తీసుకోవాలని ఆదేశించారు.

**రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ గడువు 17 వరకు పెంపు**

ఇంటర్ విద్యార్థుల రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కోసం దరఖాస్తు గడువును ఈనెల 17వ తేదీ వరకు పెంచామని నవీన్ మిట్టల్ తెలిపారు. విద్యార్థుల నుంచి విజ్ఞప్తుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# ఫీజుల మోత..తల్లిదండ్రులకు వాత

(మొదటిపేజీ తరువాయి)

వసూలు చేస్తాయి. వాటికి ప్రభుత్వ ఆమోదం కూడా అవసరం లేదు. ఆ కాలేజీలు నిర్ణయించిన ఫీజులే విద్యార్థులు కట్టాల్సి ఉంటుంది.ఆ ఫీజులకు ఎలాంటి హేతుబద్ధత లేకపోవడం గమనార్హం. ఏటా వేల కోట్ల రూపాయల విద్యావ్యాపారం యథేచ్ఛగా సాగుతున్నది. గతేడాది ఉన్న ఫీజుల కంటే ప్రస్తుత ఏడాది 20 శాతం నుంచి 40 శాతం వరకు ఫీజులను పెంచుతున్నాయి. ఏసీ తరగతి గదులు, ఐఐటీ-జేఈఈ, నీట్ వంటి కోచింగ్ పేర్లతో మరింత దోపిడీకి పాల్పడుతున్నాయి. ఐపీఎల్ సెమి రెసిడెన్షియల్, ఐపీఎల్ నాన్ ఏసీ, ఎన్‌పీఎల్ ఏసీ, నాన్ ఏసీ, ఎయిమ్స్ సూపర్ 60 సెమి రెసిడెన్షియల్, నీట్ ఎంపీఎల్ ఏసీ ఇలా వివిధ రకాల పేర్లతో విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నాయి. వాటికి ఒక్కో దానికి ఒక్కో ఫీజును వసూలు చేస్తున్నాయి.

ఏ పేరు పెట్టినా, వాటిలో చేరిన ఒక్కో విద్యార్థికి రూ.రెండు లక్షల నుంచి గరిష్టంగా రూ.నాలుగు లక్షల వరకు ఫీజును గుంజుతున్నాయి. కార్పొరేట్ కాలేజీలు కక్కుర్తి పడుతున్నాయని అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. కార్పొరేట్ కాలేజీల ఫీజుల మోతతో తల్లిదండ్రులకు వాత పడుతున్నది. ముఖ్యంగా నారాయణ విద్యాసంస్థ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఫీజుల కోసం తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నది. పరీక్షలు రాయనీయకుండా బెదిరింపులకు పాల్పడుతున్నది. సర్టిఫికెట్లు తీసుకునేటప్పు డు మొత్తం ఫీజు కడితేనే ఇస్తామంటూ విద్యార్థులు, తల్లిదండ్రులపై జులుంను ప్రదర్శిస్తున్నది. ఫీజు కట్టాల్సిందే నంటూ ఒత్తిడి పెంచుతున్నది. దీనిపై సర్వత్రా వ్యతిరేకత వచ్చినా ఆ యాజమాన్యం ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు.

**పెరుగుతున్న అంతరాలు**

రాష్ట్రంలో 96 శ్రీచైతన్య, 78 నారాయణ కలిపి 174 విద్యాసంస్థలున్నాయి. ఈ రెండు విద్యాసంస్థల్లోనే ఏటా సుమారు 3.20 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. అయితే విద్యారంగంలో అంతరాలు పెరుగుతున్నాయి. సంపన్నులకు నాణ్యమైన చదువు, పేదలకు నాసిరకమైన చదువు అన్న పద్ధతులు కొనసాగుతున్నాయి. కార్పొరేట్ కాలేజీల్లో రంగు రంగుల భవనాలు, అపార్ట్‌మెంట్లలో కార్పొరేట్ కాలేజీలున్నాయి. అధ్యాపకుల కొరత లేదు. ఇంకోవైపు ఐఐటీ-జేఈఈ, నీట్, ఎంసెట్ వంటి కోచింగ్‌లు అదనంగా ఇస్తారు. డిజిటల్ తరగతి గదులతో వాటిలో చదివే విద్యార్థులు ముందుంటారు. కానీ మౌలిక వసతుల కొరత, సరిపోయినంత మంది అధ్యాపకుల్లేక ప్రభుత్వ జూనియర్ కాలేజీలు కునారిల్లుతున్నాయి. గురుకులాలు మాత్రం కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా వసతుల కల్పనతోపాటు నాణ్యమైన విద్యనందిస్తున్నాయి.

**విద్యార్థులపై మానసిక ఒత్తిడి**

నారాయణ వంటి కార్పొరేట్ విద్యాసంస్థలో విద్యార్థులపై మానసిక ఒత్తిడి తీవ్రంగా ఉన్నది. ఒకవైపు మార్కులు, ర్యాంకుల కోసం వెంటపడుతూనే ఇంకోవైపు ఫీజులు కట్టాలంటూ ఆ కాలేజీ యాజమాన్యం విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నది. అందులో చదివే విద్యార్థులు సూర్యుడిని చూడబోరంటే అతిశయోక్తి కాదు. ఎందుకంటే సూర్యుడు ఉదయించక ముందే తరగతులకు హాజరు కావడం, సూర్యుడు అస్తమించాక కాలేజీ నుంచి బయటికి రావడం గమనార్హం. హైదరాబాద్‌లోని రామంతాపూర్‌లో నారాయణ జూనియర్ కాలేజీలో 12వ తరగతి పూర్తయిన సాయి నారాయణ అనే విద్యార్థిపై మొత్తం ఫీజు కట్టాలంటూ ప్రిన్సిపాల్ వేధింపులకు గురిచేశారు.

ఆ ఒత్తిడిని తట్టుకోలేక ఆ విద్యార్థి ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఫీజు కోసం నారాయణ కాలేజీ యాజమాన్యం వేధించిన ఈ ఘటన సంచలనమైంది. ఇటీవల మరో కార్పొరేట్ కాలేజీ యాజమాన్యం వేధింపులకు నార్సింగిలో మరో విద్యార్థి సాత్విక్ ఆత్మహత్యకు పాల్పడ్డారు. దీంతో విద్యార్థుల ఆత్మహత్యలను నివారించేందుకు ఇంటర్ బోర్డు చర్యలు చేపట్టింది. 'కార్పొరేట్ కాలేజీల్లో అదనపు తరగతులను మూడు గంటల కంటే అదనంగా తీసుకోవడానికి వీల్లేదు. రెసిడెన్షియల్ విధానంలో ఉంటే విద్యార్థులకు కనీసం ఎనిమిది గంటలపాటు నిద్ర ఉండేలా చర్యలు తీసుకోవాలి.'అని ఇటీవల మార్గదర్శకాలను విడుదల చేసింది. ఇంకోవైపు ఇంటర్ బోర్డు అనుమతి తీసుకున్నాకే ప్రకటనలు ఇవ్వాలంటూ ఓ కమిటీని నియమించింది. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదంటూ విమర్శలు వస్తున్నాయి.

**ఫీజుల నియంత్రణ కమిటీని నియమించాలి : టి నాగరాజు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి**

రాష్ట్రంలో ఇంజినీరింగ్, మెడికల్ ఫీజుల తరహాలో కార్పొరేట్ కాలేజీల్లో ఫీజుల నియంత్రణ కోసం కమిటీని నియమించాలి. ఫీజుల కోసం ప్రత్యేక చట్టం తేవాలి. పాఠశాలల నుంచి ఉన్నత విద్య వరకు ఫీజులను నిర్ధారించడానికి కమిటీలున్నాయి. ప్రయివేటు స్కూళ్లలో గవర్నింగ్ బాడీ నిర్ణయం తీసుకుంటుంది. ఇంజినీరింగ్, మెడికల్ సహా వృత్తి విద్యా కాలేజీల ఫీజులను తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) నిర్ణయిస్తుంది. కానీ ప్రభుత్వ అనుమతి లేకుండా ఇంటర్ ఫీజులను ఆ కాలేజీ యాజమాన్యాలే నిర్ణయించడం సరైంది కాదు. ఈ దందాను అరికట్టాలి.

**కార్పొరేట్ కాలేజీల ఆగడాలను అరికట్టాలి : మణికంఠరెడ్డి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు**

రాష్ట్రంలో కార్పొరేట్ కాలేజీల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. వాటిని ప్రభుత్వం నియంత్రించడం లేదు. ఏసీ, నాన్ ఏసీ పేరుతో ట్యూషన్ ఫీజు, హాస్టల్ ఫీజుల పేరుతో రూ.లక్షలు వసూలు చేస్తున్నాయి. అయినా ఇంటర్ బోర్డు అధికారులు పట్టించుకోవడం లేదు. ఒకే కళాశాల అనుమతి పొంది అనేక బ్రాంచ్‌లు నిర్వహిస్తున్నా చర్యలు తీసుకోవడం లేదు.

## ప్రపంచ గమనం

### ఉక్రెయిన్‌కు అమెరికా మిస్సైల్ రక్షణ వ్యవస్థ

- ధ్వంసం చేసిన రష్యా



**కీవ్ :** ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో అమెరికా సరఫరా చేసిన అత్యాధునిక పాట్రియాట్ మిసైల్ రక్షణ వ్యవస్థను రష్యా ధ్వంసం చేసింది. ఈ మేరకు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ మంగళవారం ప్రకటించింది. అంతకుముందు ఇదే రక్షణ వ్యవస్థ రష్యా హైపర్ సోనిక్ మిసైల్ కిన్జాల్‌ను ఆకాశంలోనే అడ్డుకుందని ఉక్రెయిన్ పేర్కొంది. రష్యన్ మిలిటరీ ఈ విషయంపై ఇతర సమాచారాన్ని ఇవ్వలేదు. అయితే ఉక్రెయిన్‌కు అమెరికా సరఫరా చేసిన అత్యాధునిక వాయు రక్షణ వ్యవస్థను రష్యా ధ్వంసం చేసిందనే వాస్తవానికి చాలా ప్రాధాన్యత ఉంది.

సోమవారం రాత్రి ఉక్రెయిన్ రాజధాని కీవ్ మీద రష్యా తన మిసైళ్ళతో విరుచుకుపడింది. రష్యా ప్రయోగించిన సుదీర్ఘ దూరాలకు చేరుకోగల సామర్థ్యంగల మిసైళ్ళు ముఖ్యంగా హైపర్ సోనిక్ కిన్జాల్ మిసైళ్ళతో పశ్చిమ దేశాలు సరఫరా చేసిన ఆయుధ సామాగ్రి ధ్వంసమైంది. సోషల్ మీడియాలో షేర్ చేసిన ఒక వీడియోలో రష్యా ప్రయోగించిన మిసైళ్ళను ధ్వంసం చేయటానికి పాట్రియాట్ మిసైల్ రక్షణ వ్యవస్థ మిసైళ్ళను వరుసగా ప్రయోగించినట్టు కనపడింది.

గతవారం రష్యా ప్రయోగించిన కిన్జాల్ హపర్ సోనిక్ మిసైల్‌ను అమెరికా సరఫరా చేసిన పాట్రియాట్ మిసైల్ రక్షణ వ్యవస్థ ధ్వంసం చేసిందని ఉక్రెయిన్ ప్రకటించింది. అయితే కిన్జాల్ వేగాన్ని తట్టుకోగల సామర్థ్యం అమెరికా పాట్రియాట్ మిసైల్ రక్షణ వ్యవస్థకు లేదని రష్యా తేల్చింది. రష్యా ప్రయోగిస్తున్న కిన్జాల్ మిసైళ్ళను నిలువరించటం ఉక్రెయిన్ కు పశ్చిమ దేశాలు సరఫరా చేస్తున్న ఆయుధాలకు ఏమాత్రం సాధ్యపడటం లేదు.

### అరబ్ లీగ్‌లో సిరియా చేరితే కలవరపడేది అమెరికానే : చైనా




12 ఏండ్ల తరువాత సిరియాను అరబ్ లీగ్‌లో తిరిగి చేర్చుకోవాలనే నిర్ణయాన్ని అమెరికా తప్ప అన్ని దేశాలు సానుకూలంగా స్వాగతిస్తున్నాయని చైనా విదేశాంగ శాఖ పేర్కొంది. అరబ్ దేశాల మధ్య సయోధ్య కుదరటం ఆ ప్రాంతంలో అమెరికా పలుకుబడి క్షీణిస్తున్నదనటానికి సూచికగా ఉందని కూడా చైనా భావిస్తోంది. 'ఏవిధంగా చూసినా అరబ్ లీగ్‌లో సిరియా తిరిగిచేరటం ఆనందకరమైన విషయం. ఇది ఒకేఒక్క దేశానికి మింగుడుపడటంలేదు' అని ఒక పత్రికా సమావేశంలో చైనా అధికార ప్రతినిధి పేర్కొన్నాడు. సిరియాని అరబ్ లీగ్‌లో చేర్చుకోద్దని అమెరికా ఏమాత్రం సిగ్గులేకుండా తన మిత్రదేశాలపైన వత్తిడి తెచ్చింది. నిజానికి అమెరికా బలవంతంతో విధించిన ఆంక్షలవల్ల సిరియా 12సంవత్సరాలపాటు యుద్ధాన్ని చవిచూసింది. అది వినాశకరమైన పర్యవసానాలకు దారితీసింది.

గతవారం అరబ్ లీగ్ విదేశాంగ మంత్రులు 2011లో బహిష్కరించిన సిరియాను తిరిగి చేర్చుకోవాలని నిర్ణయించారు. సిరియా అధ్యక్షుడు అల్ బషర్ ను మార్చాలనే లక్ష్యంతో అమెరికా సాగించిన దమనకాండలో పాల్గొన్న దేశాలు ఈ మధ్యకాలంలో సిరియాతో రాజీపడటానికి సిద్ధపడ్డాయి. అమెరికా ప్రోద్బలంతో 12ఏళ్ళపాటు కొనసాగిన సిరియా అంతర్యుద్ధంలో మూడు లక్షలమంది హతులయ్యారు. ఒక కోటి ముప్పై లక్షల మంది నిరాశ్రయులయ్యారు. సిరియాను అరబ్ లీగ్‌లో తిరిగి చేర్చుకోవటంతో మధ్యప్రాచ్యంలో శాంతి, స్థిరత్వం నెలకొంటాయి. ఇది దీర్ఘకాలంలో అరబ్ దేశాల ప్రయోజనాలకు అనుకూలంగా ఉంటుందని చైనా అధికార ప్రతినిధి వాంగ్ అన్నాడు. అమెరికా, దాని మిత్రదేశాలు ఇతర దేశాలలో అధికారంలోవున్న నాయకులను మార్చటానికి ఆడిన ఆటకు పెట్టిన పేరు 'స్ప్రింగ్'. తమ ఆధిపత్య ప్రయోజనాలకు అనుగుణంగాలేని ప్రతి చర్యనూ ఈ దేశాలు ఖండిస్తాయి. ఇటువంటి కిరాతక రాజకీయ క్రీడ ఇక ఏమాత్రం సాగబోదని కూడా చైనా అధికార ప్రతినిధి చెప్పాడు. అమెరికా నీడ ఎంతగా కుంచించుకుపోతే అంతగా శాంతి, సామరస్యం దేశాల మధ్య వెల్లివిరిస్తుందని ఆయన అన్నాడు.

ఈ మధ్యకాలంలో అస్సద్ దళాలు రష్యా, ఇరాన్ సహకారంతో అమెరికా మద్దతుగల తిరుగుబాటుదారులను, విదేశీ కిరాయి సైనికులను ఓడించి దేశంలో మూడింట రెండువంతుల భూభాగాన్ని తిరిగి కైవశం చేసుకున్నాయి. 2014 నుంచి అమెరికా సైన్యాలు చట్టవిరుద్ధంగా సిరియా సార్వభౌమత్వాన్ని భంగపరుస్తూ ఈశాన్య సిరియాలోని చమురు బావులను ఆక్రమించాయి. అనేక దశాబ్దాలపాటు మధ్యప్రాచ్యంలో ఘర్షణలకు కారణభూతమైన ఇరాన్, సౌదీ అరేబియా దేశాల శత్రుత్వం చైనా మధ్యవర్తిత్వంతో కుదిరిన సంధితో సమసిన తరువాత రెండు నెలలకు అరబ్ లీగ్ సిరియాని తిరిగి తనలో చేర్చుకోవాలని నిర్ణయం తీసుకుంది. ఇది ప్రపంచ వ్యాప్తంగా అమెరికా ప్రాబల్యం క్షీణిస్తున్నదనటానికి సంకేతమని అమెరికా మాజీ జాతీయ భద్రతా సలహాదారు జాన్ బోల్టన్ అన్నాడు.

## వీడని సస్పెన్స్...?

(మొదటిపేజీ తరువాయి)

హైకమాండ్‌దే తుది నిర్ణయమన్నారు. ఖర్గేను కలవడానికి ముందు డీకేఎస్ తన సోదరుడి కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడారు. కర్నాటక కాంగ్రెస్ అధ్యక్ష పదవికి డీకేఎస్ రాజీనామా చేస్తారంటూ వస్తున్న వార్తలపై ఆగ్రహం వ్యక్తంచేశారు. అలాంటి తప్పుడు వార్తలు ప్రసారం చేసే ఛానళ్లపై పరువు నష్టం కేసు పెడతానంటూ హెచ్చరించారు. అలాగే, ఈ ఉదయం ఆయన ఢిల్లీకి వెళేల ముందు... బెంగళూరులో మాట్లాడుతూ.. తాను ఎవరినీ వెన్నుపోటు పొడవనని.. బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేయనని చెప్పిన విషయం తెలిసిందే.

## ఏఈఈ అభ్యర్థుల హాల్‌టికెట్ల డౌన్‌లోడ్‌కు అవకాశం

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలో వివిధ శాఖల పరిధిలోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు (ఏఈఈ) పోస్టుల భర్తీకి ఈనెల 21,22 తేదీల్లో ఆన్‌లైన్‌లో రాతపరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) కార్యదర్శి అనితా రామచంద్రన్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ పోస్టులకు దరఖాస్తు చేసిన అభ్యర్థుల హాల్‌టికెట్లు టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్ ద్వారా మంగళవారం నుంచి డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశముందని తెలిపారు.

# సాదాబైనామాలపై సవతి ప్రేమ

## సార్లు రారు.. సమస్య తెగదు

- ఎదురుచూస్తున్న రైతులు
- కొత్త చట్టం ప్రకారం కలెక్టర్ పరిశీలించాకే
- పాత చట్టంలో తహశీల్దార్‌కు
- పట్టించుకోని ప్రభుత్వం
- ఆందోళనలో అన్నదాతలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'సాదాబైనామా ద్వారా 30ఏండ్లక్రితం ఎకరా భూమి కొనుగోలు చేశాం. తహశీల్దార్ కార్యాలయం నుంచి ప్రొసిడింగ్స్ కూడా ఇచ్చారు. అమ్మిన వ్యక్తి చనిపోవడంతో వాళ్ల వారసులు తమ పేరు మీద విరాసత్ చేయించుకున్నారు. తహశీల్దార్, ఆర్‌డీఏ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి చెప్పులు అరిగిపోయాయి. అయినా సమస్య పరిష్కారం కాలేదు. ఆఫీసుల చుట్టు తిరగడం కంటే ఆత్మహత్య చేసుకోవడమే మేలు' అని రంగారెడ్డిజిల్లా కడ్తాల్ మండలం చరికొండ గ్రామానికి చెందిన అనిల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య ఒక్క అనిల్‌దే కాదు. రాష్ట్రంలో 9.24లక్షల మంది దరఖాస్తుదారుల ఆవేదన ఇది. వారి అప్లికేషన్లన్నీ పెండింగ్‌లోనే ఉన్నాయి. కొన్నేండ్లుగా ఈ సమస్యను పరిష్కరించకపోవడంతో వివాదాలు పెరుగుతూనే ఉన్నాయి. భూముల విషయంలో హత్యాయత్నాలు కూడా జరిగిన దాఖలాలు ఉన్నాయని పలువురు బాధితులు వాపోతున్నారు.

సాదాబైనామా ఓ రిజిస్ట్రేషన్ కాని భూ లావాదేవీ. కేవలం తెల్ల కాగితాల ద్వారా భూమి కొనుగోలు జరిగితే అది సాదాబైనామా కొనుగోలే అవుతుంది. ఇలాంటి రిజిస్ట్రేషన్ కాని కొనుగోలుపై ఏదైనా పట్టా పొందాలంటే వాటిని రెగ్యులరైజేషన్ చేయించుకోవాలి. అయితే ఈ సాదా బైనామా కేసులు పరిష్కారం కావాలంటే క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించి తహశీల్దార్ కు సిపార్సు చేస్తే ఆయన 13-బి సర్టిఫికెట్ జారీ చేస్తారు. కానీ వెళ్లి పరిశీలించరు. ఆ సమస్య పరిష్కారానికి నోచుకోదు. అన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి. ఫలితంగా సాదాబైనామాల పరిష్కారం కోసం రైతులు కండ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారు. ఏండ్ల తరబడి సమస్య పరిష్కారం కాకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### సర్కార్ అనుకుంటే...

భూ వివాదాలు, ఇతర సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణిలో సాదాబైనామాల ఊసేలేదని రెవెన్యూ నిపుణులు చెబుతున్నారు. కొత్త రెవెన్యూ చట్టం ప్రకారం వీటి పరిష్కారానికి ఏలాంటి నియమ, నిబంధనలను రూపొందించలేదని చెబుతున్నారు. సాదాబైనామాలను కలెక్టర్ పరిశీలించే అంశాన్ని సవరించి తిరిగి తహశీల్దార్‌కే అప్పగిస్తే బాగుంటుందని బాధితులు కోరుతున్నారు. వీటితోపాటు రాష్ట్ర ప్రభుత్వం అనుకుంటే వీటిని పరిష్కరించడం పెద్ద సమస్య కాదని అభిప్రాయపడుతున్నారు. ఈ సమస్య పరిష్కారమైతే లక్షలాది మంది సన్న, చిన్నకారు రైతులు లబ్దిపొందే అవకాశముందని చెబుతున్నారు.

### దరఖాస్తులు స్వీకరించి..

రాష్ట్రంలో రెండు సార్లు సాదాబైనామాల క్రమబద్ధీకరణకు అవకాశమిచ్చారు. కానీ దరఖాస్తులు స్వీకరించి వదిలేశారు. 2 జూన్ 2014లోపు తెల్లకాగితాలపై రాసుకున్న లావాదేవీల క్రమబద్ధీకరణకు దరఖాస్తులు ఆహ్వానించారు. 2.24లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. కానీ వాటిని పరిష్కరించలేదు. 2020లో కొత్త రెవెన్యూచట్టం అమల్లోకొచ్చింది. సర్కార్ పాత ఆర్‌ఓఆర్ చట్టం-1971కి సవరణలు చేసి ఆర్‌ఓఆర్ చట్టం-2020ని అమల్లోకి తెచ్చింది. అక్టోబర్ 29న కొత్త చట్టం అమల్లోకొచ్చింది. మరోసారి అక్టోబర్ 30 నుంచి నవంబర్ 10 వరకు సాదాబైనామాల రెగ్యులరైజేషన్‌కు అవకాశం కల్పించారు. ఈ 12 రోజుల్లోనే 7 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 9.24లక్షల దరఖాస్తులకుగాను 2.24 లక్షల దరఖాస్తులను పరిష్కరించేందుకు హైకోర్టు సైతం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అయినా ప్రభుత్వం వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడంలేదు.

### కలెక్టర్ రారు..పరిశీలించరు..

ఆర్‌ఓఆర్-1971 చట్టం ప్రకారం సాదాబైనామాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడంతోపాటు పరిష్కరించే అధికారం తహశీల్దార్‌కు ఉండేది. కాని కొత్త చట్టంలో స్వయంగా కలెక్టరే పరిశీలించి తహశీల్దార్‌కు సిపార్సు చేస్తే పరిష్కరించేలా నిర్ణయించారు. జిల్లా పరిపాలనలో తీరికలేకుండా ఉండే కలెక్టర్‌కు సాదాబైనామాలను పరిశీలించే సమయమెక్కడిదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

## వెల్లంపల్లి నారాయణ మృతి
# సీపీఐ(ఎం)కి తీరని లోటు
### పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



నవతెలంగాణ -కూసుమంచి

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జుజ్జుల్‌రావు పేట గ్రామ సీనియర్ నాయకులు వెల్లంపల్లి నారాయణ మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. కల్లూరి గూడెం సొసైటీ మాజీ చైర్మెన్ వెల్లంపల్లి ఆశోక్ తండ్రి వెల్లంపల్లి నారాయణ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న తమ్మినేని వీరభద్రం మంగళవారం మృతదేహంపై ఎర్రజెండా కప్పి, పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన వ్యక్తి నారాయణ అని గుర్తు చేశారు. నివాళులర్పించిన వారిలో.. పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్, ఐద్వా రాష్ట్ర నాయకులు బుగ్గవీటి సరళ, మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి, మండల నాయకులు, గ్రామ కార్యదర్శి తాటి నర్సింహారావు, వార్డు మెంబర్ దాట్ల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# 18న మంత్రివర్గ సమావేశం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈనెల 18వ తేదీ (గురువారం) జరగనుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆరోజు మధ్యాహ్నం 3 గంటలకు సీఎం కేసీఆర్ అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుంది. బుధవారం (17వ తేదీ) బీఆర్‌ఎస్ శాసనసభాపక్షం, పార్లమెంటరీపార్టీ సమావేశాన్ని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్దిఉత్సవాల నిర్వహణపై ఈ సమావేశాల్లో చర్చిస్తారు. దానితో పాటే కర్నాటకలో కాంగ్రెస్‌పార్టీ విజయం, రాష్ట్రంలో ఆ ప్రభావం అంశాలపై కూడా సుదీర్ఘ చర్చ జరిగే అవకాశం ఉంది. ఆ మరుసటి రోజే (18వ తేదీ) మంత్రివర్గ సమావేశాన్ని నూతన సచివాలయంలో ఏర్పాటు చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటి వరకు ప్రగతిభవన్‌లోనే ఈ సమావేశాలు జరిగాయి. సచివాలయంలో జరిగే తొలి మంత్రివర్గ సమావేశం ఇదే కావడం విశేషం. ఎన్నికల ఏడాది కావడంతో ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. ప్రధానంగా దళితబంధు నిధుల విడుదల, నోటరీ స్థలాల క్రమబద్ధీకరణ విధివిధానాల ఖరారు, అకాల వర్షాలతో జరిగిన పంటనష్టంపై రైతులకు ఆర్థిక సహాయం, పోడు రైతులకు పట్టాల పంపిణీ వంటి పలు అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపే అవకాశాలున్నట్టు సమాచారం.

# ఎలక్ట్రిక్ బస్సులతో పర్యావరణ పరిరక్షణ

## రోడ్డు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్

- మియాపూర్‌లో 'ఈ-గరుడ' పేరుతో ఎలక్ట్రిక్ ఆర్టీసీ ఏసీ బస్సులు ప్రారంభం
- హైదరాబాద్-విజయవాడ మధ్య ప్రతి 20 నిమిషాలకూ ఒక్క బస్సు



నవతెలంగాణ-మియాపూర్

పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రిక్ బస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని రోడ్డు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మియాపూర్ క్రాస్ రోడ్స్ సమీపంలోని పుష్పక్ బస్ పాయింట్ వద్ద మంగళవారం 'ఈ-గరుడ' పేరుతో ఎలక్ట్రిక్ ఆర్టీసీ ఏసీ బస్సులను ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడి, ఎండీ వీసీ సజ్జనార్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ.. అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు, హైటెక్ హంగులతో అందుబాటులోకి తెస్తున్న ఈ కొత్త ఎలక్ట్రిక్ ఏసీ బస్సులకు 'ఈ-గరుడ'గా సంస్థ నామకరణం చేసిందని తెలిపారు. హైదరాబాద్-విజయవాడ మార్గంలో ప్రతి 20 నిమిషాలకో ఎలక్ట్రిక్ ఏసీ బస్సు నడిపేలా ప్రణాళిక రూపొందించామన్నారు. రాబోయే రెండేండ్లలో కొత్తగా 1860 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తెస్తున్నామని వివరించారు. వాటిలో 1300 బస్సులను హైదరాబాద్ సిటీలో, 550 బస్సులను సుదూర ప్రాంతాలకు నడుపుతామని తెలిపారు. హైదరాబాద్‌లో 10 డబుల్ డెక్కర్ బస్సులను త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. 12 మీటర్ల పొడవు గల ఈ ఎలక్ట్రిక్ ఏసీ బస్సులు.. హైటెక్ హంగులతో ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలను అందించే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించినట్టు వివరించారు. 41 సీట్ల సామర్థ్యం గల ఈ బస్సుల్లో ప్రతి సీటు వద్ద మొబైల్ చార్జింగ్ సౌకర్యంతో పాటు రీడింగ్ ల్యాంప్‌లను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, రీజనల్ మేనేజర్ శ్రీధర్, డీఆర్ఎం రాజు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశావర్కర్ల పరీక్షను రద్దు చేయాలి

## రూ.18 వేలు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలి

- ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్‌కు ఆశా యూనియన్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆశావర్కర్లుగా సర్టిఫికెట్ పొందేందుకు ఉద్దేశించిన పరీక్షను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) డిమాండ్ చేసింది. ఇది వరకే ప్రభుత్వ శిక్షణ పొంది రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్‌లైన్ పని చేయడం, బీపీ, షుగర్, థైరాయిడ్ జబ్బులను గుర్తిస్తూ మందులను సరఫరా చేస్తున్న ఆశావర్కర్లకు మళ్లీ పరీక్ష నిర్వహించాలనుకోవడం సరికాదని హితవు పలికింది. గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు రెగ్యులర్‌గా సేవలందిండంతో పాటు కరోనా నియంత్రణలో కీలక పాత్ర పోషించి, ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్‌గా ప్రకటించిన ఆశాలకు పరీక్ష పెట్టడం సహేతుకంగా లేదని తెలిపింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ శ్వేతా మహంతికి ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.జయలక్ష్మి, ఆర్ నీలాదేవి, రాష్ట్ర కోశాధికారి పి.గంగమణి వినతిపత్రం సమర్పించారు.

అనేక పనులతో ఆశాలతో చేయిస్తూ పని భారం పెంచుతున్న ప్రభుత్వం పారితోషికాలను రూ.9.750కే పరిమితి చేసిందని తెలిపారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు ఈ పారితోషికం సరిపోక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని చెప్పారు. వారికి పారితోషికాన్ని రూ.18 వేలకు పెంచి ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చినట్టు ప్రతి నెల ఒకటి, రెండో తేదీల్లో చెల్లించాలనీ, పారితోషికం లేని పనులు చేయించకూడదనీ కోరారు.

క్షయ, కుష్టు, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు చెల్లించాలనీ, జాబ్ చార్ట్‌ను విడుదల చేయాలనీ, 2021 జూలై నుంచి డిసెంబర్ వరకు ఆరు నెలల పీఆర్సీ ఎరియర్స్ వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు రూ.వెయ్యి చొప్పున 16 నెలల బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలనీ, 32 రకాల రిజిస్టర్స్‌ను వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వమే సరఫరా చేయాలనీ, నాణ్యతో కూడిన ఐదు సంవత్సరాల పెండింగ్ యూనిఫామ్స్ ఇవ్వాలనీ, జిల్లా ఆస్పత్రుల్లో రెస్ట్ రూం ఏర్పాటు చేయాలనీ, ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలనీ, ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# పల్లె రవికి జర్నలిస్టుల అభినందన



నవతెలంగాణ-హైదరాబాద్

తెలంగాణ గీతకార్మిక సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మెన్‌గా నియామకమైన సీనియర్ జర్నలిస్టు పల్లె రవికుమార్ గౌడ్‌ను పలువురు సీనియర్ జర్నలిస్టులు అభినందించారు. మంగళవారం హైదరాబాద్‌లోని మసాబ్‌ట్యాంక్‌లో ఉన్న సంక్షేమభవన్ కార్యాలయంలో ఆయన్ను కలిశారు. ఈ సందర్భంగా శాలువా, పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. అలాగే సమకాలీన అంశాలపై చర్చ కూడా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ పదవిలో ఉన్న నేపథ్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు బి.బసవపున్నయ్య గుడిగ రఘు, బి.రాజశేఖర్, దామోదర్, రామకృష్ణ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్ట రక్షణకు ఉద్యమిద్దాం

## పట్టణ పేదలకు ఉపాధి పనులు కల్పించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య



నవతెలంగాణ-ముషీరాబాద్

గ్రామీణ ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఉద్యమించాలని, పట్టణ పేదలకు ఉపాధి పనులు వర్తింపజేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ చట్ట రక్షణ అంశంపై మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎస్.బాలమల్లేష్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వంలో బీజేపీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు. పని అమలౌతున్న గ్రామాలను కొత్తగా నగర పంచాయతీలు, మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో కలిపి పట్టణం పేరుతో పనులు కల్పించడం లేదని చెప్పారు. కేరళలోని వామపక్ష ప్రభుత్వం మాదిరి పట్టణ పేదలకు కూడా ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోసం జరుగుతున్న దశలవారీ ఆందోళనలు, పోరాటాలలో కూలీలు, ప్రజాసంఘాల నేతలు, మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు మాట్లాడుతూ.. దేశంలో ఈ చట్టం కింద పని కోసం జాబ్ కార్డులు పొందిన కూలీల్లో సగం మందికి కూడా పని చూపడం లేదని చెప్పారు. రాష్ట్రంలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతున్న దన్నారు. రాష్ట్రంలో 57.17 లక్షల జాబ్ కార్డులలో కోటి 20 లక్షల మందికిపైగా తమ పేర్లను నమోదు చేసుకున్నారని చెప్పారు. కానీ రాష్ట్రంలో 36.73 లక్షల జాబ్ కార్డులలోని 65 లక్షల మంది కూలీలకు మాత్రమే పని కల్పించినట్టుగా గత సంవత్సర ప్రభుత్వ రికార్డులు చెబుతున్నాయన్నారు. జాబ్ కార్డులలో పేర్లు ఉన్న ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని చట్టంలో ఉన్న డైరెక్షన్‌ను అమలు చేయాలంటే కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.2.64 లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కూలీల జాబు కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, ఫోన్ నెంబర్లను లింక్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలిచ్చిందన్నారు. పని ప్రదేశంలో ఉదయం 7 గంటలకు, సాయంత్రం ఐదు గంటలకు మరోసారి ఫొటోలు దిగి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తేనే వేతనాలు ఇస్తామన్న కొత్త నిబంధనలను తొలగించాలని డిమాండ్ చేశారు. మరొక వైపు రాష్ట్ర ప్రభుత్వం క్యూబిక్ మీటర్ల కొలతల పేరుతో చేసిన పనికి చట్ట ప్రకారం రూ.272 వేతనాలు చెల్లించకుండా కోత విధిస్తున్నదన్నారు. కూలీలకు ఇవ్వాల్సిన తట్ట, పార, గడ్డపార, కొడవలి, గొడ్డలి పంటి పనిముట్లురివ్వడం లేదన్నారు.

పని చూపని దగ్గర జాబ్ కార్డుదారులకు చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, జి. నర్సింహ్మా, కె.కాంతయ్య బీకేఎంయు రాష్ట్ర అధ్యక్షులు, ఎస్.శివలింగం రాష్ట్ర కన్వీనర్ పీపుల్స్ మానిటరింగ్ కమిటీ, కె.మహాలక్ష్మి మహిళా రాష్ట్ర కన్వీనర్, పులి కల్పన డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు, ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఆరుణజ్యోతి, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.ధర్మానాయక్, ఆర్. రాంనాయక్, ఎస్ఎఫ్ఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, డీబీఎస్ ఆనంద్, రైతు సంఘం సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# వేడి గాలులతో జాగ్రత్త

- ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి
- అనారోగ్య లక్షణాలుంటే వెంటనే వైద్యున్ని సంప్రదించాలి : వైద్యారోగ్యశాఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వేడిగాలుల తీవ్రత పెరిగిన నేపథ్యంలో ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యారోగ్యశాఖ సూచించింది. ఒకవేళ అనారోగ్యానికి గురైన లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యున్ని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలని కోరింది. ఈ మేరకు రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ జి.శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. "దాహం వేయకున్నా సరే...నీటిని ఎక్కువ మొత్తంలో తీసుకోవాలనీ, నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లను, ఇంట్లో చేసుకున్న పండ్ల రసాలను తీసుకోవాలి. కాటన్ దుస్తులను ధరించాలి. తలను మూసుకునేలా గొడుగు తదితర వాటితో కప్పుకోవాలి. సాధ్యమైనంత వరకు ఇంట్లోనే ఉండాలనీ, ఉదయం, సాయంత్రం వేళల్లో బయటి పనులను పెట్టుకోవాలి. వాతావరణశాఖ ఎప్పటికప్పుడు చేసే హెచ్చరికలను పరిగణలోకి తీసుకుంటూ ఉండాలి... " అని తెలిపారు. "మధ్యాహ్నం 12 గంటల నుంచి మూడు గంటల మధ్య బయటికి పోకుండా ఉండాలి. వేడి బాగా ఉన్న సమయంలో వంట చేయొద్దు. షుగర్ ఎక్కువగా ఉన్న పానీయాలు తీసుకోకూడదు. వీటితో శరీరంలో నీటి శాతం తగ్గి తిప్పుతుంటుంది. హై ప్రొటీన్, తాజా ఆహారాన్నే తీసుకోవాలి" అని చెప్పారు. అనారోగ్యానికి గురైతే వెంటనే చికిత్స అందించేందుకు ప్రత్యేక బెడ్ల ఏర్పాటుతో పాటు ఐవీ ఫ్లూయిడ్స్ ప్రభుత్వాస్పత్రుల్లో, ఒఆర్ఎస్ పాకెట్లను ఏఎన్ఎం, ఆశా, అంగన్ వాడీ వర్కర్ల వద్ద అందుబాటులో ఉంచినట్టు శ్రీనివాసరావు తెలిపారు.

# బీజేపీ నీచ రాజకీయాలు, దోపిడీపై చర్చ జరగాలి

- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి
- బీఆర్ఎస్ లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ యువకులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీజేపీ నీచ రాజకీయాలు, దోపిడీపై ప్రతి ఇంటా, ప్రతి గ్రామంలో చర్చించాలని రోడ్లు, భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో, బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలం... భీంగల్, బడా భీంగల్, చేంగల్, ముచ్కూర్, బాబాపూర్, గొన్గొప్పుల గ్రామాల నుంచి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన సుమారు 200 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి వారికి గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల మధ్య వైషమ్యాలు, యువతలో భావోద్వేగాలు రెచ్చగొట్టే నీచ రాజకీయాలకు స్వస్తి పలకాలని కోరారు. బీజేపీ దేశ సంపదను కార్పొరేట్లకు దోచి పెడుతున్నదని విమర్శించారు. ముఖ్యమంత్రులను పని చేసుకోనివ్వకుండా దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్‌తోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు.

# నీరా కేఫ్‌ను సందర్శించిన ఏపీ మంత్రి జోగి రమేష్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన నీరా కేఫ్‌ను మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, ఆయన కుమారుడు జోగిరాజీవ్ సందర్శించారు. ప్రకృతి సిద్ధమైన, స్వచ్ఛమైన నీరాను అందిస్తున్న కేఫ్‌ను జోగిరమేష్ ప్రశంసించారు. ఈ నీరా కేఫ్‌ను సందర్శించడానికి విచ్చేసిన మంత్రి జోగి రమేష్‌కు రాష్ట్ర మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. నీరాకేఫ్‌లో లభ్యమవుతున్న ఉత్పత్తుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చలనచిత్ర నటుడు తల్వార్ సుమన్, తెలంగాణ రాష్ట్ర ముఖ్య ప్రజా ప్రతినిధులు, నాయకులు, గౌడ సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

### కమర్షియల్ ట్యాక్స్ బోగస్ చలాన్ల కుంభకోణం
# మరో నలుగురు నిందితుల అరెస్టు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

నిజామాబాద్ జిల్లా బోధన్‌లో వెలుగు చూసిన రూ. 231 కోట్ల వాణిజ్య పన్నుల శాఖ బోగస్ చలాన్ల కుంభకోణంలో మరో నలుగురు నిందితులను సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. వివరాల్లోకెళ్తే.. బోధన్‌లో 2013లో బోగస్ చాలన్లతో ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయల కుచ్చుటోపిని తొడిగే దళార్ల వ్యవహారం మొదలైంది. ఇందుకు వాణిజ్య పన్ను శాఖకు చెందిన కొందరు అధికారులు కూడా ఈ బోగస్ చలాన్ల అక్రమార్కులతో చేతులు కలిపారు. ముఖ్యంగా, దళారులైన సింహాద్రి శివరాజ్, అతని కుమారుడు సింహాద్రి వెంకట సునీల్‌తో పాటు వారి కంపెనీలకు చెందినవారు ఈ బోగస్ చలాన్ల కుట్రలకు తెరలేపారు.

# ఏవో పరీక్షకు 73.04 శాతం హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో వ్యవసాయ, సహకార శాఖలో అగ్రికల్చర్ ఆఫీసర్ (ఏవో) పోస్టుల భర్తీకి ఆన్‌లైన్‌లో నిర్వహించిన రాతపరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) కార్యదర్శి అనితా రామచంద్రన్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 148 ఏవో పోస్టుల భర్తీకి గతేడాది డిసెంబర్ 28న టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇందులో మూడు జిల్లాల్లో 27 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. ఏవో పోస్టులకు 8,961 మంది అభ్యర్థులు దరఖాస్తు చేస్తే, వారిలో 8,074 మంది హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని పేర్కొన్నారు.

# పాఠశాల రికార్డుల్లో కుల ప్రస్తావనపై వివరణ ఇవ్వండి

### ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పాఠశాలల రికార్డుల్లో విద్యార్థుల కుల ప్రస్తావన చేయరాదన్న పిల్‌పై వివరణ ఇవ్వాలంటూ హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. అడ్మిషన్ సమయంలో కుల ప్రస్తావన లేకుండా చేయాలనీ, విద్యార్థులకు ఇచ్చే టీసీల్లో (టాన్స్‌ఫర్ సర్టిఫికెట్)ల్లో విద్యార్థుల కుల ప్రస్తావన లేకుండా చేయాలని కోరుతూ దాఖలైన పిల్‌పై హైకోర్టు స్పందించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులైన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పాఠశాల విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్‌లకు నోటీసులు జారీ చేసింది.

తదుపరి విచారణను జూలై 31కి వాయిదా వేస్తూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. విద్యార్థుల రికార్డుల్లో కుల వివరాలు లేకుండా చేయాలని కోరుతూ బీహెచ్‌ఈఎల్ మాజీ మేనేజర్ నారాయణ హైకోర్టుకి లేఖ రాశారు. దీనిని పిల్‌గా స్వీకరించి ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

# వర్షాకాలం జాగ్రత్తలు తీసుకోండి

- గ్రామాల్లో 17 నుంచి 23 వరకు పారిశుద్ధ్య పనులు
- వీడియో కాన్ఫరెన్స్‌లో పంచాయతీరాజ్ కార్యదర్శి సుల్తానియా

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాబోయే వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శివ సందీప్‌కుమార్ సుల్తానియా చెప్పారు. దానికోసం ఈనెల 17 నుంచి 23వ తేదీ వరకు అన్ని గ్రామపంచాయతీల్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. మంగళవారంనాడాయన అన్ని జిల్లాల పంచాయతీ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆ శాఖ డైరెక్టర్ హన్మంతరావు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుల్తానియా మాట్లాడుతూ వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా వారం రోజులు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలని చెప్పారు. గ్రామాల్లో రోజూ రోడ్లు శుభ్రం చేస్తూ, గుంతల్లో నీరు నిల్వ లేకుండా పూడ్చివేయాలని చెప్పారు. పిచ్చిమొక్కలు తొలగించి, మురుగునీటి కాలువలు శుభ్రం చేయాలని ఆదేశించారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, మార్కెట్ స్థలాలు, బస్టాపులు క్రమంతప్పకుండా శుభ్రం చేయాలన్నారు. ముంపు ప్రాంతాలను ముందస్తుగా గుర్తించి, నివారణా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఉపయోగంలో లేని, పాడైపోయిన బోరు బావులను పూడ్చివేయాలని ఆదేశించారు. గ్రామానికి దూరంగా ఉన్న వైకుంఠధామలకు సోలార్ విద్యుత్ సమకూర్చాలని ఆదేశించారు. అన్ని గ్రామపంచాయతీలకు పక్కా భవనాల నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. నిధులు మంజూరైనా ఇంకా గ్రౌండింగ్ చేపట్టకపోవడం సరికాదనీ, అదనపు కలెక్టర్లు శ్రద్ధ చూపాలని చెప్పారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ సంజీవరావు, స్పెషల్ కమిషనర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


# అటవీ సంరక్షణ ప్రధానాధికారిగా ఆర్‌ఎమ్ డోబ్రియాల్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అటవీ సంరక్షణ ప్రధానాధికారిగా ఆర్‌ఎస్ డోబ్రియాల్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆయన ఆ విధుల్ని అదనపు హోదాలో నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆయన్నే పూర్తిస్థాయి అధికారిగా నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు ఇచ్చారు. వెంటనే అరణ్య భవన్‌లో డోబ్రియాల్ బాధ్యతలు స్వీకరించారు.

# భార్యను చంపి ఉరేసుకున్న భర్త

- దంపతుల మధ్య తరచూ గొడవలు
- హైదరాబాద్ ఎల్లారెడ్డిగూడలో ఘటన



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

కుటుంబంలో తరచూ గొడవల నేపథ్యంలో భార్యను చంపి అనంతరం భర్త ఉరేసుకున్నాడు. ఈ ఘటన హైదరాబాద్ ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లారెడ్డిగూడలో జరిగింది. ఎస్ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సైదులు, స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. ఎల్లారెడ్డిగూడలో నివసిస్తున్న జనార్దన్ (40) కూలి పనులు చేసేవాడు. అతని భార్య ప్రేమలత (35) ప్రయివేటు ఉద్యోగి. 2004లో వీరికి వివాహం జరిగింది. దంపతులకు ఇద్దరు పిల్లలు. జనార్దన్ మద్యానికి బానిస కావడంతో దంపతుల మధ్య తరుచూ గొడవలు జరుగుతుండేవి. సోమవారం ప్రేమలత తల్లిదండ్రుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని తూంకుంటకు వెళ్లి రాత్రి తిరిగొచ్చారు.

అనంతరం భార్యాభర్త గొడవపడ్డారు. ఈ క్రమంలో మద్యం మత్తులో ఉన్న జనార్దన్ ప్రేమలతను రాడ్డుతో కొట్టి చంపాడు. అనంతరం ఇంట్లోనే ఫ్యాన్‌కు అతను ఉరేసుకుని చనిపోయాడు. ఉదయాన్నే వారి కొడుకు గమనించి తన అమ్మమ్మ మంచు లక్ష్మికి ఫోన్ చేసి చెప్పాడు. వారు ఘటనాస్థలానికి చేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను గాంధీ ఆస్పత్రికి తరలించారు.

## ఎమ్మెల్యే బలాల పాలనలో డివిజన్ సుభిక్షం



**నవతెలంగాణ- సంతోష్ నగర్**

ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల పాలనలో మలక్‌పేట్ నియోజకవర్గం సుభిక్షంగా ఉందని ఓల్డ్ మలక్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ ఎండీ సైపుద్దీన్ షఫీ అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం నవతెలంగాణ జర్నలిస్టుతో మాట్లాడారు. ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందించి.. ప్రపంచ దేశాలలో ఆదర్శంగా నిలవాలన్నదే సీఎం కేసీఆర్ సంకల్పం అన్నారు. ప్రతి డివిజన్, కాలనీ, బస్తీలల్లో డ్రైనేజీ, మంచినీటి సరఫరా, పరిశుభ్రత, పరిరక్షణ, సీసీ రోడ్లు తదితర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కార్పొరేటర్ ప్రజలను కోరారు.

## బీటీ రోడ్ల పునరుద్ధరణ పనులు ప్రారంభం

### డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ రెడ్డి



**నవతెలంగాణ-హయత్ నగర్**

మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సహార స్టేట్స్ కాలనీలో జీహెచ్ఎంసీ నిధులు రూ. 87.30 లక్షలతో మంగళ వారం బీటీ రోడ్ల పనులను జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో బీటీ రోడ్ల అభివృద్ధి కోసం ఎన్నో ఏళ్ల తరబడి కాలనీ వాసులు ఎదురుచూస్తున్నారని గుర్తుచేశారు. కొంతమంది కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వలన ముందుకు రాకపోవడంతో పనులు ప్రారంభం కావడం ఆలస్యం అయిందని తెలిపారు. మిగతా అభివృద్ధి పనులను కూడా త్వరలోనే పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## జూనియర్ కాలేజీ భవనాన్ని త్వరగా పూర్తిచేయాలి

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**నవతెలంగాణ - మీర్ పేట్**

ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఆ భవనాన్ని మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మరో నెల రోజుల్లో కళాశాలలు ప్రారంభం అవుతాయని...అంతలోపు భవన నిర్మాణ పనులను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొనిరావాలని కోరారు. భవన నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు సమన్వయంతో అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్ మాజీ ఎంపీపీ సిద్దాల లావణ్య బీరప్ప, కార్పొరేటర్లు గజ్జల రామచందర్, బీఆర్ఎస్ నాయకులు మదారి రమేష్, సిద్దాల అంజయ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ హయాంలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు

- హెూం మంత్రి మహ్మద్ మహమూద్ అలీ

**నవతెలంగాణ- సంతోష్‌నగర్**

తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ దేనని రాష్ట్ర హెూం మంత్రి మహ్మద్ మహమూద్ అలీ అన్నారు. నాంపల్లిలో మంగళవారం నిర్వహించిన డ్రైవర్లకు ఉబర్ కార్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెూంమంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, జాఫర్ హుస్సేన్ మిరాజ్, రియాజ్ ఉల్ ఎఫెండి, ఎమ్మెల్సీ, మొహమ్మద్ ఇంతియాజ్ మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ అధికారులతో కలిసి హెూం మంత్రి లబ్ధిదారులకు 20 కార్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఉన్న కరెంటు, నీటి సమస్యను అధిగమించి..రోజు విడిచి రోజు తాగునీటి సరఫరా, 24 గంటలూ నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.



పలు అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి, అమలు చేసిన ఘనత తెలంగాణ రాష్ట్రానికి దేశంలోనే మొదటి స్థానం దక్కిందని కొనియాడారు. స్థానిక సమ స్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని హెూంమంత్రి ప్రజలకు కోరారు. అనంతరం లబ్ధిదారులు హెూంమంత్రి, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

- కార్పొరేటర్ గజ్జల రాంచందర్



**నవతెలంగాణ - మీర్ పేట్**

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్ కార్పొరేటర్ గజ్జల రాంచందర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో మంగళవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా మంది కంటి చూపు సమస్యతో బాధ పడుతున్నారని అలాంటి వారు దీన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, జిల్లెలగూడ మాజీ ఉప సర్పంచ్ సిద్దాల బాలప్ప, 20వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు వంటేరు నర్సింహారెడ్డి, 18వ డివిజన్ నాయకులు సుదర్శన్ రెడ్డి, వెంకటేశ్వర టెంపుల్ మాజీ డైరెక్టర్ జ్ఞానేశ్వర్ చారి, డాక్టర్ వైశాలి, అజయ్, కాలనీవాసులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక నుంచే బీజేపీ పతనం ప్రారంభం

- తెలంగాణలో కాంగ్రెస్‌కు అంత సీన్ లేదు
- మరోసారి కేసీఆరే సీఎం
- ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మల్లారెడ్డి



**నవతెలంగాణ-బోడుప్పల్**

కర్ణాటక నుండే బీజేపీ పార్టీ పతనం ప్రారంభమైందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఫీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని మంగళవారం పలని గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా మంత్రి మల్లారెడ్డి హాజరై మాట్లాడారు. అవినీతి అక్రమాలతో, ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయాలు చేయాలని చూసిన బీజేపీకి కర్నాటక ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పారని అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రశ్నించే గొంతుకగా ఉంటానని చెప్పి మల్కాజిగిరి ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. ఓట్లేసి గెలిపించిన ప్రజల కష్టాలను ఏనాడూ పట్టించుకోలేదని దుయ్యబట్టారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు అంత సీన్ లేదు...అధికారంలోకి వచ్చే ప్రసక్తి అంతకన్నా లేదు అని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌ను తట్టుకోవడం బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో కాదన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

**సంక్షేమ పథకాలలో తెలంగాణ టాప్ :పల్లా రాజేశ్వర్ రెడ్డి**

దేశంలోని అన్ని రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలను అమలు చేయడంలో తెలంగాణ టాప్‌లో ఉందని రైతు బంధు సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. 2014 పూర్వం తెలంగాణ అభివృద్ధి ఏంటి..తెలంగాణలో కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి ఎలా ఉంది అనేది ప్రజలు గమనించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక సుమారు 30 బ్రిడ్జిలను నిర్మించి, ప్రారంభించినట్టు తెలిపారు. అదే కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న ఉప్పల్ నుండి నారాపల్లి వరకు గల ఎక్స్ ప్రెస్ వే బ్రిడ్జ్ ఐదేండ్లు పూర్తైన ఎందకు పూర్తి కాలేదో బీజేపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కర్నాటకలో ఎన్నికలలో బీజేపీ పార్టీ కశ్మీర్ ఫైల్స్, కేరళ ఫైల్స్ అంటూ ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూసింది కానీ..ప్రజలు కర్నాటక ఫైల్స్ అనే సినిమాతో బీజేపీకి చుక్కలు చూపించారని ఎద్దేవా చేశారు. త్వరలోనే తెలంగాణ సంక్షేమ పథకాలపై బీజేపీకి మరో సినిమా చూపిస్తామని అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మర్రి రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ.. పశ్నించే గొంతుకగా ఉంటానని చెప్పిన రేవంత్ రెడ్డి ఏనాడూ కేంద్రం ఇవ్వాల్సిన నిధులపై పార్లమెంటులో ఎందుకు ప్రశ్నించలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ ఫీర్జాదిగూడ అధ్యక్షుడు దర్గా దయాకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశం రాజు యాదవ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిధులు రాలే.. శిలాఫలకాలకు పాలాభిషేకం

- కార్పొరేటర్ శ్రీవాణి



**నవతెలంగాణ -ఎల్బీనగర్**

మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ డివిజన్‌లో ప్రధాన సమస్య అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణానికి గతంలో నిధులు మంజూరైనట్లు కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి తెలిపారు. కానీ నిధులు విడుదల కాలేదు. అందుకే ఈ విషయాన్ని మంత్రి సబితా ఇంద్రారెడ్డికి గుర్తు చేయడానికి శిలాఫలకాన్ని పాలతో శుభ్రం చేసినట్లు కార్పొరేటర్ తెలిపారు. గతంలో పలు కాలనీలు, బస్తీలలో తిరిగి డ్రైనేజీ సమస్యను తెలుసుకొని మ్యాపింగ్ వేయించి అధికారులకు వినతి పత్రాలు అందజేసినట్లు గుర్తుచేశారు. ఎట్టకేలకు జీహెచ్ఎంసీ నుంచి రూ.84 లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. కానీ ఇంత వరకూ నిధులు విడుదల కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి వందమంది అనుచరులతో సరూర్ నగర్‌కు వచ్చి శంకుస్థాపన చేసి, మా కార్యకర్తపై దాడి చేసి ఏడాదిన్నర దాటిపోయిన కూడా ఇంకా ఆ పనులు పూర్తి కాలేదని కార్పొరేటర్ తెలిపారు. పనులను త్వరగా పూర్తిచేయాలని కోరుతూ అధికారులు, మంత్రులకు ఎన్నో వినతి పత్రాలు సమర్పించినట్లు చెప్పారు. డ్రైనేజీ సమస్యతో ప్రజలు బాధపడుతూంటే..మంత్రి పట్టించుకోకపోవడం చాలా దారుణం అని వాపోయారు. అందుకే ఈ విషయాన్ని గుర్తుచేయడానికి ఆ శిలాఫలకాన్ని పాలతో శుభ్రం చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్‌లో గెలిచి, అభివృద్ధి కోసం మంత్రి సబితా ఇంద్రారెడ్డి పార్టీ మారింది నిజమే అయితే...నిరూపించుకోవాలని కార్పొరేటర్ డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్, బీజేపీ నేతల వల్లే బస్ టెర్మినల్ పనులు ఆలస్యం

- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**నవతెలంగాణ-హయత్ నగర్**

కాంగ్రెస్, బీజేపీ నేతల వలనే బస్ టెర్మినల్ పనులు ఆలస్యం అయ్యాయని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఎన్విరాల్మెంట్ కన్సల్టెంట్ సభ్యులు మురళి, హెచ్ఎండీఏ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మంగళవారం ఆటో నగర్ వద్ద త్వరలో ఏర్పాటు కానున్న బస్ టెర్మినల్ కోసం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో నాలుగు సార్లు బస్ టెర్మినల్ అనుమతి కోసం ఢిల్లీకి అటవీశాఖ అధికారులకు ఫైల్ పంపారన్నారు. కానీ ఆ ఫైల్ నందు మార్పులు, చేర్పులు చేయాలని కోరితే అనుమతి ఇవ్వలేదని చెప్పారు. దానిలో భాగంగా పకడ్బందీగా రూల్స్ ప్రకారం ఫైల్ సిద్ధం చేయడానికి సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అతి త్వరలోనే బస్ టెర్మినల్ అనుమతులు వస్తాయని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. జాతీయ రహదారిపై విపరీతంగా పెరిగిన రద్దీ, ప్రయాణికుల సౌకర్యం కోసం ఈ బస్ టెర్మినల్ నిర్మాణం కానున్నదని పేర్కొన్నారు.

దాదాపు రెండేళ్ల కిందట ఈ నిర్మాణ ప్రక్రియ మొదలు కావాల్సింది...కానీ కాంగ్రెస్, బీజేపీ నాయకులు దీనిని అడ్డుకున్నారని విమర్శించారు. కానీ తను పట్టు వదలని విక్రమార్కుడిలా దాదాపు102 సార్లు అరణ్య భవన్ నందు అటవీశాఖ అధికారులచే రెండేళ్లుగా పలు సమావేశాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా దేశంలోనే తొలి ఏసీ శాటిలైట్ బస్ టెర్మినల్ నిర్మాణం ఎల్బీనగర్‌లోని ఆటోనగర్ ప్రాంతంలో రూపుదిద్దుకోనుందని, దానిలో భాగంగా దాదాపు రూ.18 కోట్ల వ్యయంతో 24 బస్ బేల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఎల్బీనగర్ మార్గం మీదుగా ఏపీలో గుంటూరు, విజయవాడతో పాటు తెలంగాణలోని ఖమ్మం, భద్రాచలం, నల్లగొండ, సూర్యాపేటకు నిత్యం సుమారు 20 వేల నుంచి 25 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తారు అని పేర్కొన్నారు. వీరికి మెరుగైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతో సుమారు 680 మీటర్ల వరకు అధునాతన బస్ బేలను నిర్మించడం జరుగుతుందన్నారు. రోజువారీగా ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు 500-600 వరకు వెళ్తుంటాయని చెప్పారు. రద్దీకనుగుణంగా బస్ స్టాండ్లు లేకపోవడంతో చింతలకుంట నందు ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ఇక్కడి బస్ స్టాండ్లను తొలగించి ఆటోనగర్ సమీపంలోని క్రీడా వద్ద ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో 60% విద్యుత్‌ను సోలార్ ప్లాంట్ ద్వారా సేకరించనున్నట్లు తెలిపారు. ఏసీ, నాన్ ఏసీ నిరీక్షణ గదులు, నిరంతర విద్యుత్ కోసం 490 కిలోవాట్స్ సౌరవిద్యుత్ ప్లాంట్, వైఫై సౌకర్యం, నీటిశుద్ధి కేంద్రం, పార్కింగ్ వసతులు, ఏటీఎం కేంద్రాలు, ఫుడ్ కోర్టులు, బుక్ షాపు, ఆరోగ్య కేంద్రం తదితర సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ ఇట్టి కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదిలో విజయకేతనం ఎగురవేసిన మెగాసిటీ

**నవతెలంగాణ- సిటీబ్యూరో**

పదోతరగతి పరీక్షా ఫలితాలలో మెగాసిటీ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చైర్మన్ సుబ్బారెడ్డి డైరెక్టర్ స్వాతి, ప్రిన్సిపాల్ వాసు తెలిపారు. పది ఫలితాల్లో 10/10 శ్రీ వైష్ణవి, లక్ష్మీ చైత్ర, ప్రచిత, రఘురాం, జతిన్ ప్రణయ్, 9.8 గాయత్రి, భాను ప్రసాద్, సహస్ర యాదవ్, శివ చరణ్ ,శశాంక్, సౌజన్య, సుమేర ధనుష్, ఉమారాణి, యోగితాలు సాధించినట్లు వివరించారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ స్వాతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పథంలో జల్‌పల్లి మున్సిపాల్టీ

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**నవతెలంగాణ- బడంగ్‌పేట్**

అభివృద్ధి పథంలో జల్‌పల్లి మున్సిపాలిటీ ముందుకెళుతుందని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. జల్‌పల్లి మున్సిపాలిటీలోని ప్రజల మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం రూ.1 కోటీ 25 లక్షల నిధులతో అభివృద్ధి బాటలు వేస్తూ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం పరిధి జల్‌పల్లి మున్సిపాలిటీలోని 6, 8, 28వ వార్డులలో రూ.66.50 లక్షలతో ఉస్మానియా హెూటల్ నుండి ఢిల్లీ దర్బార్ హెూటల్ వరకు సీసీ రోడ్లు, 3వ వార్డులో రూ. 62 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధికి చిరునామాగా జల్‌పల్లి మున్సిపల్ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ కృషి, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో మహేశ్వరం నియోజకవర్గంలోని రెండు కార్పోరేషన్లు, మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వ ప్రత్యేక నిధులతో శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సాధి, కమిషనర్ వసంత, డీఈ వెంకన్న, మహేశ్వరం నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు కైసర్ బామ్, పార్టీ అధ్యక్షులు ఇక్బాల్ బిన్ ఖలీఫా, కౌన్సిలర్లు శంశోద్దీన్, మజర్ అలి, షేక్ పమీద అఫ్జల్, అహ్మద్ ఖసాది, నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్, మున్సిపాలిటీ స్పోక్స్ పర్సన్ సయ్యద్ అబ్దుల్ రావుఫ్, ఉపాధ్యక్షులు సాకీర్ మిర్జా బేగ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త కాంపైన్ డెట్టాల్ ప్రొటెక్ట్ టు మారోను ఆరంబించిన డెట్టాల్

**నవతెలంగాణ- హైదరాబాద్**

వ్యాధి కారకాలైన క్రిములు గురించి భయం లేకుండా ప్రపంచాన్ని అన్వేషించడానికి పిల్లలను ప్రేరేపించడానికి డెట్టాల్, భారతదేశపు అత్యంత నమ్మకమైన క్రిములు నుండి రక్షించే బ్రాండ్, కొత్త కాంపైన్ డెట్టాల్ ప్రొటెక్ట్ టుమారో ను విడుదల చేసింది. ఈసందర్భంగా రెకిట్ దక్షిణాసియా హెల్త్ అండ్ న్యూట్రిషన్ ప్రాంతీయ మార్కెటింగ్ డైరెక్టర్ డైలెన్ గాంధీ మాట్లా డు తూ... పిల్లలు తమ పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడంలో సహాయపడటానికి పిల్లల్లో ' కుతూహలం, నేర్చుకునే ప్రవర్తన ప్రోత్సహించబడాలన్నారు. డెట్టాల్ ప్రొటెక్ట్ టు మారో, ఈ పిల్లల ప్రేరేపాత్మక గాథలతో, క్రిములు గురించి భయం లేకుండా తమ సహజమైన కుతూహాలాన్ని అనుసరించడానికి తమ పిల్లలను ప్రోత్సహించడానికి తాము తల్లులకు సాధికారత కల్పించాలని కోరుకుంటున్నామన్నారు. వైట్ రివర్స్ మీడియా సహ-స్థాపకులు, ఛీఫ్ క్రియేటివ్ అధికారి మితేష్ కొఠారి మాట్లాడుతూ... ఆలోచనలను ప్రేరేపించి కాంపైన్, పిల్లలు బయటకు వెళ్లి ప్రపంచాన్ని అన్వేషిం చడానికి వారిలో పరిశోధనాత్మక నైపుణ్యాలను శక్తివంతం చేసే సందేశాన్ని తెచ్చిందన్నారు.

## తప్పిపోయిన వ్యక్తి కుటుంబానికి అప్పగింత



**నవతెలంగాణ- బడంగ్ పేట్**

మతిస్థిమితంతో తప్పిపోయిన వ్యక్తికి మాతృదేవోభవ అనాథ ఆశ్రమం వైద్యాన్ని అందించింది. తర్వాత అతన్ని కుటుంబ సభ్యులకు అప్పగించింది. పూర్తి వివరాల్లోకి వెళ్లితే.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కర్నూల్ జిల్లా, వేలుగోడ్ మండలం, రేగాడిగుడురు గ్రామానికి చెందిన వడ్డే సురేష్ బాబు (35) మతిస్థిమితంతో తప్పిపోయాడు. గత జనవరిలో హైదరాబాద్ లోయర్ ట్యాంక్ బాండ్ ప్రాంతంలో స్పృహ లేకుండా గాయాలతో పడి ఉన్నాడు. విషయం తెలుసుకొని అక్కడికి చేరుకున్న మాతృదేవోభవ అనాథ ఆశ్రమం సభ్యులు అతన్ని చేరదీసినట్లు ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు గిరి తెలిపారు. అతనికి వైద్యం అందించిన తర్వాత సోషల్ మీడియా లో పోస్ట్ చేశారు. వడ్డే సురేష్ అన్నయ్య వడ్డే స్వామి మద్దిలేటి ఆ ఆశ్రమానికి చేరుకున్నారు.ఆ ఆశ్రమం ఫౌండర్ గట్టు గిరి వడ్డే సురేష్‌ను వారి అన్నయ్య వడ్డే స్వామి మద్దిలేటికి ఆదిబట్ల ఏఎస్ఐ సి.నరసింహ సమక్షంలో అప్పజెప్పినట్లు తెలిపారు.

## మైనార్టీలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- మల్ రెడ్డి రాంరెడ్డి



**నవతెలంగాణ -ఎల్బీనగర్**

మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆ పార్టీ ఇంచార్జ్ మల్ రెడ్డి రాంరెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం ఎల్బీనగర్ నియోజకవర్గ మైనార్టీ సెల్ సెక్రెటరీ మహమ్మద్ రబ్బాని, లింగోజిగూడ డివిజన్ మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ షఫిలను నియమించారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ మక్సుద్ అలీ, లింగోజిగూడ అధ్యక్షులు మల్లారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియామక పత్రాలను మల్ రెడ్డి రాంరెడ్డి అందజేశారు. అనంతరం రాంరెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మైనార్టీలను గుర్తించి, నాలుగు శాతం రిజర్వేషన్లను కల్పించి తోడుగా ఉన్నట్లు గుర్తు చేశారు. ఇప్పుడున్న ప్రభుత్వం మాయమాటలతో మైనార్టీలను ఓట్ బ్యాంక్ కోసం వాడుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా మైనార్టీలు నిజ నిజాలు గ్రహించి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తోడ్పడాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని వర్గాలకు న్యాయం చేకూరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పన్యాల జైపాల్ రెడ్డి, మతిన్ షరీఫ్, అబ్దుల్ హమీద్, మహమ్మద్ వహిద్, ఇర్ఫాన్, పర్వేజ్, అన్వర్, నజీర్, మహమ్మద్ అఫ్సం , చిన్న, అస్లాం, ముజీబి తదితరులు పాల్గొన్నారు.

## తాజా లైమ్ వర్ణం సాంసంగ్ గెలాక్సీ ఎస్23పై మెగా ఆఫర్స్

**నవతెలంగాణ- హైదరాబాద్**

సాంసంగ్ గెలాక్సీ ఎస్ 23 తాజా, కొత్త లైమ్ వర్ణ వేరియంట్ మే 16 నుంచి అమ్మకాలు ప్రారంభిస్తుంది. సాంసంగ్ యొక్క అత్యంత ప్రీమియం స్మార్ట్ ఫోన్ కొనడానికి చూస్తున్న వినియోగదారులకు కొత్త లైమ్ వర్ణ జోడింపు మరింత ఆకట్టుకోనుంది. ప్రస్తుతానికి గెలాక్సీ ఎస్ 23 ఫాంటమ్ బ్లాక్, క్రీమ్, గ్రీన్, లెవాండర్ వర్ణాల్లో అందుబాటులో ఉంది. 50ఎంపీ ప్రధాన కెమెరాతో, 12ఎంపీ అల్ట్రావైడ్ కెమెరా, ఒక 10ఎంపీ టెలె ఫోటో కెమెరాగా ఓఐఎస్, 3ఎక్స్ ఆప్టి కల్ జూమ్తో ఫీచర్ చేస్తూ గెలాక్సీ ఎస్ 23 వస్తోంది. 12 ఎంపీ ముందు వైపు కెమెరా, సూపర్ హెచ్ డీఆర్ సాంకేతికతతో నిజమైన సినిమాటిక్ నైటోగ్రఫి వీడియోలను బదిలీ చేయగల ఏఐతో ఎస్ 23 ఫీచర్ చేస్తోంది. స్నాప్ డ్రాగన్ 8జెన్ మొబైల్ ఫ్లాట్ ఫార్మ్ గెలాక్సీ కొరకు ప్రీమియం అనుభవాలను అద్భుతమైన ఏఐ, భవిష్యత్తుకి సిద్ధంగా ఉన్న మొబైల్ గేమింగ్, ప్రపంచంలోనే వేగవంతమైన మొబైల్ గ్రాఫిక్స్ సహా ఉండేట్లు నిర్ధారించుకుంటోంది.


## ఆంధ్రప్రదేశ్ మంత్రిని సన్మానించిన రామ్మోహన్ గౌడ్



**నవతెలంగాణ-వనస్థలిపురం**

ఎల్బీనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ఆహ్వానం మేరకు మంగళవారం మధ్యాహ్నం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గౌరవ గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ బీఎన్ రెడ్డి నగర్‌లోని రామ్మోహన్ గౌడ్ నివాసానికి విచ్చేసి ఆతిథ్యం స్వీకరించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ గౌడ్ మంత్రి జోగి రమేష్ కు పూల బొకే అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఎన్ రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్, చైతన్యపురి మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి, బీఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'సోనీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి'



**నవతెలంగాణ, బడంగ్‌పేట్**

జూనియర్ పంచాయతీ సెక్రటరీ సోనీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మహేశ్వరం నియోజకవర్గం బీఎస్పీ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ మహరాజ్ డిమాండ్ చేశారు. బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కొవ్వొత్తుల ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేండ్ల నుంచి జూనియర్ పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న సోనీ తమ హక్కుల కోసం సమ్మె చేస్తుంటే..విధుల నుండి తొలగించడంతో మనస్తాపానికి గురైన సోని ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఇది కచ్చితంగా ప్రభుత్వ హత్యనే అని, వెంటనే సోనీ కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు ఆమె కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మహేష్ చారి, మహేశ్వరం నియోజకవర్గం మహిళా కన్వీనర్ ఇందుమతి, ఉపాధ్యక్షుడు నడ్డి నరసింహ, ప్రధాన కార్యదర్శి భాగ్యరాజ్, బాలాపూర్ మండల కన్వీనర్ లక్ష్మీ దాస్, మహేశ్వరం మండల అధ్యక్షులు రాజశేఖర్, ఉపాధ్యక్షుడు పవన్, బడంగ్‌పేట్ సెక్టర్ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ గుడ్ల, బాలాపూర్ బూత్ అధ్యక్షురాలు అనిత, లలిత, మధూకర్, మహేష్, అవినాష్, శివ, చంద్రశేఖర్, సరిత, రాహుల్, క్రిష్ణ, సబిత, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాయల్ ఛాలెంజ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్‌ను ఎంచుకునేందుకు ఇది సరైన సమయం

**నవతెలంగాణ- హైదరాబాద్**

అత్యంత ప్రజాదరణ పొందిన టీ 20 ఫ్రాంచైజీలు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబాయి ఇండియన్స్, సన్రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్‌‌తో రాయల్ ఛాలెంజ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ఈ క్రికెట్ సీజన్లో అధికారిక భాగస్వామిగా తన అనుబంధాన్ని ప్రకటించింది. కొనసాగుతున్న క్రికెట్ ఆట తన చైతన్యంతో, ప్రతి ఒక్క ఆటను చూసేందుకు ఆటగాళ్లకు అవసరం. ఈ ఏడాది రాయల్ ఛాలెంజ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ క్రికెట్ సీజన్తో పట్టణానికి వచ్చే వేడుకలను ప్రతి మ్యాచ్లోని బోల్డ్ మూమెంట్లను గుర్తించడం ద్వారా సీజన్లోని నయా షేర్స్ తో ప్రపంచానికి అందించడం ద్వారా ఒక మెట్టు పైకి తీసుకువెళుతుంది. ప్రతి టీమ్ నుంచి ముగ్గురు నయాషేర్స్ భారీగా గెలుపొందేందుకు నయా షేర్క్ స్పాటెడ్ అనే సరదా పోటీలో పాల్గొనమని వీక్షకులను ప్రోత్సహిస్తారు. రాయల్ ఛాలెంజ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ప్రేక్షకులకు ఆటోగ్రాఫ్ ఉన్న సరంజామా గెలుచుకునే అవకాశాన్ని ఇస్తుంది. టీ20 జట్టు ఆటగాళ్లతో కూడిన కొత్త రాయల్ ఛాలెంజ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ప్రకటనలను వీక్షకుడు గుర్తించిన ప్రతిసారీ, వారు తప్పనిసరిగా ఫోటో, స్కీన్ షాట్ తీయాలి. దాన్ని తమ సోషల్ మీడియాలో నయాషేర్ స్పాటెడ్ అనే హ్యాష్ ట్యాగ్, బ్రాండ్ హ్యాండిల్స్‌తో షేర్ చేయాలి.

## కుమారి ఝాన్సీకి బీజేపీ నాయకుల పరామర్శ



**నవతెలంగాణ- వనస్థలిపురం**

దిల్ సుఖ్ నగర్ భాగ్ ఏబీవీపీ కార్యాలయంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి కుమారి ఝాన్సీని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. ఈ మేరకు మంగళవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్‌తో కలిసి బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కుమారి ఝాన్సీని పరామర్శించారు.

## ఫీజు నియంత్రణ చట్టాన్ని ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-కాప్రా



ప్రయివేట్, కార్పొరేట్ స్కూళ్లల్లో అధిక ఫీజులు, బలవంతపు వసూళ్లను అరికట్టేందుకు వెంటనే ఫీజు నియంత్రణ చట్టాన్ని ఏర్పాటు చేసి, ఈ విద్యా సంవత్సరం నుంచే చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ బి.జె.వై.యం మేడ్చల్ మల్కాజిగిరి (అర్బన్)జిల్లా అధ్యక్షులు చల్లా ప్రభాకర్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ వినితి పత్రము అందజేశారు. రాష్ట్రంలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న అన్ని ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పవన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వరాల మహేష్, జిల్లా కార్యదర్శి నవీన్, సందీప్, పాల్గొన్నారు.

## వాటర్ డ్రైన్ పనులు ప్రారంభించిన కార్పొరేటర్

నవతెలంగాణ-మల్కాజిగిరి



ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ పరిధిలోని ఉప్పర్ గూడ సంజయ్ గాంధీ నగర్ లో రూ.13 లక్షలతో స్టామ్ వాటర్ డ్రైన్ పనులను కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ప్రజల అవసరాలను దష్టిలో ఉంచుకొని అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని, అందుకు ప్రజల సహకారం అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో డీఈ లౌక్య, ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రజినీకాంత్, నాయకులు డివిజన్ అధ్యక్షుడు సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, నహీం ఖాన్, అరుణ్, కాలని వాసులు యాదయ్య అబ్రాహం, అబ్దుల్ మజీద్, వెంకటయ్య రాములు, పద్మా చంద్రయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టాలి
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

రోడ్డు భద్రతతో పాటు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లాలోని ప్రజలందరికీ అవగాహన కల్పించి ప్రమాదాలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ విషయంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు వెళ్ళాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. మంగళవారం శామీర్ పేట్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రోడ్డు భద్రతపై రోడ్డు, భవనాలు, పంచాయతీరాజ్, జిల్లా రవాణా శాఖ, భారత జాతీయ రహదారుల సంస్థ, పోలీసు, ట్రాఫిక్ పోలీసులు, ఆర్టీసీ, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నేషనల్ హైవే ఉన్నాయని ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ఆయా శాఖలు సమన్వయం చేసుకోవాలని సూచించారు.ప్రతీ ఒక్కరు రోడ్డు నిబంధలను పాటించేలా చూడాలని, అధికారులు కూడా బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించిన ప్రాంతాలలో రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్ , సూచిక బోర్డులు, బ్లింకర్స్ వంటివి ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాలలో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, రాష్ట్ర రహదారుల ఇంజనీరింగ్ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవలసిందిగా జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు జరిగిన తర్వాత జాగ్రత్తలు తీసుకోవడం కంటే అసలు ప్రమాదాలు జరగకుండానే ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఈ విషయంలో జాతీయ రహదారి, రాజీవ్ రహదారితో పాటు పలు రహదారులపై స్పీడ్ లిమిట్స్ బోర్డులను, స్పీడ్ గన్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. అలాగే గతంలో ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరిగిన చోట్ల, రహదారుల వద్ద మూలమలుపులు, పాఠశాలలు, కళాశాలల వద్ద సిగ్నల్ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ విషయాల్లో ఇప్పటి వరకు చేపట్టిన చర్యలను సంబంధిత శాఖ అధికారులను అడిగి తెలుసుకొని వారికి పలు సూచనలు, సలహాలు చేశారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు, ట్రాఫిక్ పోలీసులతో పాటు రవాణా శాఖ అధికారులు ప్రత్యేకంగా ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, ఆర్ అండ్ బీ ఈఈ శ్రీనివాసమూర్తి, ఆర్డీవో కిషన్ నాయక్, పంచాయతీరాజ్ ఈఈ రామ్మోహన్, పోలీసు, ట్రాఫిక్, మున్సిపల్ కమిషనర్లు, జాతీయ రహదారుల సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. వానాకాలం సీజన్ ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా వ్యవసాయాధికారిణి మేరీ రేఖతో కలిసి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అధికారులతో మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి సూచనల ప్రకారం వచ్చే వానాకాలం వివిధ పంటలు కింద అవసరాల కోసం 18 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, జిల్లాలో ఉన్న టాస్క్ ఫోర్స్ బృందాలు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ అనుమానిత ప్రదేశాలలో వెంటనే శాంపిల్స్ చెక్ చేయాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలు అరికట్టడానికి అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. నకిలీ విత్తనాలను బట్ట సంచులలో తీసుకొని వస్తున్నారని, హెచ్.టి. కాటన్ పట్ల చట్టబద్ధమైన ఆమోదం లేదని, వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తనిఖీ సమయంలో టెస్ట్ కిట్స్ వెంట ఉంచుకోవాలని, రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు పాటించేలా చూడాలని తెలిపారు. విత్తన డీలర్లు దుకాణాల్లో తప్పనిసరిగా లైసెన్స్ ప్రదర్శించాలని, విత్తనాల విక్రయ బిల్లు పూర్తి వివరాలతో అందించాలని, స్టాక్ రిజిస్టర్ నిర్వహణ, ఫారం డీ సమర్పణ, లైసెన్స్ రెన్యూవల్ చేయడం, షాపు మార్పు వివరాలు లైసెన్స్‌లో నమోదు వంటి అంశాల పై



అధికారులు విత్తన డీలర్లకు, వ్యాపారస్తులకు సమాచారం అందించి సవరించేలా చూడాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో గడువు తేది ముగిసిన విత్తనాలు అమ్మడం, లైసెన్స్ లేకుండా విక్రయాలు చేపట్టడం, హెచ్.టీ పత్తి విత్తనాల అమ్మకం, లైసెన్స్ ఇతరులకు అందించి విక్రయాలు చేపట్టడం, నకిలీ విత్తనాలు ఉండటం వంటి అంశాల పట్ల ఆకస్మిక తనీఖీల సమయంలో కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. జిల్లాలో వ్యవసాయ విస్తరణ అధికారులు, , టాస్క్ ఫోర్స్ బందాలు క్షేత్రస్థాయిలో రైతుల నుంచి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ నకిలీ విత్తనాల పై చర్యలు తీసుకోవాలని చెప్పారు.

## ఆధునిక హంగులతో కొత్త పోలీస్ స్టేషన్‌ల భవనాల నిర్మాణం



- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

నూతన పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణ పనులను ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని పోలీసు శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నార్త్ జోన్ డీసీపీ చందనా దీప్తి, మహంకాళి, బేగంపేట, గోపాలపురం, సనత్ నగర్, గాంధీ నగర్, ఎస్ఆర్ నగర్ ఏసీపీలు, సీఐలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని గాంధీ నగర్, గోపాలపురం, బేగంపేట మహిళా పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరైనాయని, త్వరలోనే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అదేవిధంగా మారేడ్ పల్లి పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి కూడా నిధులు మంజూరై ఉన్నాయని, విశాలమైన భవన నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన స్థలాన్ని వీలైనంత త్వరగా సేకరించి పనులు చేపట్టనున్నట్లు వివరించారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం అన్ని హంగులతో కూడిన నూతన పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ పోలీసు స్టేషన్ ల పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం గత సంవత్సరం తన నియోజకవర్గ అభివద్ధి నిధుల నుంచి రూ. 84 లక్షలను అందజేయడం జరిగిందని తెలిపా రు. ఈ సంవత్సరం కూడా ఇంకా మరికొన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కోటి రూపాయల వరకు ఇవ్వనున్నట్లు చెప్పారు. సీఎస్ఆర్ ఫండ్, దాతలు, కాలనీల అసోసియేషన్ ల భాగస్వామ్యంతో మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని చెప్పారు. ఎంతో చరిత్ర కలిగిన బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కల్యాణం వచ్చే నెల 20 వ తేదీన నిర్వహించడం జరుగుతుందని, అవసరమైన ఏర్పాట్ల కోసం ఇప్పటి నుండే ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని అన్నారు. జులై 9వ తేదీన మహంకాళి అమ్మవారి బోనాలు నిర్వహించబడతాయని, ఈ నెలాఖరులో లేదా వచ్చే నెల మొదటి వారంలో ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం లేకుండా కృషి చేస్తున్న పోలీసు శాఖ అధికారులను మంత్రి ప్రశంసించారు.ఏసీపీలు పద్వీధర్ రావు, రమేష్, సుధీర్, యాదగిరి, మోహన్ కుమార్, ఇన్‌స్పెక్టర్ లు శ్రీనివాస్ రావు, కావేటి శ్రీనివాసులు, నాగేశ్వరరావు, లింగేశ్వర్, నేతాజీ, నరేష్, మోహన్ రావు, సైదులు, ముత్తు యాదవ్, పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.



పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని మంత్రి చామకుర మల్లారెడ్డి అన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా కీసర మండల కేంద్రం లో డెంగ్యూపై అవగాహనా ర్యాలీని ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ , జెడ్పీ వైస్ చైర్మెన్ బెస్త వెంకటేష్,కీసర ఎంపీపీ మల్లారపు ఇందిరా, కీసర సర్పంచ్ నాయకపు మాధురి , బీఆర్ఎస్ కీసర మండల అధ్యక్షుడు జలాల్ పురం సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ-మేడ్చల్

## రజక వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-నాచారం

ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని రజక వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రజక వత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు నరేష్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి ఉపేందర్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. బతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చి వత్తినే నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న రజకులకు నియోజకవర్గంలోని ప్రత్యేకమైన దోబీఘాట్‌లను ఏర్పాటు చేయాలని, ప్రతీ రజక కుటుంబానికి మొదటి ప్రాధాన్యతగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని, రజక వత్తిదారుల సొసైటీలకు ప్రభుత్వం నుంచి రాయితీలు కల్పించి లాండ్రీ, డ్రై క్లీనింగ్ దుకాణాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా రజక వృత్తిదారుల సంఘం కోశాధికారి షార్దు రవి, జిల్లా కార్యవర్గ సభ్యులు యాదగిరి, సారయ్య, రమేష్, ఆమనగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతోనే సెక్షన్ ఫోర్‌మెన్ మృతి

నవతెలంగాణ-కాప్రా



గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఎన్ఎఫ్సి టెక్నికల్ బిల్డింగ్ ఆక్సైడ్ సెక్షన్ ఫోర్ మెన్ సంఘీ శ్రీనివాస్ మృతికి ప్లాంట్ మేనేజర్ స్వాతి మోహన్, ప్లాంట్ డీజీఎంలు టీకే సిన్హా, ఎం మిశ్రా లే కారణమని మృతుడి కుటుంబ సభ్యులు, తోటి ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. మంగళవారం యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. గత కొన్ని నెలలుగా శ్రీనివాస్.. డాక్టర్ సలహా మేరకు పని వేళల్లో మార్పుల చేయాలని పలుమార్లు అధికారుల దష్టికి తీసుకెళ్లినా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. ఎన్ఎఫ్సి టెక్నికల్ బిల్డింగ్ ఆక్సైడ్ సెక్షన్ ఫోర్ మెన్ శ్రీనివాస్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి రతన్ సింగ్ తెలిపారు. శ్రీనివాస్ మతికి కారణమైనా ప్లాంట్ మేనేజర్ స్వాతి మోహన్, ప్లాంట్ డీజీఎం లు టీకే సిన్హా, ఎం మిశ్రా లపై ఉన్నత అధికారులు చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల యూనియన్ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## కాంగ్రెస్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యం

- నందికంటి శ్రీధర్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



కాంగ్రెస్‌తోనే 'బంగారు తెలంగాణ' సాధ్యమని కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. మంగళవారం మచ్చ బొల్లారం డివిజన్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన హాత్ సే హాత్ జోడో యాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో రూ 500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నారని,తెలంగాణ లో కాంగ్రెస్ గెలిస్తే ఇక్కడ కూడా సాధ్యమన్నారు. నిరుద్యోగ యువకులకు ఉద్యోగ భరోసా, డీజిల్, పెట్రోల్ చౌక ధరలకు లభించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రతీ ఇంటికి ఐక్యత, సోదర భావాన్ని తీసుకెళ్లడానికి హాత్ సే హాత్ ప్రచారాన్ని ప్రారంభించామని చెప్పారు. ప్రతీ ఒక్కరం చేయి చేయి కలిపి నడుద్దామని, తెలంగాణ ప్రజలు కలలు కనే బంగారు తెలంగాణను నిర్మిద్దామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రశేఖర్ డోలి రమేష్ డివిజన్ అధ్యక్షుడు పవన్, సీఎల్ యాదగిరి, కష్ణ గౌడ్, శ్రీనివాస్, సూర్య ప్రకాష్ రెడ్డి ,శ్రీ పాల్ రెడ్డి, పాతాలు, రవీందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, రాజు , బలరాం, వీనస్ మేరీ , ఫహీమ ,సుభాషిని విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ నిర్మాణ పనులు ప్రారంభించాలి

- కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్

నవతెలంగాణ-నాచారం



నాచారం డివిజన్ పరిధిలోని నాచారం ఓల్డ్ విలేజీలో భూగర్భ నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయని.. ఈ మేరకు పనులను వెంటనే ప్రారంభించాలని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అధికారులకు సూచించారు. మంగళవారం వార్డు కార్యాలయంలో జలమండలి డీజీఎం సతీష్, మేనేజర్ సంతోష్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచినీటిలో ప్రెషర్‌తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని.. తక్షణమే నూతన పైప్ లైన్‌లు ఏర్పాటు చేసి ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను తీర్చాలన్నారు. రాబోయే వర్షాకాలాన్ని దష్టిలో ఉంచుకొని ఇందిరానగర్ వైపు వేసిన ట్రంక్ లైన్, బాబా నగర్ ఎస్టీపీ నుంచి నల్లచెరువు వరకు ఉన్న ట్రంకు లైన్ శుభ్రం చేసి వర్షం నీరు దిగువ ప్రాంతానికి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే ప్రతిపాదనలు పంపించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, కట్ట బుచ్చి గౌడ్, చంద్రశేఖర్, షేక్ రఫీక్ పాల్గొన్నారు.

# అక్రమంగా వేసిన బోర్ సీజ్

నవతెలంగాణ-నేరేడ్ మెట్



నిబంధనలకు విరుద్ధంగా వేస్తున్న ఆరున్నర అంగుళాల బోర్‌ను మల్కాజిగిరి మండల అధికారులు సీజ్ చేశారు. మంగళవారం నేరేడ్‌మెట్ నిర్మల్ నగర్ చౌరస్తా డిఫెన్స్ కాలనీ లో ఓ వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా ఆరున్నర అంగుళాల పవర్ బోర్ నిర్మాణ పనులు ప్రారంభించారు. సమాచారం అందుకున్న మల్కాజిగిరి మండల రెవెన్యూ అధికారులు బోరును సీజ్ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఆరున్నర అంగుళాల బోర్ల నిర్మాణానికి అనుమతి లేదన్నారు. తమ అనుమతి లేకుండా ఎవరైనా బోర్ వేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు

- కార్పొరేటర్ సబితా అనిల్ కిశోర్

నవతెలంగాణ- నేరేడ్ మెట్



నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నామని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిశోర్ తెలిపారు. మంగళవారం డివిజన్ పరిధిలోని సన్ రైజ్ కాలనీలో రూ 15 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న మంచి నీటి పైపులైన్ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో ప్రజల ఇబ్బందులు గుర్తించి నీటి సమస్య పరిష్కారంపై ప్రత్యేక దష్టి సారించినట్టు చెప్పారు. అదే విధంగా మౌలిక వసతుల కల్పనకు తగిన చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం సునీల్, రమేష్, అనిల్ బీఆర్ఎస్ నాయకులు బాస్కర్, సురేశ్, పెంటన్న, మైపన్, చంద్రశేఖర్, జందార్, సోమయ్య, స్వప్న పాల్గొన్నారు.

# మిషన్ మోడ్‌లో ఉద్యోగాల భర్తీ కార్యక్రమం

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- రోజ్ గార్ మేళా ద్వారా యువతకు నియమక పత్రాలు అందజేసిన మంత్రి



నవతెలంగాణ-కంటోన్మెంట్

ఉద్యోగాల భర్తీ కార్యక్రమం ఒక మిషన్ మోడ్ లో కేంద్ర ప్రభుత్వం చేపటిందనికేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా వివిధ శాఖలలో ఉద్యోగాలు పొందిన యువతకు మంగళవారం సికింద్రాబాద్‌లోని స్వామి వివేకానంద ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఏర్పాటు చేసిన రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రి పాల్గొని నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు కూడా పాల్గొన్నారు ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో రోజ్‌గార్ మేళా జరుగుతోందని, 71 వేల మందికి అభ్యర్థులకు నియామక పత్రాల అందజేస్తున్నామని చెప్పారు. ప్రధాని మోడీ 4 నెలల క్రితం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. రాబోయే 10 నెలల్లో 10 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలని ప్రధాని మోడీ లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. ఇప్పటికే 3లక్షల 60వేల ఉద్యోగాలు భర్తీ చేశారని చెప్పారు. పూర్తి పారదర్శకతతో కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ చేస్తోందన్నరు. అయితే మరోవైపు పేపర్ లికేజీలతో కేసుల పేరుతో తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీని ఆలస్యం చేస్తు యువతను వేధిస్తోంది విమర్శించారు. కేంద్రం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు.

## ఎన్ఈఐఏహెచ్ 2వ ప్రాజెక్ట్ ప్రారంభం

నవతెలంగాణ-హైదరాబాద్

నార్త్ ఈస్టర్న్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద, హెూమియోపతి ప్రాజెక్ట్ IIలో రూ.60కోట్లతో చేపట్టిన నిర్మాణాలను కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాలు మరియు ఆయుష్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ఈరోజు ఆరు కొత్త భవనాలను ప్రారంభించారు. అనంతరం కేంద్ర మంత్రి సోనోవాల్ మాట్లాడుతూ, "ఈ ప్రాంతంలో సాంప్రదాయ వైద్యం పాత్రను మరింతగా పెంచడంలో కీలక పాత్ర పోషించగల ఈ ప్రీమియర్ ఇన్‌స్టిట్యూట్ సామర్థ్యాన్ని వారు విస్తరింపజేస్తారు" అని తెలిపారు.

# విద్యార్థినికి ఎమ్మెల్యే అభినందన



నవతెలంగాణ-కాప్రా

కాప్రా ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న షేక్ మదిహ బేగం పదో తరగతిలో జీపీఏ 10/10 ఉత్తీర్ణత సాధించగా విద్యార్థిని ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి మంగళవారం ఉప్పల్‌లోని తన నివాసంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో షేక్ మదీనా బేగం తండ్రి మహమ్మద్ అబ్దుల్ సమాద్, బీఆర్ఎస్ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి , శివకుమార్, మల్కా రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## సాంసంగ్ నుంచి సెమీ ఆటోమెటిక్ వాషింగ్ మెషిన్స్

నవతెలంగాణ- హైదరాబాద్

సాంసంగ్ 2023 సెమీ ఆటోమెటిక్ వాషింగ్ మేషీన్స్‌ను ఆవిష్కరించడం ద్వారా లాండ్రీ డేను ఒత్తిడి లేకుండా చేయడానికి సిద్ధమైనట్లు ప్రకటించింది. మృదువుగా మూసుకునే గట్టిపరచబడ్డ గాజు మూత, డ్యూయల్ మ్యాజిక్ ఫిల్టర్ వంటి ఇన్నోవేటివ్ ఫీచర్స్ ఈ కొత్త లైన్‌అప్ అప్గ్రేడ్ చేయబడింది. బట్టకి ఏ విధమైన నష్టం వాటిల్లకుండా నివారించడానికి ఈ ప్రొడక్ట్ హెక్సా స్టామ్ పుల్సెటర్తో కూడా వస్తోంది. కంటికి కనిపించని డిటర్జెంట్ మిగుళ్లు బట్టలపైన ఉండి పోయే అపాయాన్ని మ్యాజిక్ మిక్సర్ ఆపేస్తుండగా లింట్, ఫ్లఫ్, పార్టికల్స్ ని సమర్థవంతంగా డ్యూయల్ మ్యాజిక్ ఫిల్టర్ తీసేస్తుంది. తాజా శ్రేణి వాషింగ్ మెషీన్లను కొనుగోలు చేయడం ద్వారా వినియోగదారులు ప్రముఖ బ్యాంక్ క్రెడిట్, డెబిట్ కార్డ్ పై 5శాతం వరకు అదనపు క్యాష్ బ్యాక్ పొందవచ్చు. 8 కేజీ లు, 9 కేజీల ధరలు రూ.15,000, 18000 మధ్య పరిధిలో ఉండేట్టు పరిచయం చేస్తోంది. ఈ సందర్భంగా సాంసంగ్ ఇండియా కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బిజినెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మోహన్దీప్ సింగ్ మాట్లాడుతూ సెమీ ఆటోమేటిక్ వాషింగ్ మెషీన్ల కొత్త లైనప్ శక్తి సామర్థ్యాన్ని నిర్ధారిస్తూ వినియోగదారులకు ఉత్పత్తి అనుభవాన్ని మెరుగు పరుస్తుందని విశ్వసిస్తున్నామని తెలిపారు.

## విద్యార్థినులకు న్యాప్‌కిన్స్ అందజేత



**నవతెలంగాణ-ఓయూ**

ప్రొ.సులోచన, నర్సింగ్ స్కూల్ అండ్ కాలేజీ, కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ విద్యార్థినులు, ఉపాధ్యాయినులు, ఆయాలకు పునర్వినియోగించగలిగిన రుతుక్రమ న్యాప్‌కిన్‌లను అందజేశారు. అమెరికాలోని తెలుగు అసోసియేషన్ (తెల్సా) వారి సౌజన్యంతో సేకరించిన రుతుక్రమ న్యాప్‌కిన్స్‌ను దాదాపు 300 మందికి అందజేశారు. ఈ న్యాప్‌కిన్స్ ఐదేండ్ల వరకు వాడుకోవచ్చునీ, శుభ్రం చేసుకున్న తర్వాత పునర్వినియోగం చేసుకోవచ్చని ప్రొఫెసర్, చైర్ పర్సన్ తెలిపారు. విద్యార్థినులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సెక్రెటరీ డా.రాణి, చైర్పర్సన్ ప్రొ.సులోచన చేసే సేవా కార్యక్రమాలను పలు విధాలుగా కొనియాడారు. ప్రొఫెసర్ సులోచన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో తన చిన్ననాటి స్నేహితురాలు, అమెరికాలో స్థిరపడిన డాక్టర్ స్వర్ణ మురళి ఆర్థిక సాయంతో న్యాప్ కిన్స్‌లను సేకరించి ఆంధ్ర మహిళా సభ యూనిట్లన్నిటికీ పంచగలిగానని తెలిపారు.

## జూలో ఎలుగుబంటికి వైద్య పరీక్షలు




**నవతెలంగాణ-ధూల్‌పేట్**

సూర్యాపేటలోని ఓ ఇంటిల్లో వచ్చిన ఎలుగుబంటిని అటవీ అధికారులు రక్షించి, జూ పార్కులో వెటర్నిటీ వైద్యులు పరిశీలించిన అనంతరం అడవిలోకి వెళ్లారు. వివరాల్లోకి వెళితే.. గత రాత్రి 11 గంటలకు సూర్యాపేటలోని ఒక ఇంటిలో దాక్కున్న సుమారు పదేండ్ల వయస్సు గల మగ స్లాత్ ఎలుగుబంటిని ఆ జిల్లా అటవీ అధికారులు సురక్షితంగా రక్షించారు. ఎలుగుబంటి తదుపరి ఆరోగ్య పరీక్షల కోసం నగరంలోని నెహ్రూ జూలాజికల్ పార్కుకు తీసుకువచ్చారు. జూ వెటర్నరీ వైద్యులు నిశితంగా పరిశీలించిన తర్వాత అడవిలోకి విడుదల చేసేందుకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ అందజేశారు. తెలంగాణ రాష్ట్ర చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ సూచనల మేరకు 15వ తేదీ సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేట్, అమరాబాద్ టైగర్ రిజర్వ్‌లోని అడవి ప్రాంతంలో ఆ ఎలుగుబంటిని విడుదల చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న
# 44 వేల టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

- రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య
- విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడి

**నవతెలంగాణ-హిమాయత్‌నగర్**

ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 44 వేల టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయడానికి నోటిఫికేషన్ జారీ చేయాలని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ నీల వెంకటేష్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం వందలాది మంది నిరుద్యోగ అభ్యర్థులు, టీచర్లు రాష్ట్ర విద్యా శాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ పాఠశాల విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులకు నెల నెల జీతాలు తీసుకోవడం తప్ప విద్యా వ్యవస్థలోని లోపాలు, సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. అన్ని శాఖల పవర్స్ సీఎం కేసీఆర్ చేతుల్లోకి తీసుకోవడం వల్ల అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయన్నారు. ఎయిడెడ్ పాఠశాలల్లో 4,900 టీచర్ పోస్టులు, ఆదర్శ పాఠశాలల్లో 2,000, కస్తుర్బా పాఠశాలల్లో 1,500 టీచర్ పోస్టులు, ప్రభుత్వ పాఠశాలల్లో 4 వేల కంప్యూటర్



టీచర్ పోస్టులు, 10 వేల పిఈటి, 5 వేల ఆర్ట్స్, క్రాఫ్ట్ అండ్ డ్రాయింగ్ పోస్టులు, 3 వేల లైబ్రేరియన్ పోస్టులు, 4 వేల జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, 10 వేల అటెండర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఇంత పెద్ద ఎత్తున ఖాళీలు ఉన్నా ప్రభుత్వం భర్తీ చేయకుండా ఇటు విద్యార్థుల భవిష్యత్తు, అటు నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందన్నారు. పేద కులాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లను నియమించకుండా వారి అభివృద్ధికి అడ్డు తగులుతున్నారన్నారు. ఒకవైపు ప్రభుత్వం పర్మినెంట్ టీచర్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో విద్యార్థుల విద్యా ప్రమాణాలు దెబ్బ తింటున్నాయనీ, పర్మినెంట్ టీచర్లను నియమించకుండా టెంపరరీ టీచర్లకు రకరకాల పేర్లతో నియమించి విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారన్నారు. పార్ట్ టైం టీచర్లు, గెస్ట్ టీచర్లు, ఆవర్లి బెస్డ్ టీచర్లు, విద్యా వాలంటీర్లు, కాంట్రాక్టు టీచర్లు అంటూ రకరకాల పేర్లతో సంవత్సరాల తరబడి తాత్కాలిక టీచర్లను నియమించి విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నారన్నారు. దేశాన్ని అగ్ర దేశంగా రూపొందించే విద్యా వ్యవస్థను పాలకుల నిర్లక్ష్యంతో భ్రష్టు పట్టిస్తున్నారన్నారు. 7 లక్షల మంది బీఈడీ, డీఈడి, పండిట్ శిక్షణ, పిఈటి చేసిన నిరుద్యోగులు ఉద్యోగాల్లేక రోడ్ల మీద తిరుగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా సంస్థలను మూసేసి పరోక్షంగా వచ్చే రోజుల్లో కార్పొరేట్ విద్యా సంస్థలకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం పథకాలను రచిస్తుందన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలు రాష్ట్ర ప్రజలను దోచుకుని అప్పుల పాలు చేస్తున్నాయన్నారు. కార్పొరేటు కాలేజీలను క్రమబద్ధీకరించకపోతే ప్రజలే వాటిని మూసేస్తారని హెచ్చరించారు. ఈ ముట్టడి కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ నేతలు భూపేష్ సాగర్, అనంతయ్య, రాజేందర్, నానీ, రాము, నిఖిల్ పటేల్, రాందేవ్, శిరీష, లావణ్య, ఊర్మిళ, శ్రీలత, శ్రీదేవి, వాణిరెడ్డి పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధిపై కేసీఆర్ ప్రత్యేక దృష్టి



- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**నవతెలంగాణ-ధూల్‌పేట్**

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆలయాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని జియాగూడలో గల రంగనాథస్వామి ఆలయం వద్ద ఊరేగింపు కోసం నూతనంగా రూ.25 లక్షలతో తయారు చేయించిన రథాన్ని మంత్రి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో చరిత్ర గల రంగనాథస్వామి ఆలయానికి ప్రతి ఏడాదీ వైకుంఠ ఏకాదశి సందర్భంగా లక్షలాది మంది భక్తులు వస్తారనీ, వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ప్రభుత్వపరంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం, దాతల సహకారంతో ఆలయ అభివృద్ధికి అనేక చర్యలు చేపడుతూ ఆలయ విశిష్టతను మరింత పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి ఏడాదీ నిర్వహించే బోనాల ఉత్సవాలు, గణేష్ నవరాత్రులు వంటి పండుగలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని చెప్పారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు ఎంతో గొప్పవనీ, వాటిని పరిరక్షణ, పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. జూన్ 20వ తేదీన నిర్వహించే బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కల్యాణానికి లక్షలాది మంది భక్తులు వస్తారనీ, ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేయనున్నట్టు తెలిపారు. తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పే ఆషాడ బోనాల ఉత్సవాలకు కూడా రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని చెప్పారు. వాటిని కూడా ప్రశాంత వాతావరణంలో అత్యంత ఘనంగా నిర్వహించేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దైవజ్ఞశర్మ, ఆలయ పండితులు శేషాచార్యులు, బీఆర్ఎస్ గోషామహల్ నియోజకవర్గ ఇన్‌చార్జి నంద కిషోర్ వ్యాస్, మాజీ కార్పొరేటర్ మిత్ర కృష్ణ, శ్రీనివాస్ యాదవ్, ధన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## 18న జర్నలిస్టుల మహాధర్నా విజయవంతం చేయండి



- టీడబ్ల్యూజేఎఫ్ యాక్టింగ్ ప్రెసిడెంట్ పిల్లి రాంచందర్
- హెచ్‌యూజే ఆధ్వర్యంలో చార్మినార్ వద్ద ప్ల కార్డుల ప్రదర్శన

**నవతెలంగాణ-ధూల్‌పేట్**

రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్ల లేదా ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18వ తేదీన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ యాక్టింగ్ ప్రెసిడెంట్ పిల్లి రాం చందర్ పిలుపునిచ్చారు. హెచ్‌యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు మంగళవారం చారిత్రాత్మక చార్మినార్ వద్ద ప్ల కార్డులు ప్రదర్శించారు. జర్నలిస్టులకు ఇండ్లు లేదా ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇస్తామని సీఎం కేసీఆర్ పలు సందర్భాల్లో హామీనిచ్చారని గుర్తు చేశారు. ఏండ్లుగా జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్నారనీ, ప్రభుత్వం వెంటనే ఈ విషయంలో నిర్ణయం తీసుకోవాలని కోరారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఫెడరేషన్ నిర్వహిస్తున్న మహా ధర్నాకు పెద్ద ఎత్తున తరలి రావాలని జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షులు గుడిగ రఘు, విజయానందరావు, హెచ్‌యూజే నాయకులు రాజశేఖర్, సర్వేశ్, రమేష్ వీరేష్, లక్ష్మణ్, సాధత్‌అలీ, ప్రవీణ్‌కుమార్, కాలేబ్, వెంకటస్వామి, హన్స్ రాజ్, శివ, రేణయ్య, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.




## 27న కలెక్టరేట్ ఎదుట పాత పింఛన్ సాధన సంకల్ప దీక్ష

**నవతెలంగాణ-సుల్తాన్‌బజార్**

ఈనెల 27వ తేదీన హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పాత పింఛన్ సంకల్ప దీక్ష చేస్తున్నామని టీఎస్‌సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎస్.నరేందర్‌రావు అన్నారు. మంగళవారం అబిడ్స్‌లో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కోటకొండ పవన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మార్చిలో రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపులో భాగంగా కార్పొరేట్ మార్కెట్ నియంత్రణ శక్తుల చేతుల్లో బందీ అయిన సీపీఎస్ భూతాన్ని అంతం చేసి ఉద్యోగుల భవిష్యత్తు జీవితానికి భరోసా కల్పించే పాత పింఛన్ సాధన ధ్యేయంగా ఇతర రాష్ట్రాల మాదిరిగా తెలంగాణలో కూడా సీపీఎస్‌ని రద్దుచేసి ఓపీఎస్ ని పునరుద్ధించాలని కోరుతూ ఈనెల 27వ తేదీన హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయం ఎదుట పాత పింఛన్ సాధన సంకల్ప దీక్ష చేస్తున్నామనీ, ఈ దీక్షను విజయవంతం చేయడానికి హైదరాబాద్ జిల్లా సీపీఎస్ ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.

## మహిళల గుండెను పదిలంగా ఉంచే చిట్కాలు, ఉపాయాలు

- డాక్టర్ స్వాతి గోగినేని, కన్సల్టెంట్ ప్రసూతి వైద్యురాలు, గైనకాలజిస్ట్, అపోలో క్రెడిల్ అండ్ చిల్డ్రన్స్ హాస్పిటల్, జూబ్లీహిల్స్

**నవతెలంగాణ-జూబ్లీహిల్స్**

శరీరంలో రక్త ప్రసరణ పీడనం అధికంగా చాలా ఎక్కువ కాలం ఉన్నప్పుడు, అది అధిక రక్తపోటు (హై బ్లడ్ ప్రెషర్)కు దారితీస్తుంది. దానినే హైపర్‌టెన్షన్ అని కూడా పిలుస్తారు. డాక్టర్ స్వాతి గోగినేని, కన్సల్టెంట్ ప్రసూతి ఎ వైద్యురాలు, గైనకాలజిస్ట్, అపోలో క్రెడిల్ అండ్ చిల్డ్రన్స్ హాస్పిటల్, జూబ్లీహిల్స్ వారు హైపర్ టెన్షన్ డే సందర్భంగా కొన్ని విషయాలను పంచుకున్నారు. హైపర్ టెన్షన్‌ను సిస్టోలిక్ రక్తపోటు స్థాయి 140 ఎంఎంహెచ్‌జీ లేదా డయాస్టొలిక్ రక్తపోటు స్థాయి 90 ఎంఎంహెచ్‌జీగా నిర్వచించబడింది. దేశం మొత్తం జనాభాలో 24 శాతం మంది పురుషులు, 21.3 శాతం మంది స్త్రీలు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో 33 నుంచి 40 శాతం మంది అధిక రక్తపోటుతో బాధపడుతుండగా, అదే గ్రామీణ ప్రాంతాల్లో 12 నుంచి 17 శాతంగా ఉన్నది. ప్రపంచవ్యాప్తంగా చూస్తే 24.8 శాతం మంది మహిళలు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారు. తెలంగాణలో 26.1 శాతం మంది మహిళలు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారు. మహిళల్లో అధిక రక్తపోటు సమస్యను తరచుగా తక్కువగా అంచనా వేయడంతో పాటు సరిగా గుర్తించడం లేదు. హైపర్‌టెన్షన్‌తో బాధపడుతున్న వ్యక్తుల్లో కేవలం 14.5 శాతం మంది మాత్రమే చికిత్స పొందుతున్నారు. అధిక రక్తపోటు ఎల్లప్పుడూ లక్షణాలను అనుసరించదు. మైకంగా ఉండడం, చర్మం ఎర్రబడటం వంటివి దీని సాధారణ లక్షణాలు. ఎక్కువగా తినడం, ఊబకాయం, కుటుంబ చరిత్ర, పొగాకు లేదా మద్యం సేవించడం వంటి ఒత్తిడి సంబంధిత అలవాట్లు మహిళల్లో అధిక రక్తపోటుకు దారితీసే ప్రమాద కారకాలుగా ఉంటాయి. మూత్రపిండాల వ్యాధి, డయాబెటిస్ మెల్లిటస్, స్లీప్ అప్నియా వంటి దీర్ఘకాలిక ఆరోగ్య పరిస్థితులు అధిక రక్తపోటుకు దారితీయవచ్చు. గర్భం అనేది గుండెకు ప్రకృతి పెట్టే ఒత్తిడి పరీక్ష. గర్భధారణ సమయంలో ఏర్పడిన ఆరోగ్య సమస్యలు, ఆ తర్వాత క్రమంగా మాయమైనప్పటికీ, మీ గుండెకు రాబోయే ఇబ్బందిని సూచిస్తాయి.



చాలా మంది మహిళలు ప్రసవానంతరం 12 నెలలలోపు వారి పూర్వ బరువును తిరిగి సాధించలేరు. ఇది వారి గుండె సంబంధిత సమస్యల ప్రమా దాన్ని కూడా పెంచుతుంది. గాఢమైన నిద్ర అనేది అధిక రక్తపోటును, హృదయ స్పంద న రేటు తిరిగి సాధారణ స్థితికి చేరుకునేలా చేస్తుంది. నిద్రలే మి సమస్య రక్తపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. ఎక్కువ సమయం నిశ్చల జీవనశైలి కూడా రక్తపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక రక్తపోటుకు చికిత్స చేయకుండా అలానే వదిలేస్తే, తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. అధిక రక్తపోటుతో బాధపడే స్త్రీలలో కంటి చూపునకు సంబంధించిన సమస్యలు పెరిగే అవకాశం ఉంది. వారు పక్షవాతం లేదా మూత్రపిండ వైఫల్య సమ స్యకు గురవుతారు. ఇతర వ్యాధుల కంటే గుండె జబ్బులే మహిళలను అధికంగా బలితీసుకుంటున్నాయి.

**అధిక రక్తపోటు నివారణ, నిర్వహణ కోసం కొన్ని చిట్కాలు**

ఆహారంలో ఉప్పు తీసుకోవడం బాగా తగ్గించాలి. రోజుకు ఒక టీస్పూన్ (2400 మిల్లీ గ్రాములు) కంటే తక్కువ ఉప్పు తీసుకోవాలి. పండ్లు, కూరగాయలను ఎక్కువగా తీసుకోండి. పండ్లతో పాటు కూరగాయలను ఒక రోజులో 7 సార్లు తీసుకునేలా లక్ష్యం పెట్టుకోండి. శరీరానికి అవసరమైన సమతుల్య ఆహారం తీసుకోండి. శారీరక కదలికలు ఎక్కువసేపు ఉండేలా, తక్కువసేపు కూర్చునేలా అలవాటు చేసుకోవాలి. శారీరకంగా ఏ పని చేయకుండా ఉండొద్దు. మీరు ఆనందించే, మీ జీవనశైలికి సరిపోయే కార్యాచరణను ఎంచుకోవాలి. రోజుకు ఒక 30 నిమిషాలుగా లక్ష్యం పెట్టుకోవాలి. ఆరోగ్యకరమైన బరువును సాధించాలి. నడుము చుట్టుకొలత 88 సెం.మీ కంటే తక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఒత్తిడిని నిర్వహించండి. మీపట్ల శ్రద్ధ వహించే వారితో సన్నిహితంగా ఉండండి. తగినంత నిద్రను పొందండి. రక్తంలో చక్కెరను నియంత్రించండి. రక్తపోటును క్రమం తప్పకుండా పర్యవేక్షించుకోండి. నమోదు చేయండి. వైద్యులు సూచించిన విధంగా మీ మందులను క్రమం తప్పకుండా తీసుకోవాలి.

## మహిళా వ్యతిరేక ముఖాన్ని బట్టబయలు చేసిన బీజేపీ

- ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ జాతీయ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కె.రజని
- మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ దిష్టి బొమ్మ దహనం

**నవతెలంగాణ-హిమాయత్‌నగర్**

బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ వంటి లైంగిక నేరస్తులకు రక్షణ కల్పిస్తూ బీజేపీ తన మహిళా వ్యతిరేక ముఖాన్ని బట్టబయలు చేసిందని భారత జాతీయ మహిళా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కె.రజని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ పాలనలో దేశంలోని ఆడపిల్లలకు భద్రత లేదన్నారు. మహిళా రెజ్లర్లపై లైంగిక దోపిడీకి పాల్పడ్డ బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హిమాయత్ నగర్ "వై" జంక్షన్ వద్ద మహిళా సమాఖ్య రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి, బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. అంతకు ముందు పోలీసులు ప్రదర్శనను అడ్డుకుని బలవంతంగా దిష్టి బొమ్మను లాక్కున్నారు. పోలీసులు మహిళా సమాఖ్య నేతల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాటలు జరిగాయి. మహిళా సమాఖ్య కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేసి రాస్తా రోకో చేస్తామని హెచ్చరించడంతో పోలీసులు తగ్గి దిష్టి బొమ్మను తిరిగి ఇచ్చివేయడంతో వారు తమ నిరసనను కొనసాగించారు. ఈ సందర్భంగా కె.రజని మాట్లాడుతూ న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఒలింపిక్, కామన్వెల్త్ గేమ్స్ పతక విజేతలైన మహిళా రెజ్లర్లు నెల రోజులుగా ఢిల్లీ విధుల్లో ధర్నా నిర్వహించడం అవమానకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై ఎఫ్ఐఆర్ దాఖలు చేయడానికి మహిళా రెజ్లర్లు సుప్రీంకోర్టు తలుపులు తట్టాల్సి వచ్చిందనీ, ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినా ప్రధాని మోడీ, హోం శాఖ మంత్రి అమిత్ షా ఒత్తిడితో ఢిల్లీ పోలీసులు బ్రిజ్ భూషణ్‌ను అరెస్ట్ చేయడం లేదన్నారు. బ్రిజ్ భూషణ్ సింగ్‌పై వచ్చిన తీవ్ర



మైన అభియోగాలపై చర్యలు తీసుకోవడంలో విఫలమవ్వడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం ద్వంద వైఖరిని ఖండించారు. బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై చర్య లు తీసుకోవాలని ఆందోళన చేస్తున్న మహిళా రెజ్లర్లకు పూర్తి సంఘీభావం తెలుపుతూ వారికి న్యాయం జరిగే వరకు ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తుందని ఆమె తెలిపారు. ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఉస్తెల సజన, నేదునూరి జ్యోతి మాట్లాడుతూ శక్తివంతమైన నేరస్తులను బీజేపీ తమ స్వార్థ ప్రయోజనాలను కాపాడుతుందన్నారు. 'బేటీ పఢావో-బేటీ బచావో', మహిళలు, బాలికలకు 'సాధికారత' అనే మోడీ ప్రభుత్వ నినాదాలు బూటకాలు అని బహిర్గతం అయ్యాయన్నారు. 100వ మన్ కి బాత్ లో ప్రధాని మోడీ ఆడ బిడ్డలను ప్రోత్సహించడం గురించి మాట్లాడుతున్నారనీ, మరోవైపు రేపిస్టులు, నేరస్థులకు రక్షణ కవచంగా వ్యవహరిస్తున్నారన్నారు. బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను కేంద్ర ప్రభుత్వం వెంటనే అరెస్టు చేయాలనీ, ఎఫ్ఐఆర్‌లలో ఒకటి పోక్సో చట్టాన్ని ప్రయోగిస్తున్నందున ఎఫ్ఐఆర్‌లపై చర్యలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రదర్శనలో ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ సీనియర్ నాయకురాలు పి.ప్రేమ్ పావని, పోటు కళావతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్.ఛాయాదేవి, కోశాధికారి లక్ష్మి, నేతలు పడాల నళిని, చంద్రకళ, మల్లేశ్వరి, కోటమ్మ, పద్మ, మల్లవ్వ, రాజేశ్వరి, ఫామీద, రెహానా, మంజుల, ఇందిరా పాల్గొన్నారు.

## రూ. 1.21 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**నవతెలంగాణ-సిటీబ్యూరో**



ఖైరతాబాద్ జోన్ జూబ్లీ హిల్స్ సర్కిల్ బంజారాహిల్స్‌లో రూ.1.21 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మంగళవారం శంకుస్థాపనలు చేశారు. ప్రేమ్‌నగర్ కారంపూడి బస్తీ బల్కాపూర్ నాలా వరకు రూ.77లక్షలతో నిర్మించనున్న ఆర్‌సీసీ బాక్స్ డ్రెయిన్ నిర్మాణ పనులు, బంజారాహిల్స్ ఉదయ్‌నగర్ మెయిన్ రోడ్డులో రూ.12 లక్షలతో నిర్మించనున్న వీడీ సీసీ రోడ్లు, ఉదయ్ గర్‌లో రూ.20 లక్షలతో నిర్మించనున్న వీడీసీసీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.32 లక్షలతో బంజారాహిల్స్ డివిజన్‌లో నిర్మించిన దోబీఘాట్, బోరు, గది నిర్మాణాన్ని ప్రారంభించారు. దీని ద్వారా 1500 మంది ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ విజయ్ కుమార్, డీ.సీ.రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

**ఎన్‌బీటీ నగర్‌లో పైప్ లైన్ పనులను సత్వరమే పూర్తి చేయాలి**

బంజారాహిల్స్ ఎన్‌బీటీ నగర్‌లో రూ.కోటి అంచనా వ్యయంతో చేపట్టిన తాగునీటి పైపులైను పనులను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్‌బీటీ నగర్‌లో రెండు కిలోమీటర్ల మేర వాటర్ వర్క్స్ ద్వారా చేపట్టుతున్న పైపు లైన్ పనులను సత్వరం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పైపు లైన్ పనులు సకాలంలో పూర్తి కానందున ప్రజలకు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారనీ, మెన్ మెటీరియల్ పెంచి అతి తొందరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. పైప్ లైన్ పనులు పూర్తయిన తర్వాత వెంటనే సీసీ రోడ్డు పనులు చేపట్టాలని మేయర్ జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. మేయర్ వెంట వాటర్‌వర్క్స్, జీహెచ్‌ఎంసీ ఖైరతాబాద్ జోన్ ఈఈ తదితరులు ఉన్నారు.

## సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రిగా ప్రకటించాలి



- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ

**నవతెలంగాణ-అడిక్‌మెట్**

కర్నాటక ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ సిద్ధరామయ్యను ముఖ్యమంత్రిగా ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ అన్నారు. విద్యానగర్ బీసీ భవన్‌లో బీసీ నాయకుల సమావేశంలో ఎర్ర సత్యనారాయణ మాట్లాడారు. బహుజన వర్గాల నేత దేశవ్యాప్తంగా 9శాతం ఉన్న సామాజిక వర్గ ప్రతినిధి, ఆ ప్రాంతంలో మూడో అతిపెద్ద సామాజిక వర్గ ప్రాతినిధ్యం గల కాంగ్రెస్ చరిత్రలో అత్యుత్తమ ముఖ్యమంత్రిగా పేరు పొందిన వ్యక్తి ఓటేసిన 44 శాతం మందిలో 40 శాతం మంది ఆయన పేరు మీదనే ఓటేశారని ఒపీనియన్ సర్వేలో వెల్లడైన వ్యక్తి సిద్ధ రామయ్యనే ముఖ్యమంత్రిగా ప్రకటించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేస్తుందని తెలి పారు. సోషల్ బేస్, మాస్ బేస్ లేని వాళ్ళనే కేవలం డబ్బున్న ఆధిపత్య వర్గాల ఒత్తిడికి లొంగి తప్పుడు నిర్ణయం తీసుకుంటే కాంగ్రెస్‌కు దేశవ్యా ప్తంగా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ గెలుపునకు సిద్ధ రామయ్య ముఖ్యమంత్రిగా చేసిన పనితీరుకు అనుకూల ప్రజాభిప్రాయ సేకరణగా గుర్తింపు పొందిన ఈ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా కోల్పోయిన ప్రతిష్టను ఒక్కసారిగా ఇనుమడింప చేసుకున్న కాంగ్రెస్, దానికి కారణమైన వ్యక్తులకు గౌరవం ఇవ్వకపోతే మరో చారిత్రక తప్పిదం అవుతుందనీ, దానికి ప్రతిఫలం కూడా తక్షణమే ఉంటుందని తెలిపారు. తెలంగాణలో గెలవాలను కుంటున్న కాంగ్రెస్‌కు కూడా తక్షణమే ఈ బహుజన వాణి బాధ్యతను తీసుకుని అనుకూల ఫలాలు పొందాలని సూచించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, సుధాకర్, వేముల రామకృష్ణ, మహేష్, అనంతయ్య, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కొవిడ్ వారియర్స్ సేవలు మరువలేనివి



- తెలంగాణ మెడికల్ అండ్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కె.శశశ్రీ

**నవతెలంగాణ-సుల్తాన్‌బజార్**

కరోనా సమయంలో తమ ప్రాణాలను లెక్కచేయకుండా రోగులకు వైద్య సేవలు అందించిన కోవిడ్ వారియర్స్ సేవలు మరువలేనివని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఉమెన్ ఎంపవర్మెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కె.శశి శ్రీ అన్నారు. మంగళవారం కోఠిలోని కార్యాలయంలో తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఉమెన్ ఎంపవర్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కరోనా సమయంలో రోగులకు వైద్య సేవలు అందించిన కోవిడ్ వారియర్స్‌ను మెమెంటో, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా శశి శ్రీ మాట్లాడుతూ కరోనా సమ యంలో రోగులకు సేవలు అందిస్తూ కొంతమంది నర్సులు ప్రాణాలు కోల్పోయారనీ, మిగతావారు కరోనా బారిన పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారనీ, అయినా నర్సులు, రోగులకు వైద్య సేవలు అందించారని చెప్పారు. వారి కుటుంబ సభ్యులను కూడా ఈ సందర్భంగా సన్మానించామని చెప్పారు. తమ అసోసియేషన్ సేవా కార్యక్రమాలతో పాటు వైద్య శాఖలో విశేష సేవలు అంది ంచిన వారిని సన్మానించడంతోపాటు వారికి అండగా ఉంటుందన్నారు. ప్రధాన కార్యదర్శి టి.విజయనిర్మల మాట్లాడుతూ ఫ్లోరెన్స్ నైటింగేల్ సేవలు సజీవంగా ఉన్నాయన్నారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ బాటలో నర్సింగ్ వృత్తిని ఎంచుకున్న వారు పయనించాలని చెప్పారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి. విజయ నిర్మల, కోశాధికారి స్ఫూర్తి, సంయుక్త కార్యదర్శి డాక్టర్ షీలారాణి. కెజపుష్ప మేరీ, ఈసీ మెంబర్లు సీహెచ్ లావణ్య కె.కళావతి, బి.ప్రశాంతి, ఈ.లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## సబితా ఇంద్రారెడ్డిని కలిసిన యూసీటీఏ ప్రతినిధులు

**నవతెలంగాణ-ఓయూ**



రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నివాసంలో మంత్రిని కలిసి రాష్ట్రంలో జూనియర్ లెక్చరర్స్, డిగ్రీ లెక్చరర్స్, పాలిటెక్నిక్ లెక్చరర్లన్ని క్రమబద్ధీకరించడాన్ని స్వాగతిస్తున్నామనీ, ఏండ్లుగా చాలి చాలని జీతాలతో యూనివర్సిటీల్లో ఒప్పంద పద్ధతిన పని చేస్తున్న అధ్యాపకులఅందరినీ క్రమబద్ధీకరించాలనీ, యూనివర్సిటీల్లో సెల్ఫ్-ఫైనాన్స్ ఒప్పంద అధ్యాపకులు, బడ్జెట్ కోర్సుల ఒప్పంద అధ్యాపకులు అని వేరువేరుగా కాకుండా అందరిని ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చి సమన్యాయం చేయాలని సెల్ఫ్ ఫైనాన్స్ అధ్యాపకులు మంత్రిని కోరారు. మంగళవారం యూనివర్సిటీ అధికారుల సూచన మేరకు వివిధ అడ్మినిస్ట్రేషన్ పనులు కూడా చేస్తున్నామనీ, సెల్ఫ్-ఫైనాన్స్ కోర్సులు యూనివర్సిటీల అభివృద్ధికి పట్టుకొమ్మలనీ, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాటు పడుతున్నామనీ, సెల్ఫ్-ఫైనాన్స్ కోర్సుల్లో నియమితమైన ఒప్పంద అధ్యాపకులకు అన్ని అర్హతలు ఉన్నాయనీ, యూనివర్సిటీలో మిగతా అధ్యాపకుల మాదిరిగానే ఇంటర్వ్యూ ఎదుర్కొని నియామకం జరిగిందనీ, సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చెయ్యాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సబిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఉన్నత విద్యా మండలి అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో యూసీటీఏటీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపెల్లి వెంకటేశం (ఉస్మానియా విశ్వవిద్యాలయం), సత్యం అరగోకుల, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, యాదయ్య కిరణ్, శేఖర్‌రెడ్డి, శ్రవంతిరెడ్డి, పర్వతాలు, ఉస్మానియా యూనివర్సిటీ, మహిళా యూనివర్సిటీ (కోటి), కాకతీయ విశ్వవిద్యాలయం, పాలమూరు యూనివర్సిటీ, మహాత్మా గాంధీ యూనివర్సిటీల ప్రతినిధులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణలోనే అమలు

- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

**నవతెలంగాణ-అడిక్‌మెట్**



దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణలోనే అమలు చేస్తున్నారని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. మంగళవారం ముషీరాబాద్, హిమాయ త్‌నగర్ మండల పరిధిలోని 74 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులనుగాంధీనగర్ డివిజన్లో జవహర్ నగర్ కమిటీ హాల్లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాంధీనగర్, కవాడిగూడ, ముషీరాబాద్, రాంనగర్ కార్పొరేటర్‌లు పావని వినయ్ కుమార్, రచన శ్రీ, సుప్రియ నవీన్ గౌడ్, రవిచారితో కలిసి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిల భారం తగ్గిందని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దు అనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిమాయత్‌నగర్ తహసీల్దార్ చంద్రకళ, బీఆర్ఎస్ నాయకులు జైసింహ, ముచ్చకుర్తి ప్రభాకర్, కవాడిగూడ, ముషీరాబాద్, డివిజన్ అధ్యక్షులు వల్లాల శ్యామ్ యాదవ్, నర్సింగ్ ప్రసాద్, కొండ శ్రీధర్ రెడ్డి, ఆకుల అరుణ్, శ్రీనివాస్ యాదవ్, నందికంటి గోపాల్, రాజశేఖర్ గౌడ్, సాయి, రాజేష్, శ్రీకాంత్, శ్రీధర్ రెడ్డి, జగదీశ్, దామోదర్, ఎర్రం శ్రీనివాస్ గుప్త, బీజేపీ నాయకులు వినయ్ కుమార్, జి.వెంకటేష్, పరిమల్, తదితరులు పాల్గొన్నారు.

## జీడిమెట్ల అపురూప కాలనీలో చిరుత కలకలం



**నవతెలంగాణ - కుత్బుల్లాపూర్**

జీడిమెట్లలోని అపురూప కాలనీలో చిరుత సంచారం కలకలం రేపుతుంది . ఈనెల 13వ తేదీ శనివారం అర్ధరాత్రి వేళలో అపురూప కాలనీలో చిరుత పులి సంచరిస్తున్నట్టు ఓ ఇంటికి అమర్చిన సీసీ కెమెరాల్లో నిక్షిప్తమైంది. అలాగే సోమవారం రాత్రి కూడా అదే ప్రదేశంలో చిరుత సంచరించడంతో కాలనీవాసులు భయాందోళన చెందుతున్నారు. అటవీ అధికారులకు సమాచారం వెళ్లడంతో వారు మంగళవారం అపురూప కాలనీకి చేరుకొని అప్రమత్తంగా ఉండాలని కాలనీవాసులకు సూచించారు.

## దొడ్ల శ్రీనివాస్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**నవతెలంగాణ - కుత్బుల్లాపూర్**

సూరారం 129 డివిజన్ బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్, రాజీవ్ గాంధీ నగర్ వెల్ఫర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దొడ్ల శ్రీనివాస్ మంగళవారం తన పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానందను పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా ఆయనను ఎమ్మెల్యే శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

- పదేండ్లలో జిల్లాలో సాధించిన విజయాలు, అభివృద్ధిపై శాఖలు పూర్తి సమాచారం కలిగుండాలి
- అధికారులతో సమీక్షలో కలెక్టర్ అమోయ్ కుమార్



**నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించేలా జిల్లాలోని అన్ని శాఖలు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఈ విషయంలో ఆయా శాఖలు చేపట్టిన అభివృద్ధి, విజయాలకు సంబంధించిన కార్యక్రమాలకు సంబంధించి పూర్తి వివరాలను ఇప్పటి నుంచే రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ జిల్లా అధికారులకు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి జూన్ 2వ తేదీన తొమ్మిదేండ్లు పూర్తి చేసుకుని 10 వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్నామని.. ఈ నేపథ్యంలో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో ఆయా శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ మంగళ వారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ముందస్తు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ప్రభుత్వం ఇప్పటికే చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో పదేండ్లలో చేపట్టిన అభివృద్ధి, సాధించిన విజయాలు తదితర సమగ్ర సమాచారం జిల్లా అధికారులు సేకరించుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంతో ఘనంగా నిర్వహించేందుకు జిల్లాలో పూర్తిస్థాయిలో ఏర్పా ట్లు చేయడానికి ఇప్పటి నుంచే ముందస్తు ప్రణాళికలు రూపొందిం చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు అన్ని శాఖలు తాము సాధించిన విజయాలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని రూపొందిం చాల్సిందిగా తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, కలెక్టరేట్ ఏ ఓ వెంకటేశ్వర్లు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ ఐడీపీఎల్ పరిశ్రమను పరిరక్షించుకుందాం

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్



**నవతెలంగాణ-బాలానగర్**

బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలోని ఐడీపీఎల్ పరిశ్రమలో రూ.1000 కోట్ల నుంచి రూ.1500 స్క్రాప్ ను కేవలం రూ.68 కోట్లకే అమ్మేయడం దుర్మార్గమని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ అన్నారు. మంగళవారం దీక్షలో ఆయన మాట్లాడుతూ కొన్ని వేల కోట్లు పెట్టి మిషనరీని కొని వాటి వాల్యూను లెక్క కట్టకుండా రూ.68 కోట్లకు ప్రస్తుత జనరల్ మేనేజర్ విజయ్ కుమార్ అమ్మేయడం దుర్మార్గమని అన్నారు. విజయ్ కుమార్‌కు బీజేపీ జాతీయ నాయకునికి సంబంధాలు ఉన్నట్టు వస్తున్న ఆరోపణలు నేపథ్యంలో ఈ స్క్రాప్ దోపిడీలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశం ఉందని పూర్తి ఆధారాలు కనిపిస్తున్నాయని తెలిపారు. బీజేపీలో జాతీయ నాయకుడుగా ఉన్న ఓ పెద్ద నాయకుడి హస్తం ఉందని, ప్రభుత్వ రంగ సంస్థలను అంగట్లో సరుకులా అమ్మేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ముంబాయికి ఇచ్చిన టెండర్‌ను రద్దు చేయాలని, రిటైర్డ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అక్రమంగా టెండర్ల ద్వారా దుర్వినియోగానికి గురవుతున్న రూ.1000 కోట్ల స్క్రాప్‌ను కాపాడుకుందామని ఐడీపీఎల్ పరిశ్రమలో పనిచేసిన కార్మికులకు భరోసా నిచ్చారు. ఐడీపీఎల్ పరిశ్రమకు చెందిన భూములు కూడా ఆక్రమణలకు గురవుతున్నాయని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని భూమిని కాపాడాలని ఐడీపీఎల్ మందుల పరిశ్రమ తిరిగి పున్న ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులను, ప్రజలను వివిధ రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలను ఐక్యం చేసి కేంద్రంలోని ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థల వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. దీక్షలో బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు పాటిమీది జగన్మోహన్ రావు, కూకట్‌పల్లి ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, బాలానగర్ డివిజన్ ఉపాధ్యక్షుడు ఆకుల నరేందర్ మల్లేష్, కార్తీక్, మహేష్‌లు పాల్గొని 'సేవ్ ఐడీపీఎల్' అని నినాదాలు చేశారు.

## డెంగ్యూ వ్యాధిని నిర్మూలిద్దాం

- నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి




**నవతెలంగాణ-సిటీబ్యూరో**

జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా ప్రతీ ఆదివారం ఉదయం 10 గంటలకు 10 నిమిషాల పాటు కుటుంబ సమేతంగా ఇంటిని, పరిసరాలను శుభ్రం చేసుకోవాలని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం మేయర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా డెంగ్యూ నివారణపై మేయర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడారు. 2023 సంవత్సరానికి భాగస్వామ్య పద్ధతులను ఉపయోగించడం ద్వారా డెంగ్యూ వ్యాధిని నిర్మూలిద్దాం అనే థీమ్ నినాదంతో ఇంటింటికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇంటి పరిసరాలలో నీటి నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. ఇంటి లోపల, ఇంటి పైన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్‌లో దోమ లార్వా నిల్వ ఉండకుండా మూతలు బిగించి ఉండాలని తెలిపారు. ఇంటి పరిసరాలలో రబ్బర్ టైర్లు, డ్రమ్, ప్లాస్టిక్ వస్తువులు, పూల కుండీలలో నీటి నిల్వ లేకుండా శుభ్రం చేసుకోవాలన్నారు. పాడైపోయిన వస్తువులు, ప్లాస్టిక్, పాలిథిన్ వస్తువులలో నీరు నిల్వ లేకుండా, వీటిని దోమలకు ఆవాసయోగ్యం కాకుండా తొలగించాలని చెప్పారు. పిచ్చి మొక్కలు తొలగించి తులసి, పుదీనా, సిట్రోనెల్లా గ్రాస్, లెమన్ గ్రాస్ పెంచడం వల్ల దోమలను నివారించవచ్చని తెలిపారు. ఇంటి నుండి బయటకు వెళ్లే నీరు డ్రయినేజీలోకి, ఇంకుడు గుంతలోకి వెళ్లే విధంగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. చిన్న చిన్న పూడికలు, గుంత లను పూడ్చివేయాలని తెలిపారు. దోమల నివారణకు చెరువులలో దోమ లార్వాను నివారించేందుకు ఆయిల్ బాల్స్ వేయాలని తెలిపారు. చెరువులలోకి గంబూసియా చేపలు వదలడం దోమలను అరికట్టవచ్చన్నారు. డెంగ్యూ పాజిటివ్ కేసు నమోదు అయినచో స్ప్రేయర్ ద్వారా ఇతరులకు వ్యాపించకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వార్డు ఆఫీస్ లో టౌన్ ప్లానింగ్, వాటర్ వర్క్స్, ఎంటమాలజీ, శానిటేషన్ తదితర విభాగాల అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి డెంగ్యూ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏర్పాటు చేసిన అవగాహన పోస్టర్, కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఎంటమాలజిస్ట్ డా.రాంబాబు, జూబ్లీహిల్స్ డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్, ఖైరతాబాద్ ఎస్.ఇ రజిత, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం

- గాజుల రామారంలో భారీగా కూల్చివేతలు.
- లబోదిబోమని గుండెలు బాదుకుంటున్న బాధితులు

**నవతెలంగాణ-జగద్గిరిగుట్ట**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ పరిధి ,గాజుల రామారం డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో అక్రమార్కులు భూకబ్జాదారులు దర్జాగా పాగ వేసి పేదల నుంచి లక్షల్లో వసూలు చేసి చేతులు దులుపుకుంటున్నారు. ఈ తంతు ప్రజా అధికారుల, ప్రతినిధుల కనుసన్నలలో జరుగుతుందని సర్వత్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి.. దీనికి పేద ప్రజలే సమిధలుగా మారుతున్నారు. ఇది ఇలా ఉండగా సర్వే నెంబరు 342, 329 ,307, భారీగా అక్రమ నిర్మాణాలు వెలిశాయని తెలుసుకొని పలు పత్రికల్లో వస్తున్న వరుస





కథనాలతో అధికార యంత్రాంగం పక్కా సమాచారంతో మంగళవారం ఉదయం నుంచి కూల్చివేతలకు రంగం సిద్ధం చేసింది. 12 జేసీబీల సహాయంతో మూడు మండలాలకు చెందిన రెవెన్యూ సిబ్బంది తోపాటు, జగద్గిరిగుట్ట, జీడిమెట్ల, దుండిగల్ పోలీస్ స్టేషన్లకు చెందిన సుమారు 100 మంది పోలీసుల, అధికారులు సిబ్బంది బందోబస్తు మధ్య రెవెన్యూ సిబ్బందితో కలిసి వందలాది అక్రమ నిర్మాణాలు నేలమట్టం చేశారు. .సర్వే నెంబరు 342లో సుమారు 500, సర్వే నెంబరు 329లో ఐదు రూములను, సర్వే నెంబర్ 307లో గాలి పోచమ్మ బస్తీలో సుమారు 100 ఇండ్లను మేడ్చల్ జిల్లా ఆర్డీవో మల్లయ్య, కుత్బుల్లాపూర్ మండల తహసిల్దార్ సంజీవరావు, నేతృత్వంలో అక్రమ నిర్మాణాలుగా కూల్చివేశారు. ఒక్కసారిగా కూల్చివేతలు చేపట్టడంతో బాధితులు గుండెలు బాదు కుంటూ లబోదిబో మంటూ రోదించారు. భూకబ్జాదారుల చేతిలో పూర్తిగా మోసపోయామని కన్నీటి పర్యంతమయ్యారు. అధికారుల తీరుపై మండిపడ్డారు. కాయ కష్టం చేసుకుని పైసా పైసా కూడ పెట్టుకుని బంగారం ఇతరత్రా ఆభరణాలను తాకట్టు పెట్టి స్థలాలను కొనుగోలు చేసుకున్నామని వాపోయారు. తమ ఇళ్లను కూల్చవద్దంటూ రెవెన్యూ అధికారులను పోలీసులను మహిళలు వేడుకున్నారు. మధ్యాహ్నం వరకు నిర్మాణాలు దాదాపుగా కూల్చివేయగా మిగిలిన కొన్ని నిర్మాణాలను రెవెన్యూ సిబ్బంది బృందాలుగా టీములుగా ఏర్పడి సాయంత్రం వరకు కూల్చివేతల పరంపర కొనసాగించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ల్యాండ్ గ్రాబింగ్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేయడమే లక్ష్యం

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**నవతెలంగాణ-జగద్గిరిగుట్ట**

ప్రతి బస్తీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే కె.పి వివేకానంద అన్నారు. ఈ మేరకు మంగళవారం గాజులరామారం డివిజన్ పరిధిలో 'ప్రగతి యాత్ర'లో భాగంగా 60వ రోజు మెట్టుకని గూడ, రాంకీ, మారుతి నగర్, కృష్ణ మహాలక్ష్మీ నగర్, పెద్దమ్మ నగర్‌లలో వివిధ విభాగాల అధికారులతో పాటు స్థానికులతో కలిసి పాదయాత్ర చేస్తూ పూర్తి చేసిన సీసీ రోడ్లు, డ్రయినేజీ, మంచినీటి పైప్ లైన్ అభివృద్ధి పనులను పరిశీలించారు. అక్కడక్కడా మిగిలి ఉన్న పనులు తెలుసుకొని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం లేకుండా వాటిపై వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాగా గతంతో పోల్చితే తమ బస్తీలలో మెరుగైన సౌకర్యాలు కల్పించి అన్ని రంగాల్లో అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే కు స్థానిక ఆయాబస్తి వాసులు ఘన స్వాగతం పలికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఈ రూపాదేవి, డీజీఎం అప్పల నాయుడు, ఏఈ కళ్యాణ్, మేనేజర్ రోహిణి, సీనియర్ నాయకులు రషీద్ బైగ్, కస్తూరి బాల్ రాజ్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, నవాబ్, కమలాకర్, ఇబ్రహీం, తెలంగాణ సాయి, చందు ముదిరాజ్, చెట్ల వెంకటేష్, మూసా కాన్, నాగేష్, దిలీప్, దూలప్ప, లక్ష్మణ్, మహేష్, చిన్నా చౌదరి, ఇమ్రాన్ బైగ్, అహ్మెద్ అలీ, జునైద్, అక్బర్, నవీన్, అరుణ్, సత్యనారాయణ, సురేందర్ రాజు, సాగర్, మోహన్ నాయక్, శ్రీనివాస్, నాగరాజ్, తబసుం పాల్గొన్నారు.

## 'సబ్సిడిపై జనుము, జీలుగ విత్తనాలు'

**నవతెలంగాణ-మేడ్చల్**

మేడ్చల్ మండలంలోని రైతు వ్యవసాయ సహకార సంఘాలలో సబ్సిడిపై జనుము,జీలుగ విత్తనాలు పంపిణీ చేయనున్నట్టుగా మండల వ్యవసాయ అధికారి మద్దెల అర్చన తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ.. మండల పరిధిలోని మేడ్చల్ ప్రాథమిక రైతు వ్యవసాయ సహకార సంఘం, పూడూరులోని ఎఫ్ఏసీఎస్ కేంద్రాలలో సబ్సిడీపై పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. జనుము మొత్తం ధర 40కేజీల బస్తా సబ్సిడీపై రూ.1225, జీలుగ 30కేజీల బస్తా మొత్తం ధర రూ. 2407 సబ్సిడీపై రూ.843 లకు అందజేయనునట్టుగా వెల్లడించారు. రైతులు పాసు బుక్,ఆధార్ కార్డ్‌ల జిరాక్స్ కాపీలు అందజేసి సొసైటిలోని విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు.

## కొత్త డీజిల్‌ని ప్రారంభించిన జియో బీపీ

**నవతెలంగాణ- హైదరాబాద్**

ఇండియాలో మొట్టమొదటిసారిగా ప్రాథమిక ధరలోనే అధిక పనితీరునిచ్చే ఇంధనం-జియో-బిపి, భారతీయ కస్టమర్ల కోసం డీజిల్ ప్రమాణాలను ఉన్నత స్థాయికి తీసుకువెళుతూ యాక్టివ్ టెక్నాలజీతో తన డీజిల్ ప్రారంభాన్ని ప్రకటించింది. ఈసందర్భంగా జియో- బిపి సిఈఓ హరీష్ సి. మెహతా మాట్లాడుతూ.. ప్రతి కస్టమరు కూడా ముఖ్యమే కాబట్టి, జియో-బిపి కోసం ట్రక్కర్లు ఎల్లప్పుడూ ఒక ప్రత్యేకమైన చోటును కలిగి ఉంటారన్నారు. దాదాపు సగంమంది ట్రక్కర్ల ఆపరేటింగ్ వ్యయాలను లెక్కలోనికి తీసుకుంటూ, మొత్తం మీద వారి వ్యాపార పనితీరుపై ఫ్యూయల్ కీలకమైన ప్రభావాన్ని తాము అర్థం చేసుకుం టామన్నారు. ఫ్యూయల్ పనితీరు, ఇంజన్ నిర్వహణ చుట్టూ ఉన్న వారి ఆందోళనలను సులభతరం చేయడానికై, స్క్రాచ్ నుండి అనుకూలమైన అడిటివ్ అభివృద్ధి పరచడానికి అనేక సంవత్సరాల పాటు అత్యుత్తమ టెక్నాలజీలతో జియో-బిపి పనిచేసిందన్నారు. ఈ అడిటివ్ తో కూడిన అత్యధిక పనితీరు గల డీజిల్ ప్రత్యేకంగా భారతీయ రోడ్లపై, భారతీయ వాహనాలు, భారతీయ డ్రైవింగ్ పరిస్థితుల కోసం రూపొందించబడిందన్నారు.

## ఐడీపీఎల్ మిషనరీ విక్రయం పారదర్శకంగా నిర్వహించాలి

- సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ కార్యదర్శి పి. సత్యం



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలో మూతపడిన ప్రభుత్వరంగ ఔషధాల కంపెనీ ఐడీపీఎల్‌కు చెందిన మిషనరీ కారు చౌకగా అమ్మడంలో పెద్దఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయని సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ పలు అనుమానాలు వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పి.సత్యం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రూ. 1500 కోట్ల విలువైన మిషనరీని రూ.68 కోట్లకే ముంబయికి చెందిన కంపెనీకి కట్టబెట్టడం వెనుక భారీ అవినీతి జరిగిందని, దీని వెనుక బీజేపీకి చెందిన జాతీయ నాయకుడి హస్తం ఉందని ఆయన విమర్శించారు. పాత మిషనరీ అమ్మాలంటే అథరైజ్డ్ వెండర్స్ ద్వారా మార్కెట్ ధరకు అంచనా వేసి.. టెండర్లు పిలవాలని అవి ఏమి చేయలేదని మండి పడ్డారు. కార్పొరేట్లకు కట్టబెట్టడానికి గుట్టుగా టెండర్లను పిలిచి తక్కువ ధరకే కట్టబెట్టడాన్ని సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని సత్యం తెలిపారు. మరలా రీ-టెండర్ల ప్రక్రియ నిర్వహించి మిషనరీకి రావాల్సిన అసలైన ధర పారదర్శకంగా నిర్వహించకపోతే రానున్న కాలంలో ఐడీపీఎల్ కంపెనీ ఎదుట పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేడుతామని ఆ సంస్థ యాజమాన్యాన్ని ఆయన హెచ్చరించారు.

## నికాన్ నుంచి మిర్రర్స్ కెమెరా జెడ్ 8

**నవతెలంగాణ- హైదరాబాద్**

నికాన ఇండియా కొత్తగా జెడ్ 8 పేరుతో మిర్రర్ లెస్ కెమేరాను పరిచయం చేసింది, ఇది వీడియోలు మరియు స్టిల్స్‌లో స ఎజనాత్మకంగా నిండిన కథనాల కోసం ఉపయుక్తం గా ఉంగుంది. ఈ మిర్రర్లెస్ కెమెరా. ఫ్లాగ్షిప్ నికాన్ జెడ్ 9ని మరింత అధునీకరించి కాంపాక్ట్ మరియు పోర్టబుల్ బాడీగా మార్చడం జరిగింది. నికాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జన్ కుమార్ మాట్లాడుతూ ఈ జెడ్ 8 ఫోటోగ్రాఫర్లు మరియు వీడియోగ్రాఫర్ల కోసం రెండు ప్రపంచాల్లోని ఉత్తమమైన వాటిని అందించే హైబ్రిడ్ కెమెరా. శక్తివంతమైన ఇంకా కాంపాక్ట్ 12 బిట్ ఎన్ లాగ్తో కెమెరాలో రికె వీడియో, ప్రత్యేక ఏఎల్ ఇన్కార్పొరేటెడ్ అల్గారిథమ్తో కూడిన హై పెర్ఫార్మెన్స్ ఆటో ఫోకస్, 24బిట్ ప్రో ఆడియో క్వాలిటీ వంటి కొత్త ఫీచర్లను అందించే పూర్తి ప్యాకేజీ. స్టిల్ ఇమేజెస్, ప్రీ-క్యాప్చర్ రిలీజ్ మోడ్ ఆ నిర్ణయాత్మక క్షణాలను ఫోటోగ్రాఫర్లు క్యాప్చర్ చేయడం సులభం చేస్తుంది అని అన్నారు.

## ఇండియా ట్రావెల్ రిపోర్ట్

**నవతెలంగాణ-హైదరాబాద్**

థామస్ కుక్ (ఇండియా) లిమిటెడ్ - భారతదేశంలోని ప్రముఖ ఓమ్నిచానెల్ ట్రావెల్ సర్వీసెస్ కంపెనీ మరియు దాని గ్రూప్ కంపెనీ, ఎస్ఓటీసీ టావెల్ 3500 మంది వినియోగదారులను సర్వే చేసింది, సమగ్ర మార్కెట్‌ను భారతదేశంలోని మెట్రోలు, పూణె, చండీగఢ్, కోయంబత్తూరు వంటి మినీ మెట్రోలతో సహా కీలకమైనది. జైపూర్, ఇండోర్, తిరుచిరాపల్లి, మధురై, నాగ్‌పూర్, సూరత్, బరోడా, భువనేశ్వర్, లక్నో, మైసూర్, విశాఖపట్నం, గౌహతి, పాట్నా మొదలైన టైర్ 2-3 మార్కెట్‌లలో ఇండియా హాలిడే రిపోర్ట్ - మే 2023ని విడుదల చేయడానికి సర్వే నిర్వహించబడింది. ఒక నెల వ్యవధి మరియు కంపెనీల ఆన్‌లైన్ ఛానెల్‌ల ద్వారా నిర్వహించబడుతుంది.

## ఎంజి కోమెట్ ఎలెక్ట్రిక్ వాహనానికి బుకింగులు ప్రారంభం

**నవతెలంగాణ- హైదరాబాద్**

99 సంవత్సరాల వారసత్వంతో చిహ్నా త్మక బ్రిటిష్ ఆటోమొబైల్ బ్రాండ్ అయిన ఎంజి మోటర్ ఇండియా, పట్టణ ప్రాంత మొబి లిటీ కోసం స్మార్ట్ ఇవి అయిన ఎంజి కోమెట్ ఎలెక్ట్రిక్ వాహనం బుకిం గులు మొ దలు కావడం గురించి ప్రకటించింది. ఎంజి కోమెట్ ఇవి బుకింగుల ప్రకటనపై ఎం జీ మోటార్ ఇండియా డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ గుప్తా మాట్లాడుతూ... భార తీయ పట్టణప్రాంత వినియోగదారుల నిర్దిష్ట అవసరాలను తీర్చే ఉద్దేశ్యంతో ఎంజి కోమెట్ విద్యుత్ వాహనం అభివృద్ధి పరచబడిందన్నారు. ఎంజి వారి పరిశ్రమలో మొదటిదైన ట్రాక్ అండ్ ట్రేస్ ఫీచర్ తో, తమ కార్ బుకింగ్, స్థితిని తెలు సుకోవడానికి తమ కస్టమర్ల ఎప్పటికీ ముగిసిపోని ఇబ్బందులకు ముగింపు పల కాలని తాము లక్ష్యంగా చేసుకున్నామన్నారు.

## దేశంలో మొట్టమొదటిసారిగా...
## 21రోజుల శిశువుకు రోబోటిక్ సర్జరీ విజయవంతం

- ద్వైపాక్షిక మూత్రపిండ సమస్యతో బాధపడుతున్న శిశువును కాపాడిన సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు




**నవతెలంగాణ-సిటీబ్యూరో**

హైదరాబాద్‌లోని సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్‌లోని స్పెషలిస్టులు, సీనియర్ కన్సల్టెంట్, యూరాలజీ విభాగా ధిపతి, రోబోటిక్ సర్జన్ ప్రొఫెసర్ డాక్టర్ మల్లికార్జున రెడ్డి నేతృత్వంలో 21 రోజుల శిశువుకు సంక్లిష్టమైన పీడి యాట్రిక్ రోబోటిక్ సర్జరీ చేశారు. ద్వైపాక్షిక హైడ్రో నెఫ్రోసిస్ (మూత్రపిండాల వాపు) అని నిర్ధారణ అయిన. 3.2కిలోలున్న బేబీ అపర్ణకు (పేరు మార్చబడింది) రోబోటిక్ కిడ్నీ సర్జరీని విజయవంతంగా పూర్తి చేశారు. ఇలాంటి శస్త్ర చికిత్స విధానాన్ని రోజుల శిశువుకు నిర్వహించడం దేశంలోనే మొదటిదని డాక్టర్లు తెలిపారు.

**అత్యంత సూక్ష్మ పద్ధతిలో రోబోటిక్ శస్త్ర చికిత్స**

డాక్టర్ బాను తేజా రెడ్డి, యూరాలజీ కన్సల్టెంట్, సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్‌లోని డాక్టర్ మురళీధర్ జోషి నేతత్వంలోని బందంతో కలిసి విజయవంతమైన రోబోటిక్ పైలోప్లాస్టీ ప్రక్రియకు సహకరించారు. మినిమల్ ఇన్వేసివ్ రోబోటిక్ శస్త్ర చికిత్స విధానాన్ని పైలోప్లాస్టీ అంటారు. పుట్టుకతో వచ్చే మూత్రపిండ సమస్యలకు, ఇతర మూత్ర విసర్జన సమస్యలకు ఆటంకాలకు ఈ విధానాన్ని ఉపయో గిస్తారు. రోబోటిక్ పైలోలాస్టీలో రోబో ఒక్క పరికరాలతో శస్త్ర చికిత్స నిపుణుడు మూత్ర విసర్జనకు అడ్డంకినీ తొలగిస్తూ బ్లాడర్, కిడ్నీకి అనుసంధానగా ఉన్న ట్యూబ్‌నీ సరిచేస్తూ అత్యంత సూక్ష్మ పద్ధతిలో శస్త్ర చికిత్స చేయబ డుతుంది. ఈ శస్త్ర చికిత్స విజయవంతం అనంతరం శిశువును ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు.



**సాధారణ సర్జరీల కంటే మెరుగు: డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి**

శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడారు. రోబోట్-సహాయక పైలోప్లాస్టీ అనేది పిల్లలలో సవాలుతో కూడుకున్న ప్రక్రియ అని తెలిపారు. చిన్న పిల్లల్లో శరీర నిర్మాణ సంబంధమైన సందర్భాలలో సర్జరీ అవసరముంటుదన్నారు. రోబోటిక్ టెక్నాలజీ త్రీ-డైమెన్షల్ విజువలైజేషన్, మోషన్ స్కేలింగ్, ట్రిమర్ ఫిల్టరింగ్, ఎర్గోనామిక్ సీటెడ్ పొజిషన్‌తో పాటు రిస్టెడ్ ఇన్‌స్ట్రుమెంట్ మోషన్ సాధారణ సర్జరీల కంటే మెరుగ్గా ఉంటుదన్నారు. సాంప్రదాయ శస్త్రచికిత్సతో పోలిస్తే, రోబోటిక్స్ శస్త్రచికిత్స అనంతర పిల్లలు త్వరగా కోలుకుంటారన్నారు.

**75కు పైగా పీడియాట్రిక్ రోబోటిక్ సర్జరీలు: డాక్టర్ ప్రభాకర్**

రోబోటిక్ సర్జరీ అనేది అత్యంత క్లిష్టమైన మానవ శరీరంలో చేసే (మినిమల్లీ ఇన్వాసివ్ సర్జరీ) అత్యంత అధునాతన పద్ధతి అని ఆస్పత్రి ఆర్.సీ.ఓ.ఓ డాక్టర్ ప్రభాకర్ తెలిపారు. గతంలో రోబోట్-సహాయక శస్త్రచి కిత్సలు చిన్నపిల్లల వైద్యంలో చేయడం సాంకేతికంగా కష్టంగా ఉండేదని, కానీ వైద్య రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పుతో ట్రెండ్ మారిందని పేర్కొన్నారు. సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో, ఇప్పటి వరకు 75కుపైగా పీడియాట్రిక్ రోబోటిక్ సర్జరీలు విజయవంతంగా నిర్వహించి 100 శాతం ఫలితాలు సాధించా మన్నారు. ఆస్పత్రిలో అనుభవజ్ఞులైన సర్జనులచే శస్త్రచి కిత్సలు జరుగుతున్నాయని తెలిపారు. తక్కువ నొప్పితో పాటు రోగి వేగంగా కోలుకోవడానికి, సిటిజన్స్ వైద్య సిబ్బంది అత్యంత సంక్లిష్టమైన రోబోటిక్ అసిస్టెడ్ యూరాలజికల్ సర్జరీలను అందిస్తున్నామనారు. అనుభవజ్ఞులైన, నైపుణ్యం కలిగిన సిటిజన్స్ వైద్య బందాల ద్వారా రోగులకు అత్యాధునిక సాంకేతికత, సంపూర్ణ వైద్య విధానాన్ని అందించడానికి వైద్యులు ముదుంటారన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE AT KOTHAGUDEM**
**I.P.NO. 05 OF 2017**

BETWEEN:
Rayala Anusha .....Petitioner
AND
New life Medi needs, Kamareddy and 50 others ....Respondents

**NOTICE**

To,
R.1: New Life Medi Needs, H.No.2-1-78 , Bharath Road, Kamareddy Town and District
R.4: Sarvesh Enterprises Pharma ceuticals and surgical distributors, H.No.6-G-331/3. 6 and 37,G.P Part-B, 1st floor, S.V. Complex, Sanjee vaiah nagar Colony, Tadbund Cross Road,Secunderabad.
R.8: Tharaka Pharmaceuticals H.No.1-1-1075, Street NO.5, Line No.2, Siddardha Nagar, Kazipet, Warangal.
R.14: Ajantha Pharma Distributors, H.N0.1-2-3313, Ground floor, Gagan mahal Road, AdiRadha Rani Nursing home, Domalaguda, Hyderabad.
R.17:Maruthi Enterprises Claries, Ostuka Pvt., Ltd., Sy.N0.22, Block NO.4, H.N0.2-4-135, Opposite to Hanuman Temple, Tadband, Secunderabad.
R.18:Sri Laxmi Narasimha Medical, Door No.2-1-78, Bharath Road, Kama Reddy,
R.19:Anand Enterprises, H.N0.27 and 28, Prashanth towers, near Sri Sairaja Theater, Mushirabad, Hyderabad.
R.27: Sri Pavithra Agencies, H.N0.16-10-1/D, Race Course Road, Malakpet, Hyderabad.
R.30:R.K Surgical, H.No.6-5-8/105-D, Ground Floor, Gadwal Compou nd, behind Kamath Hotel, Nampalli Station Road, Hyderabad.
R.31:Eswarii Enterprises, H.No.9-96/17, Plot No.135, NTR Statue, Laxminagar Colony, Boduppal, Hyderabad.
R.32:Sri Sai Vinayaka Pharma, Door No.3-11-483/1, Shivaganga Colony, L.B.Nagar, Opposite to Karur Vysya Bank, Hyderabad.
R.33: Sri Venkata Raghuvendra Enter prises, Door NO.9-2-44, near Vinodha Mahal, Old Club Road, Khammam.
R.43:M/s Sri Ram Chits, M.G. Road, Kothagudem, Rep., by Divisional Manager
R.44:Sri Sai Medical, BCM Road, Morempalli Banjar, Burgampahad Mandal.
R.51: M/s ERR Chits, MG Road, Opposite to Vasundara Shopping Mall, Kothagudme Town and Mandal.

Please take notice that the above I.P is filed by the petitioner to declare the petitioner as an insolvent and discharge her of petition a schedule debts and discharge the petitioner of her debts on separate petition on adjudication of above I.P against all of you. That the above I.P is posted to **02.06.2023** for all of your appearance. That all of you shall appear before the above said Hon'ble Court on **02.06.2023** at **10:30 AM** in person or through pleader, in your default, the matter may be adjudicated by the Hon'ble Court in your absence.

(By order of the Court)
**ARIKALA RAVI KUMAR**
ADVOCATE-DISTRICT COURT
Kothagudem KOTHAGUDEM.
Dt. 16-05-2023 Cell : 94401 61575

**IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT : NALGONDA**
**O.S. No. 223 OF 2021**

Between:
Anasuya Nannuri
Rep. by its G.P.A.
S. Shekhar Reddy ......Plaintiff
AND
Nannur Radha & others .....Defendant

To
Ch. Madhulika W/o. Narsimha Reddy, Aged 45 years, Occ: Household, Defendant No.2 R/o. H.No.3-14-49/110, Shubodaya Colony, Sumana Residency, Mansoorabad, Hyderabad.

Please take notice that the above suit for partition filed by the plaintiff against all concern, the above suit is posted on 02-06-2023. You is defendant No.2 has to attend before the Hon'ble Court at 10:30 AM on 02-06-2023 in person or through advocate, failing which the matter will be decided on merits.

**// BY ORDER OF THIS COURT//**
**G.MADHUKAR RAO**
**Advocate, Nalgonda**
Cell No. ,9440107938

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలంగా సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, నా క్లయింట్స్ వారి శాఖల్లో ఒకటి వనస్థలిపురం, హైదరాబాద్ వద్ద కలిగియున్నారు. వారు గుండ అనురాధ తండ్రి తాలుమంచి వీరస్వామి లింగం భర్త గుండ సునీల్ కుమార్కు ముందస్తుగా రుణం పరిగణించు ప్రతిపాదిస్తున్నారు మరియు రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ (మం) సాహెబ్‌నగర్ కలాన్ గ్రామం వద్దగల ఆర్ సిసి లో గ్రౌండ్ ఫ్లోర్‌లో 383చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియున్న సర్వే నం. 201లో, 150 చ.గ.లు లేదా 125చ. మీ. ల విస్తీర్ణం కలిగియున్న వనస్థలిపురం రెసిడెన్షియల్ కాంప్లెక్స్ (ఇనం. 6-2-39, పిటిన్ నం. 1030603217) యొక్క ఫేజ్-1 లో ఎల్.ఐ.జి. క్యాటగిరి లో ఇంటి నం.బి-39 మొత్తం భాగం సంబంధించి, వారి రుణ దరఖాస్తు నం. 700122000592'.కు ఇది నా క్లయింట్స్ ద్వారా ప్రాతినిధ్యం వహిస్తూ, దిగువ ఒరిజినల్ లింకు పత్రంను పోగొట్టుకోబడినారు మరియు లభించలేదు అనగా., సేల్ డీడ్ నం.3598/1998 తేది: 21.7.1998. ఎస్ఆర్ హైదరాబాద్ ఈస్ట్, దాని అధీకృత అధికారిచేత ప్రాతినిధ్యం వహిస్తున్న హైదరాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీచే నిర్వహిస్తూ, దయచు మంజుల భర్త డి. యాదయ్య పేరున రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ (మం) సాహెబ్‌నగర్ కలాన్ గ్రామం యొక్క సర్వే నం.201 లో వనస్థలిపురం రెసిడెన్షియల్ కాంప్లెక్స్ యొక్క ఫేజ్-1 లో ఎల్.ఐ.జి. క్యాటగిరి లో 150చ.గ.ల విస్తీర్ణపు ఇ.నం.బి-39కు సంబంధించలేదు. ఏదేని వ్యక్తి లేదా క్లయిమెంట్ విషయంలో, సదరు ఒరిజినల్ పత్రం స్వాధీనం కలిగియున్న విషయంలో, దానిని ఈ ప్రకటన ఏ ప్రచురణ తేది నుండి 15 రోజుల్లోగా మాకు అప్పగించగలరు. విఫలం చెందిన ఏదైతే నా క్లయింట్ ఎలెసిపిని హెచ్‌ఎఫ్‌ఎల్ గుండ అనురాధ తండ్రి తలుమంచి వీరేశ్వర లింగం భర్త గుండ సునీల్ కుమార్- రుణ ఖాతాను పరిగణించుచున్నను- మరియు నా క్లయింట్స్ - గుండ అనురాధ తండ్రి తలుమంచి వీరేశ్వర లింగం భర్త గుండ సునీల్ కుమార్-తాకట్టుదారు & ఎలెసిపిని హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్-తాకట్టుదారు కు సంబంధించి సదరు రుణభారాలు కలిగిలేదని భావించబడును, సమీక్షించబడ్డుగా భావించబడును.

ఎం. సత్యనారాయణ
అడ్వకేట్, ఫ్లాట్ నం.ఎఫ్ 301,
శ్రీ శైలజా ట్రీమ్స్,
మలక్‌పేట్, హైదరాబాద్-36, టి.ఎస్.

**IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE, CCC, AT : SECUNDERABAD**
**O.S.NO.956 OF 2022**

Between:
Sri V.R.Sai Ram ... plaintiff
And
Sri Jagan Mohan Rao ... Defendant

To
Sri Jagan Mohan Rao, S/o Bheem Rao, Ho.No.268, Chinthal Bazar, Bollarum, Secunderabad-500010.
... Solo Defendant.

It is hereby informed/called that my client V.R.Sai Ram filed a suit O.S.No.956 of 2022 for eviction. The Court has sent you summons and you have unclaimed and thus the court have ordered for paper publication in the above said suit as your presence is must on 6-6-2023 at 10.30am, failing which the matter will be decided exparte by the hon'ble court according to law.

(By order of the court)
Sd/-
**Smt. S.SRIDEVI**
Counsel for Plaintiff

Dt.17-5-2023
Place:Secunderabad

**IN THE COURT OF THE XXVI ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD**
**I.A. NO. 396 OF 2021**
**IN**
**O.S. No. 345 of 2009**

Between:
D. MALLAPPA ...Plaintiff
AND
V.P.Sunitha & Others ...Defendants

**NOTICE**

To,
1. Smt.Sailaja W/o Prasad Kumar Aged about 50 years, Occ: Housewife Flat No.202, R.V. Devaka Nanda Apartments Beside Jahnavi Degree College, Lingampally Narayanguda, Hyderabad.
2. Smt.G. Parvathi W/o Late G. Eshwar Aged about 70 years, Occ: Housewife
3. Mrs. Priyadarshini D/o Late G. Eshwar Aged about 54 years, Occ: Housewife
4. Sri G. Dharmender S/o Late G. Eshwar Aged about 52 years, Occ: Business
5. Smt.Mahaswathi D/o Late G. Eshwar Aged about 50 years, Occ: Housewife

Respondents 2-5 are R/o 1-1-300/A/4, Ashok Nagar, Hyderabad.

Sirs,

Please take notice that the Notices in the above IA were sent to your addresses repeatedly and the same are returned. Please take notice that the above IA is posted to 13-06-2023 for your notice. You are to appear on the above date before the above Court at 10.30 a.m. failing which matter will be decided as per law in your absence.

**(By order of the Court)**
**P. PANDURANG RAO,**
**Advocate,**
3-1-473, Kachiguda, Hyderabad.

# ఇక జాతీయ ఉద్యమం!

- ఆందోళన వేదికగా రామ్‌లీలా మైదానం?
- తీవ్రంగా పరిశీలిస్తున్న మల్లయోధులు

నవతెలంగాణ-న్యూఢిల్లీ



జంతర్‌మంతర్ వద్ద మీడియాతో మాట్లాడుతున్న వినేశ్ ఫోగట్, బజరంగ్ పూనియా, సాక్షి మాలిక్

ఏడుగురు మహిళా రెజ్లర్లు సహా ఓ మైనర్ రెజ్లర్‌పై లైంగిక వేధింపులకు పాల్పడిన భారతీయ జనతా పార్టీ (బిజెపి) లోక్‌సభ సభ్యుడు, భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్‌ఐ) మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలనే డిమాండ్‌తో న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారత అగ్రశ్రేణి రెజ్లింగ్ క్రీడాకారులు చేస్తున్న ఆందోళన 24వ రోజుకు చేరుకుంది. అంతర్జాతీయ స్థాయిలో అసమాన విజయాలు సాధించి దేశం గర్వపడే ప్రదర్శనలు చేసిన సాక్షి మాలిక్, వినేశ్ ఫోగట్, బజరంగ్ పూనియాలు గత మూడు వారాలకు పైగా దేశ రాజధానిలో రోడ్డుపై కూర్చుని న్యాయ పోరాటం చేస్తున్నారు. అయినా, కేంద్ర ప్రభుత్వంలో ఎటువంటి కదలిక లేదు. సుప్రీంకోర్టు ఆదేశంతో బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై రెండు ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవటానికి ఆసక్తి చూపటం లేదు. భారత స్టార్ మహిళా రెజ్లర్లకు అన్యాయం జరిగినా.. జోక్యం చేసుకునేందుకు ప్రధానమంత్రి నరెంద్ర మోడి ముందుకు రావటం లేదు. ఈ పరిస్థితుల్లో రెజ్లర్ల న్యాయ పోరాటాన్ని జాతీయ ఉద్యమంగా మలిచేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. బిజెపి ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేసేందుకు మే 21 వరకు రెజ్లర్లు గడువు విధించారు. గడువు లోగా ఢిల్లీ పోలీసులు చట్ట ప్రకారం చర్యలు తీసుకోకపోతే.. ఆందోళనను జంతర్ మంతర్ నుంచి రామ్‌లీలా మైదానానికి తీసుకెళ్లే సూచనలు కనిపిస్తున్నాయి.

**అదే పట్టుదల :** మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్ చట్ట ప్రకారం శిక్ష అనుభవించాలని రెజ్లింగ్ క్రీడాకారులు 24 రోజులుగా అదే పట్టుదలతో ఆందోళన కొనసాగిస్తున్నారు. రెజ్లర్ల ఆందోళనకు రోజురోజుకు మద్దతు గణనీయంగా పెరుగుతూనే ఉంది. మంగళవారం జంతర్‌మంతర్ వద్ద మల్లయోధులను కలిసిన భీమ్ ఆర్మీ అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆజాద్ రెజ్లర్లకు కీలక సూచనలు చేశారు. 'జంతర్‌మంతర్ వద్ద రెజ్లర్లు ఎంతకాలం కూర్చున్నా ప్రభుత్వంపై ఎటువంటి ప్రభావం ఉండదు. ఇది మీ ఉద్యమం. మేము మీకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాం. మే 21 గడువు ముగిసిన అనంతరం ఆందోళన జంతర్ మంతర్ వద్దే కొనసాగించాలా? విశాలమైన రామ్‌లీలా మైదానానికి తరలించాలా? అనేది నిర్ణయం తీసుకోండి' అని ఆజాద్ సూచించారు. 'ఆందోళనను రామ్‌లీలా మైదానానికి తరలించటంపై రెజ్లర్లతో కలిసి చర్చిస్తాం. దీన్ని జాతీయ ఉద్యమంగా మలిచేందుకు త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని' సాక్షి మాలిక్ తెలిపింది.

లైంగిక వేధింపులకు గురైన భారత మహిళా రెజ్లర్లకు న్యాయం జరిగేలా అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారుల మద్దతు కోరతామని సోమవారం జరిగిన మీడియా సమావేశంలో మల్లయోధులు ప్రకటించిన సంగతి తెలిసిందే. జంతర్‌మంతర్ వద్ద రెజ్లర్లను ఢిల్లీ పోలీసులు ఇబ్బందులకు గురి చేస్తున్న అంశాన్ని సైతం అడ్‌హాక్ కమిటీ పరిశీలిస్తోంది. రెజ్లర్లకు మద్దతుగా దేశవ్యాప్తంగా క్రీడా, పౌర సమాజం నుంచి మద్దతు వెల్లువెత్తుతుండగా.. రామ్‌లీలా మైదానం వేదికగా జాతీయ ఉద్యమం యోచనను రెజ్లర్లు సీరియస్‌గా పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది.



హెచ్.ఎస్ ప్రణయ్

## హెచ్‌ఎస్ ప్రణయ్@7

### ప్రపంచ బ్యాడ్మింటన్ ర్యాంకింగ్స్

**దుబాయ్ :** భారత బ్యాడ్మింటన్ క్రీడాకారుడు హెచ్.ఎస్ ప్రణయ్ కెరీర్ అత్యుత్తమ ప్రపంచ ర్యాంక్ సాధించాడు. ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బిడబ్ల్యూఎఫ్) మంగళవారం విడుదల చేసిన ర్యాంకింగ్స్ ప్రకారం పురుషుల సింగిల్స్‌లో హెచ్.ఎస్ ప్రణయ్ ఏడో స్థానం సాధించాడు. రెండు స్థానాలు ఎగబాకిన హెచ్.ఎస్ ప్రణయ్ కెరీర్ అత్యుత్తమ ర్యాంక్ 8 సాధించాడు. యువ షట్లర్ లక్ష్యసేన్ టాప్-10లో చోటు కోల్పోయాడు. భారత్ నుంచి టాప్-10లో కొనసాగుతున్న ఏకైక షట్లర్‌గా కేరళ స్టార్ ప్రణయ్ నిలిచాడు. మహిళల డబుల్స్ విభాగంలో యువ జోడీ ట్రెసా జాలీ, పుల్లెల గాయత్రి ఉత్తమ ర్యాంక్ సొంతం చేసుకుంది. ఇటీవల మెరుపు విజయాలు నమోదు చేసిన ట్రెసా, గాయత్రి జోడీ 17వ ర్యాంక్ నుంచి 15వ ర్యాంక్‌కు చేరుకుంది. మెన్స్ సింగిల్స్ మాజీ వరల్డ్ నం.1 కిదాంబి శ్రీకాంత్, స్టార్ షట్లర్ లక్ష్యసేన్ టాప్-20లో సైతం నిలువలేదు. లక్ష్యసేన్, శ్రీకాంత్ వరుసగా 22, 23వ స్థానాల్లో కొనసాగుతున్నారు. మహిళల సింగిల్స్ విభాగంలో పి.వి సింధు ఓ ర్యాంక్ మెరుగైంది. 11వ స్థానంలో నిలిచి టాప్-10కు చేరువైంది. మాజీ వరల్డ్ నం.1 సైనా నెహ్వాల్ 36వ స్థానంలోనే కొనసాగుతుంది. మెన్స్ డబుల్స్ విభాగంలో సాత్విక్‌సాయిరాజ్ రాంకీరెడ్డి, చిరాగ్ శెట్టి జోడీ రెండు స్థానాలు దిగజారి ఏడో స్థానంలో నిలిచింది.

# క్రీడా ప్రాంగణాలకు యువతే రక్ష

- శాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్
- ఉత్సాహంగా రెండో రోజు సిఎం కప్ పోటీలు



భువనగిరి మండల స్థాయి సిఎం కప్ పోటీల్లో భాగంగా క్రీడాకారులతో కరచాలనం చేస్తున్న శాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్, స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి.

నవతెలంగాణ-హైదరాబాద్

తెలంగాణ క్రీడా పండుగ 'సిఎం కప్ 2023' టోర్నీ మండల స్థాయి పోటీలు రెండో రోజు ఉత్సాహంగా సాగాయి. మండల స్థాయి పోటీల్లో భాగంగా మహిళలు, పురుషులకు ఐదు క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో ఆటల్లో గ్రామీణ క్రీడాకారులు సత్తా చాటుతున్నారు. మండల స్థాయిలో రెండో రోజుల పోటీల సందర్భంగా రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాట్స్) చైర్మెన్ డాక్టర్ ఈడిగ ఆంజనేయ గౌడ్ మంగళవారం భువనగిరి మండల కేంద్రంలో సిఎం కప్ సంబురాల్లో పాల్గొన్నారు. భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డితో కలిసి రెండో రోజు వాలీబాల్, కబడ్డీ పోటీలను ఆంజనేయ గౌడ్ ప్రారంభించారు. గ్రామీణ క్రీడాకారులతో కలిసి కబడ్డీ, వాలీబాల్ ఆడిన ఆంజనేయ గౌడ్, శేఖర్ రెడ్డి యువతలో క్రీడా స్ఫూర్తిని నింపారు. 'తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 17 వేల గ్రామీణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసింది. క్రీడా ప్రాంగణాల సంరక్షణ యువత బాధ్యత. మైదానాలు నిత్యం ఆటల పోటీలతో కళకళలాడేలా యువత చొరవ తీసుకోవాలి. సిఎం కెసిఆర్ ప్రోత్సాహంతో ఎంతోమంది గ్రామీణ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో అసమాన విజయాలు సాధిస్తున్నారు. తెలంగాణ క్రీడా విజేతలకు భారీ నగదు ప్రోత్సాహకాలు, విలువైన ఇండ్ల స్థలాలతో ముఖ్యమంత్రి ప్రోత్సాహం అందిస్తున్నారు. స్పోర్ట్స్ రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకుని యువత విద్య, ఉద్యోగాలలో రాణించాలని' శాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు. సిఎం కప్ 2023 మండల స్థాయి పోటీల్లో బుధవారం రోజు పోటీలు ఆఖరు. బుధవారం తుది పోటీల అనంతరం విజేతలను జిల్లా స్థాయి సిఎం కప్ పోటీలకు ఎంపిక చేయనున్నారు.

**విజయవంతం చేయాలి :**

సిఎం కప్ 2023 పోటీలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర క్రీడా, శాట్స్ అధికారులను క్రీడాశాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ ఆదేశించారు. సిఎం కప్ మండల స్థాయి పోటీలు బుధవారంతో ముగియనుండగా.. జిల్లా స్థాయి సిఎం కప్ పోటీలు మే 22 నుంచి ఆరంభం కానున్నాయి. జిల్లా స్థాయి పోటీలకు నిర్వహణ కమిటీలు ఇప్పటికే ఏర్పాటయ్యాయి. జిల్లా మంత్రులు, స్థానిక శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులతో జిల్లా కలెక్టర్లు సమన్వయం చేసుకుని పోటీలను విజయవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో క్రీడాశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియ, శాట్స్ డిప్యూటీ డైరెక్టర్ దీపక్ పాల్గొన్నారు.



# ముంబయి చతికిల

- థ్రిల్లర్‌లో లక్నో సూపర్ విక్టరీ
- కిషన్, డెవిడ్ పోరాటం వృథా

**నవతెలంగాణ-లక్నో :** ముంబయి ఇండియన్స్‌పై లక్నో సూపర్‌జెయింట్స్ మెరుపు విజయం సాధించింది. 178 పరుగుల ఛేదనలో ముంబయి ఇండియన్స్‌ను 172 పరుగులకే పరిమితం చేసిన లక్నో సూపర్‌జెయింట్స్ 5 పరుగుల తేడాతో ఉత్కంఠ విజయం నమోదు చేసింది. ఈ విజయంతో లక్నో సూపర్‌జెయింట్స్ పాయింట్ల పట్టికలో టాప్-3లోకి చేరుకుంది. ఛేదనలో ఓపెనర్ ఇషాన్ కిషన్ (59, 39 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్), రోహిత్ శర్మ (37, 25 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సులు) తొలి వికెట్‌కు 90 పరుగులు జోడించారు. సూర్యకుమార్ యాదవ్ (7), నేహల్ వధేరా (16), విష్ణు వినోద్ (2) వైఫల్యంతో ముంబయిపై ఒత్తిడి పడింది. టిమ్ డెవిడ్ (32 నాటౌట్, 19 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సులు) మెరిసినా.. ప్రయోజనం దక్కలేదు. చివరి రెండు ఓవర్లలో 30 పరుగులు అవసరమైన దశలో 19వ ఓవర్లో 19 పరుగులు పిండుకున్న ముంబయి.. చివరి ఆరు బంతులకు 11 పరుగులు చేయటంలో విఫలమైంది. లక్నో పేసర్ మోషిన్ ఖాన్ అద్భుత బౌలింగ్‌తో ఆతిథ్య జట్టుకు విజయాన్ని అందించాడు. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్‌జెయింట్స్ మార్కస్ స్టోయినిస్ (89 నాటౌట్, 47 బంతుల్లో 4 ఫోర్లు, 8 సిక్సులు), కెప్టెన్ కృనాల్ పాండ్య (49 రిటైర్డ్ హర్ట్, 42 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) రాణించటంతో 20 ఓవర్లలో 3 వికెట్లకు 177 పరుగులు సాధించింది.

| ఐపీఎల్‌లో నేడు |
| --- |
| పంజాబ్ X ఢిల్లీ |
| వేదిక : ధర్మశాల, సమయం : రా: 7.30 |
| స్టార్‌స్పోర్ట్స్, జియో సినిమాలో ప్రసారం |

**కృనాల్, స్టోయినిస్ అదుర్స్ :** లక్నో ఓపెనర్లు దీపక్ హుడా (5), డికాక్ (16) శుభారంభం ఇవ్వటంలో విఫలమయ్యారు. ప్రేరక్ మన్కడ్ (0) సున్నా పరుగులకే నిష్క్రమించాడు. 35 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన లక్నోకష్టాల్లో కూరుకుంది. ఈ సమయంలో కెప్టెన్ కృనాల్ పాండ్య (49), మార్కస్ స్టోయినిస్ (89 నాటౌట్) ఆతిథ్య జట్టును ఆదుకున్నారు. కృనాల్ పాండ్య పరిస్థితులకు అనుగుణంగా నెమ్మదిగా ఆడాడు. ఓ ఫోర్, ఓ సిక్సర్‌తో 42 బంతుల్లో 49 పరుగులు సాధించాడు. మరో ఎండ్‌లో మార్కస్ స్టోయినిస్ ఓ ఫోర్, నాలుగు సిక్సర్లతో 36 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. కృనాల్ పాండ్య రిటైర్డ్ హర్ట్‌గా నిష్క్రమించినా.. మార్కస్ స్టోయినిస్ ధనాధన్‌కు బ్రేక్ పడలేదు. చివరి మూడు ఓవర్లలో శివమెత్తిన స్టోయినిస్ ఏకంగా 54 పరుగులు పిండుకున్నాడు. 18వ ఓవర్లో జోర్డాన్‌పై రెండు సిక్సర్లు, మూడు ఫోర్లు బాదిన స్టోయినిస్ ఏకంగా 24 పరుగులు పిండుకున్నాడు. చివరి రెండు ఓవర్లలో వరుసగా 15 పరుగుల చొప్పున కొట్టాడు.



నిఖిల్ సిద్దార్థ్, ఐశ్వర్య మీనన్

## స్పై.. సుభాష్ చంద్ర బోస్ బయోపిక్ కాదు

నిఖిల్ సిద్దార్థ్ రా ఏజెంట్‌గా నటిస్తున్న చిత్రం 'స్పై'. గ్యారీ బిహెచ్ డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు. ఈడీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పై కె రాజశేఖర్ రెడ్డి, సిఇఓ చరణ్ తేజ్ ఉప్పలపాటి నిర్మిస్తున్నారు. సోమవారం న్యూఢిల్లీలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం కర్తవ్య పథ్ వద్ద 'స్పై' చిత్ర టీజర్‌ను విడుదల చేసారు. ఈ టీజర్ 3 మిలియన్ వ్యూస్‌కు చేరుకోవడంతో మంగళవారం స్పై ఫస్ట్ మిషన్ పేరుతో మీడియాతో చిత్ర బృందం ఇంటరాక్ట్ అయ్యింది.

'సుభాష్ చంద్రబోస్ గురించి, ఆయన స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్, దాని పనులు గురించి చాలామందికి తెలీవు. వినోదంతోపాటు దేశానికి తెలియాల్సిన పాయింట్ ఇందులో ఉంది. నేతాజీ సీక్రెట్సే ఈ కథ. అయితే ఇది ఆయన బయోపిక్ కాదు' అని హీరో నిఖిల్ సిద్దార్థ్ చెప్పారు. 'జూన్ 29న సినిమా చూసి థ్రిల్ అవుతారు' అని దర్శక, నిర్మాతలు తెలిపారు.



విశ్వక్‌సేన్, అవంతిక, బెల్లంకొండ గణేష్

## నేను స్టూడెంట్ సార్.. రిలీజ్‌కి రెడీ

హీరో బెల్లంకొండ గణేష్ తాజాగా నటించిన చిత్రం 'నేను స్టూడెంట్ సార్'. రాఖీ ఉప్పలపాటి దర్శకత్వంలో ఎస్వీ 2 ఎంటర్‌టైన్‌మెంట్ పై 'నాంది' సతీష్ వర్మ నిర్మించారు. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ సినిమా నుంచి '24/7 ఒకటే ధ్యాస' సాంగ్‌ను రామానాయుడు ప్రివ్యూ థియేటర్లో యువ హీరో విశ్వక్ సేన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "టీజర్ చాలా ప్రామిసింగ్‌గా ఉంది. హీరో గణేష్ కాంటెంపరరీ కథలతో వస్తున్నాడు. సాగర్ అమేజింగ్ మ్యూజిక్ ఇచ్చాడు' అని తెలిపారు.

'ఫోన్ కొనడానికి కష్టపడుతూండగా వచ్చే మాంటేజ్ సాంగ్ ఇది. చాలా ఎంజాయ్ చేసేలా ఉంటుంది. జూన్ 2న మా సినిమా విడుదలవుతుంది' అని హీరో బెల్లంకొండ గణేష్ అన్నారు. దర్శకుడు రాఖీ మాట్లాడుతూ, 'విశ్వక్ సేన్ మా సాంగ్‌ను విడుదల చేయడం ఆనందంగా వుంది. ఓ మంచి కాన్సెప్ట్‌తో వస్తున్న చిత్రమిది' అని తెలిపారు. 'ఈ సినిమాని ముందే విడుదల చేయాలనుకున్నాం. కానీ స్టూడెంట్స్‌కు పరీక్షలని ఆగాం. ఈరోజు విడుదల చేసిన సాంగ్ వివిధ లొకేషన్లలో తీశాం. హీరో క్యారెక్టర్ ఏమిటో ఈ సాంగ్ ద్వారా చెప్పాం' అని నిర్మాత నాంది సతీష్ వర్మ తెలిపారు.

# నవచిత్రం



అఖిల్

## తప్పు జరిగింది..

సరైన సక్సెస్ కోసం వేచి చూస్తున్న అక్కినేని అఖిల్‌కి 'ఏజెంట్' రూపంలోనూ భారీ పరాజయం ఎదురైంది. అఖిల్, సురేందర్‌రెడ్డి కాంబినేషన్‌లో భారీ బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం విడుదలైన తొలి రోజు తొలి షోతోనే ప్రేక్షకుల నిరాదరణతో డిజాస్టర్‌గా నిలిచింది. ఈ సినిమా ఫలితంపై నిర్మాత అనిల్ సుంకర స్పందిస్తూ, ఈ సినిమా విషయంలో పెద్ద తప్పు చేశామంటూ బాహాటంగా తెలియజేశారు. ఇక తాజాగా హీరో అఖిల్ సైతం ఈ సినిమా ఫలితంపై సోషల్ మీడియా వేదికగా ఓ లేఖ రాశారు. ఇదిలా ఉంటే, దాదాపు 80కోట్ల భారీ బడ్జెట్ పెట్టి కనీసం కథ మీద ఫోకస్ చేయకుండా సినిమా తీశామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా ఇకనైనా ఉండకండి అంటూ నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపించారు.

'ఏజెంట్ విషయంలో పూర్తి బాధ్యత మాదే. పెద్ద టాస్క్ అని తెలిసినా దాన్ని సాధించగలమనే నమ్మకంతో సినిమా చేశాం. అయితే అది ఫెయిల్ అయింది. స్క్రిప్ట్ పక్కాగా సిద్ధం కాకముందే చిత్రాన్ని ప్రారంభించి పెద్ద తప్పు చేశాం. మధ్యలో కోవిడ్ సహా పలు సమస్యలు చుట్టుముట్టాయి. సినిమా ఫలితం విషయంలో మేం ఎలాంటి సాకులు చెప్పాలనుకోవడం లేదు. ఆ కాస్ట్లీ మిస్టేక్ నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాం. ఈ తరహా తప్పులు పునరావృతం కాకుండా ఏం చేయాలో చూస్తాం. మా పై ఎంతో నమ్మకం పెట్టుకున్న వారికి క్షమాపణలు. తదుపరి ప్రాజెక్టులతో ఆ లోటుని భర్తీ చేస్తామని ప్రేక్షకులకు మాట ఇస్తున్నాం.

\- నిర్మాత అనిల్ సుంకర

'ఏజెంట్' చిత్ర బృందానికి, ఆ సినిమా తెరకెక్కించడంలో తమ జీవితాలను అంకితం చేసిన ప్రతి ఒక్కరికీ నా ధన్యవాదాలు. ఎంతో కష్టపడినప్పటికీ దురదృష్టవశాత్తు మేం అనుకున్న దాన్ని స్క్రీన్‌పైకి తీసుకురాలేకపోయాం. ఆ విధంగా మంచి చిత్రాన్ని అందించలేకపోయాం. నాకెంతో అండగా నిలిచిన నిర్మాత అనిల్‌కు కృతజ్ఞతలు. మా చిత్రాన్ని నమ్మిన డిస్ట్రిబ్యూటర్లు, సపోర్ట్ చేసిన మీడియాకు ధన్యవాదాలు. అభిమానులు, శ్రేయోభిలాషులు ఇస్తున్న ప్రేమవల్లే నేను కష్టపడి వర్క్ చేస్తున్నా. నాపై నమ్మకం పెట్టుకున్న వారి కోసం మరింత దృఢంగా సిద్ధమై మళ్ళీ వస్తాను

\- అఖిల్

## బోల్డ్ అండ్ బ్యూటీఫుల్



అనసూయ భరద్వాజ్

జీవితంలో ఒక్కొక్కరికీ ఒక్కో కథ ఉంటుంది. ప్రతీ కథలోనూ హృదయాలను కదిలించే భావోద్వేగం ఉంటుంది. అలాంటి సుమతి అనే ఓ ఎమోషనల్ అండ్ బోల్డ్ క్యారెక్టర్‌లో మెప్పించనుంది అనసూయ భరద్వాజ్. ఆమె కీలక పాత్రలో నటించిన చిత్రం 'విమానం'. జూన్ 9న ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్ రిలీజ్ కానుంది. శివ ప్రసాద్ యానాల దర్శకత్వంలో జీ స్టూడియోస్, కిరణ్ కొర్రపాటి (కిరణ్ కొర్రపాటి క్రియేటివ్ వర్క్స్) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సోమవారం అనసూయ భరద్వాజ్ బర్త్ డే. ఈ సందర్భంగా మేకర్స్ సుమతి పాత్రకు సంబంధించి గ్లింప్స్‌ను విడుదల చేశారు. అందులో ఆమె అందంగా రెడీ అవుతుంది. అసలు ఆమె అలా రెడీ కావటానికి గల కారణాలేంటి? అనే విషయాలు తెలియాలంటే మాత్రం సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. 'విమానం' చిత్రంలో వీరయ్య అనే అంగ వైకల్యం ఉన్న తండ్రి పాత్రలో సముద్ర ఖని, కొడుకు పాత్రలో మాస్టర్ ధ్రువన్ నటిస్తుండగా సుమతి పాత్రలో అనసూయ భరద్వాజ్, రాజేంద్రన్ పాత్రలో రాజేంద్రన్, డేనియల్ పాత్రలో ధన్‌రాజ్, కోటి పాత్రలో రాహుల్ రామకృష్ణ ఇతర కీలక పాత్రల్లో మెప్పించబోతున్నారు. అసలీ పాత్రల మధ్య ఉన్న రిలేషన్ ఏంటనేది ఆద్యంతం ఆసక్తికరమట.

## శ్రీరంగ నీతులు..

సుహాస్, కార్తిక్ రత్నం, రుహాని శర్మ ప్రధాన పాత్రలలో నటిస్తున్న చిత్రం 'శ్రీరంగనీతులు'. రాధావి ఎంటర్టైన్‌మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం.1గా వెంకటేశ్వరరావు బల్మూరి నిర్మిస్తున్నారు. న్యూ ఏజ్ కామెడీ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రం ద్వారా ప్రవీణ్ కుమార్ వీఎస్‌ఎస్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ సినిమా ప్రస్తుతం చిత్రీకరణ పూర్తిచేసుకుని, శరవేగంగా నిర్మాణాంతర కార్యక్రమాలు జరుపుకుంటోంది. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం టైటిల్ పోస్టర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. అలాగే అతి త్వరలో ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేయనున్నారు. విరాజ్ అశ్విన్, తనికెళ్ల భరణి, గీత భాస్కర్, శ్రీనివాస్ అవసరాల, దేవీ ప్రసాద్, జీవన్ రెడ్డి, సంజయ్ స్వరూప్,సీవిఎల్ నరసింహా రావు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కథ,మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: ప్రవీణ్ కుమార్ వీఎస్‌ఎస్, సంగీతం: హర్ష వర్ధన్ రామేశ్వర్, అజయ్ అర్సాడ, సినిమాటోగ్రఫి: టిజో టామి.



సుహాస్



## పైసా రే పైసా..

ప్రపంచాన్ని నడిపిస్తుంది రాజకీయ నాయకులు, ప్రభుత్వాలు కాదు డబ్బు. ప్రపంచాన్ని శాసిస్తున్నది అక్షరాల డబ్బు మాత్రమే అనే కాన్సెప్ట్‌తో 'ఓ మంచి ఘోస్ట్' చిత్రం నుంచి విడుదలైన ఫస్ట్ సింగల్ 'పైసా రే పైసా రే..' సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ప్రస్తుతం డబ్బు ప్రాముఖ్యతపై అద్భుతమైన, అంతే చమత్కారమైన పాటను రాసి, పాడారు సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్. ఆయనతో పాటు శ్రీనివాస్ చింతల ఈ పాటకు రచయితగా పనిచేశారు. మంచి బీట్‌తో ఉన్న ఈ సాంగ్‌కు బాబా భాస్కర్ కొరియోగ్రాఫీ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. శంకర్ మార్తాండ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న హర్రర్ కామెడీ చిత్రమిది. మార్క్ సెట్ నెట్‌వర్క్స్ బ్యానర్‌పై డా. అభినికా ఐనాభాతుని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ కథలో కామెడీతో పాటు ప్రేక్షకులను కుర్చీ అంచున కూర్చోబెట్టే హర్రర్ సన్నివేశాలు ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని మేకర్స్ చెబుతున్నారు.

## 28న ఎన్‌టిఆర్ నేషనల్ లెజెండరీ అవార్డ్స్



ఫిలిం అండ్ టెలివిజన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఎన్ టిఆర్ శత జయంతి ఉత్సవాల ముగింపుని పురస్కరించుకుని తెలుగు సినిమా వేదిక సౌజన్యంతో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ లెజెండరీ నేషనల్ అవార్డ్స్ కర్టెన్ రైజర్‌ను తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖా మాత్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆవిష్కరించారు. మంత్రి క్యాంపు ఆఫీస్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి కాదంబరి కిరణ్ అతిథిగా విచ్చేసారు. ఎఫ్‌టిపిసి అధ్యక్షులు చైతన్య జంగా, తెలుగు సినిమా వేదిక అధ్యక్షులు వీస్ వర్మ పాకలపాటి, అవార్డ్స్ కమిటీ సభ్యులు విశ్వనాథ్, రాంచంద్, నాగార్జున రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్న ఈ వేడుకలో గ్లోబల్ మోడల్ అవార్డు విన్నర్ ఐశ్వర్య రాజు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

విశ్వవిఖ్యాత నటులు ఎన్టీఆర్ శతజయంతి ముగింపు ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనుండటం పట్ల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఎనిమిది రాష్ట్రాల ప్రతినిధులతో కూడిన ఈ సినీ సామాజిక పురస్కార సంబరం ఈ నెల 28న ప్రసాద్ ల్యాబ్‌లో జరగనుందని, ఈ వేడుకలో సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొననున్నారని చైతన్య జంగా, వీస్ వర్మ పాకలపాటి తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.